మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు ®
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 14 శనివారం | డిసెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 89
Navabhoomi daily fallows..







# అల్లు అర్జున్ అరెస్ట్

- ఉదయం అరెస్ట్. సాయంత్రానికి జైలు...ఆ తర్వాత మధ్యంతర బెయిల్
- పుష్ప-2 బెనిఫిష్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాటలో
- ఓ మహిళ మృతికి కారణమన్న ఆరోపణపై అల్లు అర్జున్ అరెస్టు
- చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌కు తరలింపు..గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు
- నాంపల్లి కోర్టులో హాజరు..2 వారాల పాటు రిమాండ్..జైలుకు తరలింపు
- అల్లు అర్జున్ క్వాష్ పిటిషన్‌ను కొట్టి వేసిన హైకోర్టు
- మధ్యంతర బెయిల్ ఇచ్చిన హైకోర్టు..నేడు విడుదల

2



న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా థియేటర్‌కు వెళ్లి తొక్కిసలాటలో ఓ మహిళ మృతికి కారణమయ్యారన్న ఆరోపణలపై శుక్రవారం చిక్కడపల్లి పోలీసులు ఆయన్ను అరెస్టు చేశారు. దీనిపై ఆయన దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్ పై స్పందించిన హైకోర్టు.. ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం ఉదయం అల్లు అర్జున్ ను సంధ్య థియేటర్ తొక్కిసలాటపై నమోదైన కేసులో అరెస్టు చేసిన పోలీసులు జుబ్లీహిల్స్ లోని ఇంటి నుంచి పీఎస్ కు తరలించారు. ఆ తర్వాత గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. అనంతరం నాంపల్లి కోర్టు ఆయనకు రెండు వారాల పాటు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఆయన్ను చంచల్ గూడ జైలుకు కూడా తరలించారు. అదే సమయంలో హైకోర్టులో గతంలో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణ ప్రారంభమైంది.

హైకోర్టులో జరిగిన విచారణలో అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించిది. అదే సమయంలో కనీసం మధ్యంతర బెయిల్ అయినా ఇవ్వాలని ఆయన న్యాయవాదులు

## ప్రపంచ శక్తివంతమైన మహిళగా
# నిర్మలా సీతారామన్

- ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాను ఫోర్బ్స్ విడుదల
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఆరోసారి అరుదైన గౌరవం
- ఈ ఏడాది ముగ్గురు భారతీయ మహిళలకు ఫోర్బ్స్ జాబితాలో స్థానం
- ముందు వరుస జాబితాలో ఉన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

2



న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

ఫోర్బ్స్ 2024 జాబితాలో ఆరోసారి సగర్వంగా.. ప్రపంచ శక్తివంతమైన మహిళగా నిర్మలా సీతారామన్!! 2024 సంవత్సరానికి గాను ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాను ఫోర్బ్స్ విడుదల చేసింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ వరుసగా ఆరవ సారి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ఫోర్బ్స్ విడుదల చేసిన ప్రపంచంలోని 100 మంది అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో నిర్మల సీతారామన్ మరోమారు చోటు సంపాదించటం మాత్రమే కాదు మరో నాలుగు స్థానాల ముందుకు చేరారు. ఆరోసారి నిర్మలమ్మ ఘనత భారతదేశంలో ఈ ఏడాది ఫోర్బ్స్ జాబితాలో ముగ్గురు శక్తివంతమైన మహిళలకు చోటు దక్కింది. గత ఏడాది నలుగురికి, అంతకు ముందు ఏడాది మొత్తం ఆరుగురికి స్థానం దక్కింది. అయితే 2024 శక్తివంతమైన మహిళల జాబితాలో నిర్మల సీతారామన్ ముందు వరుసలో నిలిచారు. నిర్మల సీతారామన్ ఫోర్బ్స్ జాబితాలో స్థానం దక్కించుకోవడం ఇది వరుసగా ఆరవ సారి. ’ గతం కంటే మెరుగైన స్థానంలో నిర్మలా సీతారామన్ ప్రపంచవ్యాప్తంగా శక్తివంతమైన మహిళల జాబితాలో నిర్మల సీతారామన్ ఈ

## పాక్‌తో సరిహద్దులో పోరాడి
# భారత్‌ను గెలిపించాడా..?

- అల్లు అర్జున్ అరెస్టుపై రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు..
- నానా హంగామా చేయడం వల్లే తొక్కిసలాట..మహిళ మృతి
- ప్రాణం పోయినా కేసు పెట్టొద్దా?
- అల్లు అర్జున్ అరెస్ట్‌లో మా ప్రమేయం లేదన్న సీఎం
- చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని వ్యాఖ్య

2



న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందిం చారు. ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. భారత్-పాక్ సరిహద్దుల్లో పోరాడి భారత్‌ను గెలిపించి వచ్చాడా? అంటూ వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ ఘటనలో ఓ మహిళ చనిపోయిందని.. ఆమె కొడుకు

## తెలంగాణలో త్వరలో
# మరో 2 అరెస్టులు

2

- రాష్ట్రంలో భారీ కుదుపు ఖాయం?
- ఫార్ములా ఈ కారురేసు స్కాంలో కేటీఆర్ అరెస్టయ్యే ఛాన్స్?
- అరెస్టుపై గవర్నర్ అనుమతి కోరిన సర్కార్..గ్రీన్‌సిగ్నల్
- జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు అరెస్టుకు యత్నాలు
- పరారీలో మోహన్‌బాబు..పట్టుకునేందుకు 5 బృందాలు



హైదరాబాద్-నవభూమిబ్యూరో

ఇక తెలుగు రాష్ట్రాల విషయాని కి వస్తే.. ఇలాంటి సందర్భం కలలో కూడా ఊహించనిది.



## కొవ్వూరు-భద్రాచలం రైలు మార్గానికి
# మార్గానికి గ్రీన్‌సిగ్నల్



- ఏపీకి అద్భుతమైన వరాన్ని ప్రకటించిన నరేంద్రమోడీ
- రానున్న ఐదేళ్ల కాలంలో మొత్తం ప్రాజెక్టు పూర్తి
- కొవ్వూరు-భద్రాచలం మార్గానికి రూ.2,155 వేల కోట్లు
- రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ పార్లమెంట్‌లో ప్రకటన

2

న్యూదిల్లీ-నవభూమిబ్యూరో

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో వరం ప్రకటించింది. కేంద్రంలో, రాష్ట్రంలో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ప్రభుత్వాలు ఏర్పాటైన తర్వాత ఏపీకి లెక్కలేనని వరాలను కేంద్రం ప్రకటిస్తోంది. అందుకు కారణం ఏపీ నుంచి ఎన్నికైన ఎంపీలమీదే కేంద్ర ప్రభుత్వం ఆధారపడివుండటం. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కొవ్వూరు-భద్రాచలం రైలు మార్గానికి మార్గాన్ని సుగమం చేసింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన బడ్జెట్ ను కేటాయించింది. రైల్వే లైను మంజూరు చేస్తున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ప్రకటించారు. రాజమండ్రి పురంధేశ్వరికి ఈ విషయాన్ని మంత్రి లేఖద్వారా తెలియజేశారు. పురంధేశ్వరికి మంత్రి లిఖితపూర్వక సమాధానం ఆర్థికంగా వెనకబడిన ఏజెన్సీ ప్రాంతాలను కలుపుతూ ఈ రైల్వే లైను ఉండబోతోంది. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం ప్రాజెక్టు పూర్తవుతుంది. పనులన్నీ దశలవారీగా సాగుతాయి. దగ్గుబాటి పురంధేశ్వరి ఈ రైల్వే లైనుకు సంబంధించి లోక్ సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. కొవ్వూరు-భద్రాచలం మార్గానికి రూ. 2,155 వేల కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. దీనివల్ల ఏపీకి, తెలంగాణకు మధ్య దూరం తగ్గుతుంది. సత్తుపల్లి, దేవరపల్లికి సమాంతరంగా టి.నర్సాపురం, పుట్టగట్ల గూడెంమీదుగా రైల్వే లైను నిర్మిస్తారు. ఏడు దశాబ్దాల క్రితమే నిర్మించాలి వాస్తవానికి ఈ రైల్వే లైను ఏడు దశాబ్దాల క్రితమే నిర్మించాల్సి ఉంది. అయితే ఈ మార్గం మొత్తం అటవీ ప్రాంతం కావడంతోపాటు 120 వంతెనలు నిర్మించాల్సి ఉంటుంది. దీనివల్ల

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి
# ఈడీ నోటీసులు

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డితో పాటు మరో 3గురికి ఈడీ షాక్
- వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి మరో ఇద్దరికి నోటీసులు
- ఈనెల 16న విచారణకు హాజరుకావాలన్న ఈడీ
- భూదాన్ భూముల అక్రమ బదలాయింపు కేసులో ఈడీ విచారణ
- నాగారం గ్రామంలోని 50 ఎకరాల భూదాన్ భూమిపై కూడా దర్యాప్తు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

బీఆర్ఎస్ నాయకుడు, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మరో ముగ్గురికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ షాకిచ్చింది. భూదాన్ భూముల కుంభకోణంలో మర్రి జనార్ధన్ రెడ్డితోపాటు మరో ముగ్గురికి ఈడీ నోటీసులు జారీ చేసింది. మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డితోపాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు ఇచ్చింది. డిసెంబర్ 16న విచారణకు హాజరుకావాలని ఈడీ పేర్కొంది. ఈడీ ప్రకారం.. సమన్లు పొందిన బిల్డర్‌లలో అమ్మోడ డెవలపర్స్‌కు చెందిన తలసు సూర్య తేజ, కేసీఆర్ మైన్స్‌కి చెందిన కె సిద్దారెడ్డి ఉన్నారు. వీరు ఈ లావాదేవీల లబ్ధిదారులని ఆరోపించారు. ఈ వ్యవహారంలో తెలంగాణ ఐఏఎస్ అధికారి అమోయ్ పాత్ర కూడా పరిశీలనలో ఉంది. అతని స్టేట్‌మెంట్‌లు చాలాసార్లు రికార్డ్ చేశారు. ’ ఈడీ.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని 50 ఎకరాల భూదాన్ భూమిపై కూడా దర్యాప్తు దృష్టి సారించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద దర్యాప్తు చేస్తున్న ఈడీ హైదరాబాద్ యూనిట్.. ఈ లావాదేవీలు 100 ఎకరాల భూదాన్ భూమికి సంబంధించిన

# బీజేపీకి జైకొడుతున్న గ్రంధి?

- జనసేనలో చేరేందుకు ప్రయత్నించినా స్థానిక ఎమ్మెల్యే అడ్డు
- గ్రంధి చేరికకు నో చెబుతున్న టీడీపీ నేతలు
- బీజేపీ ఎంపీ,కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మతో సత్సంబంధాలు
- బీజేపీలో చేరితే కేసుల నుంచి తప్పించుకునే ఛాన్స్

2



భీమవరం-నవభూమిబ్యూరో

వైసీపీకి రాజీనామా చేసిన భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రాజకీయ పయనం ఎటూ అన్న చర్చ అయితే మొదలైంది. వైసీపీకి రాజీనామా చేసిన భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రాజకీయ పయనం ఎటూ అన్న చర్చ అయితే మొదలైంది. ఆయన పార్టీని వీడుతూ జగన్ మీద చాలా హాట్ కామెంట్స్ చేశారు. వాటిలో మిగిలినవి ఎలా ఉన్నా జగన్ ఆయనకు ప్రామిస్ చేశారని ప్రచారంలో ఉన్న మాట మేరకు మంత్రి పదవి ఇవ్వకపోవటం మాత్రం కొంత ఆవేదన కలిగించేదే అని అంటున్నారు. పవన్‌ని ఓడించడం అంటే జెయింట్ కిల్లర్ కిందనే చూడాలి. పైగా పవన్ ని రీల్ హీరో అని గ్రంధి శ్రీనివాస్‌ని రియల్ హీరో అని జగన్ బహిరంగ సభలలోనే సంబోధించారు. ఆయనను ఆకాశానికి ఎత్తేశారు. ఇంతలా ఆయనకు కితాబు ఇచ్చిన తరువాత వైసీపీ ప్రభుత్వంలో రెండు దఫాలుగా మంత్రులను తీసుకున్నపుడు కూడా గ్రంధికి చోటు కల్పించకపోవడమే ఈ రోజున ఆయన పార్టీని వీడేందుకు కారణం అయింది అని అంటున్నారు. అయితే గ్రంధి శ్రీనివాస్ పార్టీని వీడినా ఆయనకు చేరేందుకు పార్టీ ఏది అన్నదే చర్చగా ఉంది. జనసేనలో చూస్తే అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే జనసేన నుంచే పులపర్తి రామాంజనేయులు బలంగా ఉన్నారు. ఆయన ఉండగా గ్రంధిని చేర్చుకోవడం జరగదు. పైగా ఆయన అంటే పవన్‌కి ఎంతో గురి ఉంది. మరో వైపు టీడీపీకి అయితే నేతల కొరతే లేదు. బలమైన నాయకు లు ఎంతో మంది ఆ పార్టీలో ఉన్నారు. ఇక గ్రం ధి రాకను అటు జనసేన ఇటు టీడీపీ నేతలు కూడా వ్యతిరేకిస్తారు అని అంటున్నారు. దాంతో గ్రంధికి రూట్ ఏదీ అంటే కూటమిలో ఉన్న మూడో పార్టీ బీజేపీ అని అంటున్నారు. బీజేపీలో కనుక గ్రంధి శ్రీనివాస్ చేరితే కూటమిలో రేపటి ఎన్నికల్లో

# పరారీలో మోహన్ బాబు?

- జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబుపై క్రిమినల్ కేసు
- ముందస్తు బెయిల్‌కోసం హైకోర్టును ఆశ్రయించిన నటుడు
- మోహన్‌బాబుకు బెయిల్ సాధ్యం కాదన్న హైకోర్టు
- పరారీలో మోహన్‌బాబు..5 బృందాలతో గాలింపు చర్యలు
- ఈ కేసులో రాజీ కోసం మోహన్‌బాబు ప్రయత్నాలు



హైదరాబాద్-నవభూమిబ్యూరో

కుమారుడు మంచు మనోజ్‌తో కుటుంబ వివాదాల నేపథ్యంలో కవరేజ్ కు వచ్చిన జర్నలిస్టుపై దాడి చేసిన టాలీవుడ్ సీనియర్ నటుడు మంచు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. పోలీసులు ఆయనపై హత్యాయత్నం సహా పలు కేసులు నమోదు చేసిన నేపథ్యంలో ముందస్తు బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో మోహన్ బాబు పరారయ్యారు. జల్‌పల్లిలోని తన ఇంట్లోకి కొడుకు మనోజ్ , ఆయన భార్య మౌనికా రెడ్డితో కలిసి చొరబడుతున్న సమయంలో అక్కడ న్యూస్ కవరేజ్ కోసం వచ్చిన టీవీ9 జర్నలిస్టు రంజిత్ పై మోహన్ బాబు ఆయన మైక్‌తోనే దాడి చేశారు. దీంతో రంజిత్ కు తీవ్ర గాయాలయ్యాయి. రంజిత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాచకొండ పోలీసులు .. మోహన్ బాబుపై హత్యాయత్నంతో పాటు ఇతర కేసులు నమోదు చేశారు. దీంతో ఆయన అరెస్టు తప్పదని తేలిపోయింది. “అల్లు అర్జున్‌కు బెయిల్ ఇప్పించిన వైసీపీ ఎంపీ” ఈ నేపథ్యంలో ఇవాళ తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోరుతూ మోహన్ బాబు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని తేల్చిచెప్పేసింది. దీంతో మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆయన కోసం పోలీసులు గాలింపు మొదలుపెట్టారు. మొత్తం ఐదు బృందాలు ఏర్పాటు చేసి మోహన్ బాబును రాచకొండ పోలీసులు గాలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఈ కేసులో రాజీ కోసం కూడా మోహన్ బాబు కుటుంబం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

## క్షమాపణ చెప్పిన
# మోహన్‌బాబు

- టీ9 యాజమాన్యానికి ప్రత్యేకంగా ఒక లేఖ రాసిన మోహన్ బాబు
- తన కుటుంబ గొడవ పెద్దదిగా మారడంతో ఆవేశంలో ఆ ఘటన జరిగిందన్న నటుడు
- ఆ రోజు జరిగిన ఘటనలో జర్నలిస్టు గాయపడటం చాలా బాధించిందని వ్యాఖ్య
- టీవీ9 టీంకి, జర్నలిస్ట్ రంజిత్ కుటుంబానికి మనస్ఫూర్తిగా క్షమాపణలు

2

హైదరాబాద్-నవభూమిబ్యూరో

మీడియా ప్రతినిధిపై దాడి ఘటనలో నటుడు మోహన్ బాబు టీ9కి లిఖితపూర్వకంగా క్షమాపణలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన టీ9 యాజమాన్యానికి ప్రత్యేకంగా ఒక

## ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి
# హౌస్ అరెస్ట్

- పులివెందులలోని జగన్ క్యాంపు ఆఫీస్‌లో ఎంపీ గృహనిర్బంధం
- వైసీపీ కార్యకర్త విషయంలో మాట్లాడేందుకు వేముల పీఎస్‌కి వెళ్లిన అవినాశ్ రెడ్డి
- ఆ సమయంలో అక్కడికి భారీగా వైసీపీ కార్యకర్తలు రావడంతో ఉద్రిక్తత
- దీంతో గొడవ జరిగే అవకాశముందని ఎంపీని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అనంతరం జగన్ క్యాంపు ఆఫీస్‌కి తరలించి హౌస్ అరెస్ట్

2



**పులివెందుల-నవభూమిప్రతినిధి:** వైసీపీ కీలక నేత, కడప ఎంపీ అవినాశ్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. వైఎస్ఆర్ జిల్లా వేముల మండలం గొల్లల గూడూరు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త ఈసీ మహేశ్వర్ రెడ్డి నీటి పన్ను చెల్లించేందుకు గురువారం నాడు తహసీల్దార్ ఆఫీస్‌కి వెళ్లారు. అయితే, అక్కడ ఆయనను కొందరు వ్యక్తులు అడ్డుకుని సంబంధిత పత్రాలను చించివేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఎంపీ అవినాశ్ రెడ్డి వేముల పీఎస్‌కి వెళ్లి ఎస్ఐతో మాట్లాడారు. ఆ సమయంలో అక్కడికి భారీగా వైసీపీ కార్యకర్తలు రావడంతో ఉద్రిక్తత నెలకొంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 హైదరాబాద్
శనివారం
14 । డిసెంబర్ । 2024

# కానిస్టేబుల్ నాగమణి హత్య కేసు.. పోలీస్ అధికారిపై బదిలీ వేటు



హైదరాబాద్-నవభూమి:రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కానిస్టేబుల్ కొంగర నాగమణి హత్య కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించారని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్?కు చెందిన ఓ పోలీస్ అధికారిపై రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది. రాయపోల్‌కు చెందిన నాగమణి అదే గ్రామానికి చెందిన బండారి శ్రీకాంత్(%వాతీఅఎ్ఖుత్వ్త%)ను ప్రేమించి కులాంతర వివాహం చేసుకుంది. వీరు పెళ్లైన తర్వాత రక్షణ కోసమని ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించారు ఇరు వర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు. కులాంతర వివాహం చేసుకున్న అక్కపై కక్షపెంచుకున్న తమ్ముడు పరమేష్ పథకం వేసి నాగమణిని వేట కొడవలితో ఈనెల 2వ తేదీన ఇబ్రహీంపట్నం మండలం, రాయపోల్ వద్ద నరికి చంపిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఓ పోలీసు అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో అతడిపై బదిలీ వేటు వేసినట్లు, కమిషనరేట్‌కు అటాచ్ చేసినట్లు తెలిసింది.



## తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్నబియ్యం: ఎప్పట్నుంచంటే?



హైదరాబాద్-నవభూమి: అతి త్వరలో రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మహిళలకు ఉచిత బస్సుకు ఇప్పటి వరకు రూ.4 వేల కోట్లు అయ్యిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చామని, త్వరలో ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని తెలిపారు. జర్నలిస్టులకు తమ మద్దతు ఉంటుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టులు కూలిపోయాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు.నిజాంసాగర్ ప్రాజెక్టుకు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవాళ(శుక్రవారం) సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే వందేళ్ల చరిత్ర గల ప్రాజెక్ట్ నిజాంసాగర్ ప్రాజెక్టు అని చెప్పారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1.81 లక్షల కోట్ల అప్పు చేసి ఇరిగేషన్ మీద ఖర్చు చేసిందని అన్నారు. పాలమూరు, సీతారాం ప్రాజెక్ట్, కాళేశ్వరం ప్రాజెక్టుల నుంచి ఒక ఎకరానికి కూడా నీళ్లు రాలేదన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.ఈ సంవత్సరం తాము రూ.22500 కోట్లను ఇరిగేషన్ మీద ఖర్చు పెడుతున్నామన్నారు. జాతీయ నీటి సంఘం ఇచ్చిన ఆదేశాలతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద ఉన్న మూడు బ్యారేజ్‌లలో నీళ్లను తాము వినియోగించలేమని చెప్పారు. కాళేశ్వరం నీటిని సముద్రంలో వదిలేశామని అన్నారు. కాళేశ్వరం నీళ్లను వాడకుండా ఈ ఏడాది అత్యధికంగా దేశంలోనే వరి దిగుబడిని సాధించామన్నారు. రికార్డు స్థాయిలో పండించిన పంటలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని కొన్నామని గుర్తుచేశారు.ఈ ఐదేళ్ల పాటు రైతులు పండించిన సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారు. తమ కేబినెట్ మంత్రులం అంతా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తున్నామని అన్నారు. పొదుపుతో నీటిని వాడుకోండి, ఆన్ ఆఫ్ మోడ్‌లో సాగు నీళ్లను అందిస్తామన్నారు. నాగ మడుగు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని మాటిచ్చారు. లెండి ప్రాజెక్ట్ పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

## హైదరాబాద్‌లో కిడ్నీ రాకెట్ కలకలం




హైదరాబాద్-నవభూమి: కిడ్నీ మార్పిడి చేయిస్తామంటూ అమెరికాలో ఉన్న దంపతులకు మోసగాళ్లు టోకరా చేశారు. దంపతుల నుంచి రూ.80 లక్షలను కేటుగాళ్లు కొట్టేశారు. ఖాజాగూడాకు చెందిన దంపతులు రంగారెడ్డి సునీత అమెరికాలో ఉంటున్నారు. గత ఏడాది నుంచి కిడ్నీ సమస్యతో రంగారెడ్డి బాధపడుతున్నాడు. ఆపరేషన్ పేరిట మూడుసార్లు బాధితులను భారతదేశానికి నిందితులు రప్పించారు. వచ్చిన ప్రతిసారి సాకులు చెప్పి తిప్పి నిందితులు పంపించారు.
తాము మోసపోయమంటూ అమెరికా పోలీసులకు ఫిర్యాదు చేశారు. భారత్‌లో ఫిర్యాదు చేయాలని అమెరికా పోలీసులు చెప్పడంతో తాజాగా నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పెద్ద మోసం కావడంతో సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి బదిలీ చేశారు. పోలీసులు విచారణ చేపట్టి గతంలో తెలుగు రాష్ట్రాల్లో కిడ్నీ రాకెట్ అరాచకాలతో ఈ నిందితులకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలోనూ పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక ఇబ్బందులు... అప్పుల బాధలను ఆసరాగా చేసుకుని కిడ్నీ రాకెట్ ముఠా అమాయకులను మోసం చేస్తుంది. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టారు.కాగా హైదరాబాద్ నగరంలో మరో అంతర్జాతీయ కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయ్యింది. కేరళకు చెందిన యువకుడి మృతితో ఆ రాష్ట్ర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కీలక సూత్రధారి హైదరాబాద్‌కు చెందిన వైద్యుడిగా గుర్తించారు. కొంతకాలంగా పేదలకు డబ్బు ఆశ చూపి విదేశాలకు తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేస్తూ దందా సాగిస్తున్నారు. కిడ్నీ మార్పిడి చేయించుకున్న యువకుడు మృతిచెందడంతో ఈ వ్యవహారం బయటకొచ్చింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు.
**అసలేం జరిగిందంటే..**కేరళలో ఓ యువకుడు అనారోగ్యంతో మృతిచెందాడు. దీనిపై బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ కుమారుడి ఈ మధ్యనే కిడ్నీ మార్పిడి చేయించుకున్నాడని, అందుకు దళారులు రూ.20లక్షలు ఆశ చూపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు సబిన్ అనే దళారిని కోచి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకుని విచారించారు. కీలక సూత్రధారులు హైదరాబాద్‌కు చెందిన డాక్టర్, మరో ముగ్గురు కలిసి దందా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. యువకుడిని ఇరాన్ తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేశారని, రూ.20లక్షలు ఇస్తామని చెప్పి రూ.6లక్షలే ఇచ్చినట్లు దర్యాప్తులో తేలినట్లు కేరళ పోలీసులు పేర్కొన్నారు.బయటపడ్డ సంచలన విషయాలు..దర్యాప్తులో భాగంగా కేరళ పోలీసులు హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్, కేరళకు చెందిన 40మంది యువకులను ఇరాన్ దేశం తీసుకువెళ్లి కిడ్నీ మార్పిడి చేయించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుల్లో ఎక్కువమంది పేదలే ఉన్నట్లు వారు తెలిపారు. నగరానికి చెందిన ఒక వైద్యుడితోపాటు మరో ఇద్దరు దళారుల కోసం కేరళ పోలీసులు వెతుకుతున్నారు. కేరళలోని ఎర్నాకులం కేంద్రంగా వ్యవహారం నడుపుతున్నారని, పేదలను టార్గెట్ చేసుకుని నగదు ఆశ చూపి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని కేరళ పోలీసులు పేర్కొన్నారు.

## ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి హౌస్ అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**దీంతో గొడవ జరిగే అవకాశం ఉందని పోలీసులు ఎంపీ అవినాశ్ రెడ్డిని అదుపులోకి తీసుకుని తమ వాహనంలోనే పులివెందులలోని జగన్ క్యాంపు ఆఫీస్‌కి తరలించారు. అక్కడే సీఐ నరసింహులు ఆధ్వర్యంలో హౌస్ అరెస్ట్ చేశారు.

# న్యూ ఇయిర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు



హైదరాబాద్-నవభూమి: హైదరాబాద్‌లో న్యూ ఇయిర్ వేడుకలపై పోలీసులు ఆంక్షలు విధించారు. ఈవెంట్స్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరి, అశ్లీల నృత్యాలు నిషేధించినట్లు తెలిపారు. ఔట్‌డోర్‌లో రాత్రి 10 తర్వాత లౌడ్ స్పీకర్లు బ్యాన్ చేస్తున్నట్లు ప్రకటించారు..పబ్‌లు, బార్లలో మైనర్లకు అనుమతి నిరాకరించినట్లు చెప్పారు. డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. తాగి వాహనం నడిపితే రూ.10 వేలు జరిమానా, 6నెలలు జైలు విధిస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా న్యూ ఇయర్ ఈవెంట్ నిర్వాహకులకు పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.
మైనర్లు వాహనం నడిపితే యజమానిపైనా కేసు నమోదు చేస్తామని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్‌పై వెహికల్ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని పోలీసులు అన్నారు. నూతన సంవత్సన వేడుకలకు ( %చీవష ˜ఖుతీ జవశ్రీవఎతీ్ఖఅశీఅం% ) తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం సిద్ధమవుతోంది. పార్టీల కోసం యువత వివిధ ప్లాన్లు వేసుకుంటున్నారు. కాగా.. ఈ వేడుకలకు సంబంధించి పలు ఆంక్షలు విధించారు. న్యూఇయర్ వేడుకలను రాత్రి 12:30 గంటల్లోపుముగించాలి. ఈవెంట్ నిర్వాహకులు పది రోజుల ముందుగానే పోలీస్ పర్మిషన్ తీసుకోవాలి. ప్రతీ ఈవెంట్‌లో సీసీ కెమెరాలు తప్పనిసరి ఉండాలి. ఈవెంట్స్‌లో సెక్యూరిటీ తప్పనిసరిగా ఉండాలి. ఈవెంట్స్‌లో అశ్లీల నృత్యాలకు అనుమతి లేదు. 45 డెసిబుల్స్ శబ్ధం కంటే ఎక్కువ శబ్ధం ఉండొద్దు. కెపాసిటికి మించి పాసులు ఇవ్వొద్దు. పార్కింగ్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. సాధారణ పౌరులకు ట్రాఫిక్ సమస్య కల్పించొద్దు. లిక్కర్ ఈవెంట్స్‌లో మైనర్లకు అనుమతి లేదు. న్యూఇయర్ వేడుకల్లో డ్రగ్స్ వాడితే కఠిన చర్యలు తీసుకుంటాం. సమయానికి మించి లిక్కర్ సరఫరా చేయొద్దు అని హైదరాబాద్ పోలీసులు ఆదేశించారు.
కొంత సంతోషం.. మరికొంత దుఃఖం వంటి జ్ఞాపకాలు మిగిల్చి 2024 మరికొన్ని రోజుల్లోనే వెళ్లిపోనుంది. నయా జోష్‌తో న్యూ ఇయిర్ 2025 ఆవిష్కృతం కానుంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడానికి వయో భేదం లేకుండా ప్రజలు సిద్ధమవుతున్నారు. మరోవైపు న్యూ ఇయర్ వేడుకలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ప్రత్యేక ఆంక్షలు ఉండటంతో యువత కుటుంబసభ్యులతో కలిసి ఇళ్లలోనే వేడుకలు నిర్వహించుకునేందుకు సిద్ధమవుతున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలకడానికి కొన్ని కుటుంబాలు కలిసి కొత్త వేడుకలకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. మరికొంతమంది యువకులు కొత్త సంవత్సరం వేడుకలకు బెంగుళూరు, గోవా, ఢిల్లీ, ముంబై వంటి ప్రాంతాలకు వెళ్తున్నారు.

**వేడుకలపై పోలీసుల నజర్**

హైదరాబాద్‌లోని శివారు ప్రాంతాల్లో కొత్త సంవత్సరం వేడుకలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతలపై పోలీసులు ఇప్పటికే పలు సూచనలు చేశారు. యువకులు మద్యం తాగి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అవకాశాలు ఉండటంతో ఆంక్షలు విధించారు. డిసెంబర్ 31 రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా పెట్టారు.

**పోలీసుల నిబంధనలు**

మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై జిల్లా వ్యాప్తంగా డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయనున్నారు.
మైనర్‌లకు బైక్‌లు ఇవ్వడంతో ప్రమాదాలు జరగవచ్చు. తల్లిదండ్రులు మైనర్‌లకు బైక్‌లు ఇవ్వవద్దు. పోలీసులకు పట్టుబడితే కేసులు నమోదు చేస్తారు.
అతి వేగంగా వాహనాలు నడిపితే జరిమానాతోపాటు చర్యలు ఉంటాయి.
భారీ శబ్దాలు చేస్తూ అజాగ్రత్తగా వాహనాలు నడపొద్దు.
గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీ వంటివి చేపట్టవద్దు.
రోడ్లపై బాణాసంచా కాల్చవద్దు. మైక్‌లు ఎక్కువ సౌండ్ పెట్టి ఇబ్బంది పెట్టవద్దు.
డీజేలపై నిషేధం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు వాడితే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.
రాత్రి వేళల్లో ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్‌లను తీసివేసి వాహనాలను నడుపుతూ శబ్ధకాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తారు.
బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేధం. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం తాగితే పోలీస్ చర్యలు ఉంటాయి.
ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరుపుకోవాలి ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి. జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేలా సూచనలు చేశాం. వేడుకల సందర్భంగా పెట్రోలింగ్, డ్రంకెన్ డ్రైవ్‌లు ముమ్మరంగా నిర్వహించనున్నాం. ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల్లోపు వేడుకలు ముగించుకోవాలని హైదరాబాద్ నగర పోలీసులు సూచించారు.

## అల్లు అర్జున్ అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**కోరారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది అభ్యంతరం తెలిపారు. అయినా కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్‌ను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది.మరోవైపు హైకోర్టు అల్లు అర్జున్ కేసుపై సంచలన వ్యాఖ్యలు చేసింది. కేవలం నటుడు కాబట్టే ఆయనపై ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారా అని పోలీసుల్ని ప్రశ్నించింది. ఈ కేసులో పెట్టిన సెక్షన్లు అల్లు అర్జున్ కు వర్తించవని తెలిపింది. అల్లు అర్జున్ కు కూడా జీవించే హక్కు ఉందని తెలిపింది. అయితే మృతురాలు రేవతి కుటుంబంపై మాత్రం తమకు సానుభూతి ఉందని తెలిపింది. అల్లు అర్జున్ బెయిల్ తీసుకునేందుకు 50 వేల పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అలాగే పోలీసుల విచారణను ప్రభావితం చేయరాదని షరతు పెట్టింది.

**అల్లు అర్జున్ కేసులో బిగ్ ట్విస్ట్-కేసు వెనక్కి తీసుకోనున్న మృతురాలి భర్త?**

టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసు, ఆయన అరెస్టు, రిమాండ్ వ్యవహారాలు ఓవైపు కొనసాగుతుండగానే మరోవైపు బిగ్ ట్విస్ట్



ఎదురైంది. అసలు ఈ మొత్తం ఎపిసోడ్ కు కారణమైన హైదరాబాద్ సంధ్య థియేటర్ ఘటనలో చనిపోయిన రేవతి భర్త భాస్కర్ ఇవాళ యూటర్న్ తీసుకున్నారు. అల్లు అర్జున్ అరెస్టు తర్వాత ఆయన మనసు మార్చుకున్నారు. అల్లు అర్జున్ పై ఫిర్యాదు వెనక్కి తీసుకునేందుకు సిద్దంగా ఉన్నట్లు ప్రకటించారు. అవసరమైతే తాను పెట్టిన కేసును విత్ డ్రా చేసుకుంటానని ఈ ఘటనలో చనిపోయిన రేవతి భర్త భాస్కర్ వెల్లడించారు. వాస్తవానికి హీరో అల్లు అర్జున్ కు ఈ ఘటనతో సంబంధం లేదని చెప్పారు.బన్నీని విడుదల చేయాలని పోలీసులను కోరారు. అల్లు అర్జున్ తో పాటు ఆ రోజు చాలా మంది థియేటర్‌కు వచ్చారని భాస్కర్ తెలిపారు. దీంతో భాస్కర్ తదుపరి అడుగులు, దీనిపై పోలీసులు ఏం చేయబోతున్నారనే ఉత్కంఠ నెలకొంది. వాస్తవానికి సంధ్య థియేటర్ ఘటన జరిగిన రెండు రోజుల తర్వాత స్పందించిన అల్లు అర్జున్ చనిపోయిన రేవతి కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రకటించారు. ఆమె కుటుంబానికి 25 లక్షలు పరిహారం కూడా ప్రకటించారు. అంతే కాదు చనిపోయిన రేవతి కుమారుడిని గాంధీ హాస్పిటల్ కు వెళ్ళి పరామర్శించారు కూడా. ఇప్పుడు మృతురాలి భర్త భాస్కర్ తాను ఫిర్యాదు తీసుకునేందుకు సిద్దంగా ఉన్నట్లు ప్రకటించి ఈ మొత్తం వ్యవహారానికి ట్విస్ట్ ఇచ్చారు.

# తెలంగాణలో త్వరలో మరో 2 అరెస్టులు

**(1వపేజీ తరువాయి)**ఉరుము లేని పిడుగులా.. ఊహించని వానలా.. తెలుగు సినీ హీరో అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్టు చేయడం సంచలనం రేపుతోంది. ఇప్పుడు అల్లు అర్జున్ జాతీయ అవార్డు పొందిన నటుడు కావడం, పుష్ప సినిమాలతో అతడు జాతీయ స్థాయి హీరో కావడంతో ఈ అరెస్టు దేశవ్యాప్తంగానూ సంచలనం కావడం ఖాయం. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. ఇలాంటి సందర్భం కలలో కూడా ఊహించనిది. ఒకవైపు పుష్ప-2 అఖండ విజయంతో జోష్ మీద ఉన్న బన్నీకి బిగ్ షాక్. అయితే, ఇది ఇక్కడితో ముగియలేదని.. బన్నీది కేవలం యాక్సిడెంటల్ అరెస్టు అని.. తెలంగాణలో త్వరలో మరో రెండు పెద్ద అరెస్టులు కూడా ఉన్నాయని అంటున్నారు. తర్వాత ఆయనేనా? బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పై ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు తెలంగాణ గవర్నర్ ఆమోదం లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఆ ఫైల్ ప్రభుత్వానికి చేరిందట కూడా. ఈ నేపథ్యంలోనే కేటీఆర్ ను అరెస్టు ప్రస్తావన వస్తోంది. వాస్తవానికి కేటీఆర్ ఇటీవల పలుసార్లు తన అరెస్టు గురించి మాట్లాడారు. ప్రభుత్వం కూడా ఫార్ములా ఈ కేసుపై గట్టిగానే ఉంది. దీంతో త్వరలో అరెస్టు కాబోయేది కేటీఆర్ అని అంటున్నారు. మోహన్ బాబు కూడానా? సీనియర్ నటుడు మోహన్ బాబ్ కుటుంబ వివాదం నాలుగు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. చిన్న కుమారుడు మనోజ్‌తో మోహన్ బాబుకు ఉన్న ఆస్తి తగాదాలు దీంతో బయటపడ్డాయి. అయితే, వీటి కవరేజీకి వెళ్లిన మీడియా ప్రతినిధులపై దాడితో విషయం తీవ్రమైంది. అటు తిరుపతిలోనూ ఇటు హైదరాబాద్ శివారు జల్ పల్లిలోనూ జర్నలిస్టులపై దాడి పట్ల ఆ వర్గం నుంచి నిరసన పెద్దఎత్తున వ్యక్తమైంది. ఈ క్రమంలో హైకోర్టులో మోహన్ బాబుకు షాక్ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. జర్నలిస్టుపై దాడి కేసులో మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదైంది. దీంతో ఆయన బెయిల్ పిటిషన్ వేశారు. హత్యాయత్నం కేసు అయినందున ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే మోహన్ బాబును త్వరలో అరెస్టు చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఇవన్నీ ఊహాగానాలు.. అంచనాలే.. ముందుముందు ఏం జరుగుతుందో చూడాలి.

# ప్రపంచ శక్తివంతమైన మహిళగా నిర్మలా సీతారామన్



**(1వపేజీ తరువాయి)**ఏడాది 28వ స్థానాన్ని దక్కించుకున్నారు. గతేడాది ఆమె 32వ స్థానాన్ని దక్కించుకున్నారు. 2022 సంవత్సరంలో ఆమె 36వ స్థానంలో ఉన్నారు. అంతకు ముందు ఏడాది కంటే గతేడాది, గత సంవత్సరం కంటే ఇప్పుడు మరింత మెరుగైన స్థానాన్ని పొందారు. నిర్మలా సీతారామన్ తర్వాత స్థానాల్లో వీరే నిర్మల సీతారామన్ తర్వాత భారతదేశం నుంచి హెచ్సీఎల్ కార్పొరేషన్ చైర్పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా ఫోర్బ్స్ జాబితాలో స్థానం దక్కించుకున్నారు. ఈ ఏడాది ఆమె 81వ స్థానంలో నిలిచారు. గతేడాది 60వ స్థానంలో నిలిచారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా తాజా జాబితాలో 82వ స్థానంలో నిలిచారు. గతేడాది ఆమె 76 వ స్థానంలో చోటు దక్కించుకున్నారు. టాప్ లో మళ్ళీ యూరోపియన్ కమిషన్ చీఫ్, రెండో స్థానంలో ఎవరంటే అయితే గతేడాది స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా సోమ మొండల్ 70వ స్థానంలో నిలిచారు. కానీ ఈ ఏడాది ఆమె 100 మంది శక్తివంతమైన మహిళల జాబితాలో స్థానం కోల్పోయారు. ప్రపంచవ్యాప్తంగా శక్తివంతమైన మహిళల జాబితాలో ఈ సంవత్సరం కూడా యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయన్ తొలి స్థానంలో నిలువగా, ద్వితీయ స్థానంలో సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్ ఉన్నారు. మూడో స్థానంలో ఇటలీ ప్రధాని మూడో స్థానంలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఉన్నారు. గతేడాది ప్రపంచవ్యాప్తంగా శక్తివంతమైన మహిళల జాబితాలో మూడో స్థానంలో కమల హ్యారిస్ ఉన్నారు. పరపతి, మీడియా, ప్రభావం, ప్రభావిత రంగాలు ఆధారంగా, వీటిని కొలమానంగా తీసుకొని ఫోర్బ్స్ జాబితా రూపొందించి ప్రతీ సంవత్సరం వెల్లడిస్తుంది. ఈ క్రమంలోనే ఈ ఏడాది కూడా జాబితా వెల్లడించింది. నిర్మలా సీతారామన్ ఘనతపై ప్రముఖుల హర్షం ఇక ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్ స్థానం దక్కించుకోవటంపై భారతదేశంలోని ప్రముఖుల నుండి హర్షం వ్యక్తం అవుతుంది. నిర్మలా సీతారామన్ రాజకీయాలు, విధానపర నిర్ణయాలు భారతీయ ఆర్థిక రంగాన్ని బలోపేతం చేస్తున్న క్రమంలో ఆమె శక్తివంతమైన మహిళగా స్థానం దక్కించుకుంటున్నారు.

## పాక్‌తో సరిహద్దులో పోరాడి భారత్‌ను గెలిపించాడా..?

**(1వపేజీ తరువాయి)**ప్రాణాలతో పోరాడుతున్నాడని తెలిపాడు. ప్రాణం పోయినా కేసు పెట్టొద్దా? అంటూ ప్రశ్నించారు. ఘటనపై క్రిమినల్ కేసు నమోదైందని.. కోమాలో నుంచి ఆ బాబు బయటకు వస్తే వాళ్ల అమ్మ కనిపించదన్నారు. సినిమా హీరోది వ్యాపారం.. డబ్బులు పెట్టాడు.. వసూలు చేసుకున్నాడని.. ఇందులో ఇచ్చిపుచ్చుకునేందుకు ఏముంది? అన్నారు. అతనేమైనా భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లో పోరాడి ఇండియాను గెలిపించి వచ్చాడా?.. సినిమా చేశాడు.. డబ్బులు సంపాదించాడు? ఘాటుగా స్పందించారు.
అల్లు అర్జున్ అరెస్ట్‌లో మా ప్రమేయం లేదని.. ఘటనలో మహిళ చనిపోయిందని.. కొడుకు జీవన్మరణ సమస్యతో బాధపడుతున్నాడని.. ఆ కుటుంబానికి జరిగిన నష్టానికి ఎవరు బాధ్యులన్నారు. ఫిలింస్టార్, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేకంగా ఏమీ ఉండదన్నారు. సైలెంట్‌గా సినిమా చూసి వెళ్తే ఎలాంటి సమస్య ఉండపోయేదన్నారు. కారులోనుంచి బయటకు వచ్చి హడావుడి చేశారు. దాంటో జనం ఒక్కసారిగా ఎగబడడంతో కంట్రోల్ చేయలేకపోయారని.. అర్జున్ మేనమామ చిరంజీవి, పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ కాంగ్రెస్ నేతలేనన్నారు. అల్లు అర్జున్ భార్య కుటుంబం నాకు బంధువులేనని.. హోంశాఖ నావద్ద ఉందని.. ఈ కేసు సంబంధించి రిపోర్ట్ తనకు తెలుసునన్నారు. సినిమా వాళ్లు పైసలు పెట్టారు.. లాభాలు సాధించారు. వాళ్లు దేశం కోసం చేసిందేమీ లేదన్నారు.

## బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డికి ఈడీ నోటీసులు

**(1వపేజీ తరువాయి)**విస్తృత అక్రమాలలో భాగమని వెల్లడించింది. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు గతంలో అక్రమ లావాదేవీలు జరిగాయని పేర్కొంటూ భూ కేటాయింపుదారులకు తొలగింపు నోటీసులు ఇచ్చింది. పీఎంఎల్ఏ దర్యాప్తు 2023లో మహేశ్వరం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నుండి వచ్చింది. మెహదీపట్నంకు చెందిన దస్తగిర్ షరీఫ్ మహేశ్వరం కోర్టులో దాఖలు చేసిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. 2021 అక్టోబర్‌లో నాగారం గ్రామంలోని 42 ఎకరాల 33 గుంటలకు సంబంధించిన భూమిని ప్రభుత్వ ఆస్తిగా గుర్తించినప్పటికీ.. నకిలీ సేల్ డీడ్‌లు నమోదు చేసి పాసుపుస్తకాలు జారీ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## క్షమాపణ చెప్పిన మోహన్‌బాబు

**(1వపేజీ తరువాయి)**లేఖ రాశారు. తన కుటుంబ ఘటన పెద్దదిగా మారి టీవీ9ను, జర్నలిస్టులను ఆవేదనకు గురిచేసినందుకు చింతిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.
ఘటన అనంతరం 48 గంటల పాటు ఆసుపత్రిపాలు కావడంతో వెంటనే స్పందించలేకపోయానని తెలిపారు. ఆ క్షణంలో గేటు విరగ్గొట్టి 30 మంది లోపలికి ఉరుక్కుంటూ వస్తుంటే సంఘ వ్యతిరేక శక్తులు వస్తున్నారేమో అని నేను ఆందోళనతో ఆ పని చేశానని పేర్కొన్నారు. ఆ రోజు ఆవేశంలో జరిగిన ఘటనలో జర్నలిస్టు గాయపడటం చాలా బాధించిందన్నారు. తన వల్ల జరిగిన ఇబ్బందికి క్షమాపణలు చెబుతున్నానని, టీవీ9 టీంకి, జర్నలిస్ట్ మిత్రుడు రంజిత్ కుటుంబానికి మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నానని పేర్కొన్నారు. 'మీకు, మీ కుటుంబానికి కలిగిన మనోవేదనకు చింతిస్తున్నా'నని మోహన్ బాబులు తన లేఖలో తెలిపారు. కాగా, ఈ ఘటనలో ఇప్పటికే మోహన్ బాబుపై 118(1) బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదయిన విషయం తెలిసిందే. అలాగే లీగల్ ఒపీనియన్ తీసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు.. గురువారం ఆయనపై 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు కూడా నమోదు చేశారు.

## బీజేపీకి జైకొడుతున్న గ్రంధి?

**(1వపేజీ తరువాయి)** పొత్తులలో భాగంగా టికెట్‌ని భీమవరం నుంచి సాధించుకునే చాన్స్ అయితే ఉంటుంది అని అంటున్నారు. ఇక కేంద్ర సహాయ మంత్రిగా ఉంటూ నరసాపురం నుంచి ఎంపీగా గెలిచిన శ్రీనివాస రాజుతో గ్రంధికి మంచి రిలేషన్స్ ఉన్నాయని అంటున్నారు. దాంతో ఆయనతో కలసి బీజేపీ వైపుగానే వెళ్తారు అని అంటున్నా రు. బీజేపీకి గోదావరి జిల్లాలలో నాయకత్వ కొరత ఉంది. దాంతో పాటు పార్టీలో ఎవరు చేరినా రెడ్ కార్పెట్ అయితే కచ్చితంగా పరుస్తారు దాంతో గ్రంధి శ్రీనివాస్ చూపు బీజేపీ వైపు ఉందని అంటున్నారు. మరో వైపు చూస్తే గ్రంధి శ్రీనివాస్ వైసీపీని వీడడానికి అతి ముఖ్యమైన కారణం ఇటీవల ఆయన వ్యాపారాల మీద ఆదాయపు పన్ను శాఖ దాడులు చేయడం అని కూడా అంటున్నారు. భీమవరం ప్రకాశం జిల్లాలలో ఉన్న గ్రంధి వ్యాపారాలు ఆక్వా కర్మాగారం మీద కూడా దాడులు జరిగాయని అంటున్నారు. దీంతో బీజేపీలో చేరితే ఈ కేసుల బెడద నుంచి తప్పించుకోవచ్చు అన్న అభిప్రాయం ఏదో ఉన్నట్లుగా చెబుతున్నారు. ఇలా రాజకీయ వ్యాపార కారణాల రీత్యా ఆయన వైసీపీని వీడారని అంటున్నారు మొత్తానికి గ్రంధి బీజేపీలో చేరితే అటు బీజేపీకి ఇటు ఆయనకు కలసి వస్తుందని అంటున్నారు.

## గ్రూప్-2 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

కరీంనగర్-నవభూమి: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించనున్న గ్రూప్-2 పరీక్షలకు జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు 56 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను, 56 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 56 మంది జాయింట్ రూట్ ఆఫీసర్లను నియమించి వారికి పరీక్ష నిర్వహణపై ప్రత్యేక శిక్షణ అందించారు. టీజీపీఎస్సీ అభ్యర్థుల హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు ఉదయం పరీక్షకు 8:30 నుంచి, మధ్యాహ్నం పరీక్షకు 1:30 గంటల నుంచి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2:30 గంటలకు మూసివేస్తారని, ఆ తర్వాత ఎవరిని అనుమతించరు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫొటోతో కూడిన హాల్‌టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఒరిజినల్ ఫొటో ఐడీ కార్డు తీసుకురావాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌పై పాస్‌పోర్టు సైజ్ ఫొటో ముద్రించి తీసుకెళ్లాలి. ఒకే హాల్‌టికెట్‌ను పరీక్ష మొత్తం వినియోగించాల్సి ఉంటుంది. హాల్‌టికెట్‌లో ఫొటో సరిగా లేకపోతే అభ్యర్థి మూడు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపాల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షాహాల్‌లో ఇన్విజిలేటర్‌కు అప్పగించాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్లు, సెల్‌ఫోన్, పెన్‌డ్రైవ్, బ్లూ టూత్ డివైసెస్, జువెల్లరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామగ్రి అనుమతించరు. చెప్పులు మాత్రమే వేసుకుని రావాలి.షూస్ వేసుకోవద్దని టీజీపీఎస్సీ సూచించింది. సెల్‌ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్లరాదు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ అనుమతించరు. బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవదని టీజీపీఎస్సీ సూచించింది.



# దాబా వద్ద ప్రాక్టికల్ పరీక్షలు రాసిన నర్సింగ్ స్టూడెంట్స్..

**భోపాల్:-నవభూమి:** నర్సులుగా శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఒక దాబా వద్ద ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. మొబైల్ ఫోన్లు, పుస్తకాలు చూసి కాపీ కొట్టారు. నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈ మోసాన్ని బయటపెట్టారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో ఈ సంఘటన జరిగింది. జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ కోర్సు చేస్తున్న కొందరు విద్యార్థులు గ్వాలియర్-మోరెనా హైవేలోని దాబా వద్ద ప్రాక్టికల్ పరీక్షలు రాశారు. మొబైల్ ఫోన్లు, పుస్తకాల ద్వారా కాపీ కొట్టి చీటింగ్‌కు పాల్పడ్డారు.



కాగా, నర్సింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఉపేంద్ర సింగ్ గుర్జార్ కారులో మోరెనా నుంచి గ్వాలియర్‌కు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఈటరీ వద్ద నర్సింగ్ విద్యార్థులు పరీక్షలు రాయడాన్ని ఆయన గమనించారు. ఆ స్టూడెంట్స్ వద్దకు వెళ్లి దీని గురించి నిలదీశారు. మీ నర్సింగ్ కాలేజీలో సీట్లు లేవా? పరీక్షలు ఇక్కడ ఎందుకు రాస్తున్నారు? అని ప్రశ్నించారు. దీనిని వీడియో తీశారు.మరోవైపు జబల్‌పూర్ మెడికల్ యూనివర్సిటీ అధికారుల అండతో నర్సింగ్ కాలేజీ మాఫియాలు ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నాయని ఉపేంద్ర సింగ్ గుర్జార్ ఆరోపించారు. నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తును వారు నాశనం చేస్తున్నారని విమర్శించారు. దీనిపై చర్యల కోసం సీఎంకు ఫిర్యాదు చేస్తానని అన్నారు. అలాగే నర్సింగ్ విద్యార్థులతో కలిసి భోపాల్‌లో భారీ నిరసన చేపడతానని వెల్లడించారు. కాగా, ఆయన రికార్డ్ చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3 | హైదరాబాద్
శనివారం
14 । డిసెంబర్ । 2024

# ప్రియాంకాగాంధీ తొలి స్పీచ్ ఎక్సలెంట్ : సోనియాగాంధీ



**న్యూఢిల్లీ-నవభూమి:** లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ చేసిన తొలి ప్రసంగాన్ని ఆమె తల్లి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ మెచ్చుకున్నారు. ఇవాళ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్తున్న సోనియాగాంధీని.. ప్రియాంకాగాంధీ ప్రసంగంపై మీ అభిప్రాయం ఏమిటని మీడియా ప్రశ్నించగా.. ఆమె 'ఎక్సలెంట్' అని స్పందించారు. ఆ తర్వాత తన కారెక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు.కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఇటీవల ఎంపీగా గెలిచిన ప్రియాంకాగాంధీ.. ఇవాళ లోక్‌సభలో తొలిసారి ప్రసంగించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ఆమె ఘాటు విమర్శలు చేశారు. దేశ పౌరులకు రక్షణ కవచం లాంటి రాజ్యాంగాన్ని బద్ధలు కొట్టేందుకు గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని విమర్శించారు.కులగణన విషయంలో ప్రభుత్వ తీరుపై కూడా ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. కులగణనపై ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తరచూ మాజీ ప్రధాని నెహ్రూ పేరెత్తడంపై కూడా ప్రియాంకాగాంధీ స్పందించారు. దేశానికి సంబంధించిన ప్రతి విషయానికి నెహ్రూనే బాధ్యులా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రియాంకాగాంధీ తొలి స్పీచ్ ఎక్సలెంట్ : సోనియాగాంధీ



**న్యూఢిల్లీ-నవభూమి:** లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ చేసిన తొలి ప్రసంగాన్ని ఆమె తల్లి, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ మెచ్చుకున్నారు. ఇవాళ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్తున్న సోనియాగాంధీని.. ప్రియాంకాగాంధీ ప్రసంగంపై మీ అభిప్రాయం ఏమిటని మీడియా ప్రశ్నించగా.. ఆమె 'ఎక్సలెంట్' అని స్పందించారు. ఆ తర్వాత తన కారెక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు.కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఇటీవల ఎంపీగా గెలిచిన ప్రియాంకాగాంధీ.. ఇవాళ లోక్‌సభలో తొలిసారి ప్రసంగించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ఆమె ఘాటు విమర్శలు చేశారు. దేశ పౌరులకు రక్షణ కవచం లాంటి రాజ్యాంగాన్ని బద్ధలు కొట్టేందుకు గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని విమర్శించారు.కులగణన విషయంలో ప్రభుత్వ తీరుపై కూడా ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. కులగణనపై ప్రభుత్వానికి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ నేతలు తరచూ మాజీ ప్రధాని నెహ్రూ పేరెత్తడంపై కూడా ప్రియాంకాగాంధీ స్పందించారు. దేశానికి సంబంధించిన ప్రతి విషయానికి నెహ్రూనే బాధ్యులా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బైక్ నడిపిన తాడుతో కట్టిన నేరస్తుడు, వెనుక కూర్చొన్న పోలీస్..



**లక్నో-నవభూమి:** చేతికి తాడు కట్టిన నేరస్తుడు బైక్ నడిపాడు. ఆ తాడు పట్టుకున్న పోలీస్ హెల్మెట్ ధరించి వెనుక కూర్చొన్నాడు. ఒక వాహనదారుడు తీసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ పోలీస్‌పై దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురిలో ఈ సంఘటన జరిగింది. శీతాకాలంలో ఉదయం వేళ చలి నేపథ్యంలో బైక్ నడిపేందుకు నేరస్తుడ్ని ఒక పోలీస్ కానిస్టేబుల్ వినియోగించుకున్నాడు. అతడి చేతికి తాడు కట్టాడు. ఆ నేరస్తుడు బైక్ నడపగా హెల్మెట్ ధరించిన పోలీస్ కానిస్టేబుల్ తాడు పట్టుకుని వెనుక కూర్చొన్నాడు.

కాగా, కారులో ప్రయాణించిన ఒక వ్యక్తి దీనిని గమనించాడు. మొబైల్ ఫోన్‌లో రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీస్ చర్యను కొందరు తప్పుపట్టగా మరికొందరు సమర్థించారు.మరోవైపు ఈ విషయం పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో ఆ పోలీస్‌ను మెయిన్‌పురిలోని భోంగావ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్‌గా గుర్తించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారి వెల్లడించారు.

# మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నందుకు.. టీచర్‌ను కత్తితో పొడిచిన స్టూడెంట్

**లక్నో-నవభూమి:** కాలేజీకి మొబైల్ ఫోన్లు తెచ్చిన విద్యార్థుల నుంచి టీచర్ వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఒక జూనియర్ ఇంటర్ విద్యార్థి దీనిపై కక్షగట్టాడు. మూడు రోజుల తర్వాత కత్తితో దాడి చేసి ఆ టీచర్‌ను పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆయన మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రైచ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మిహిన్‌పూర్వాలోని నవయుగ్ ఇంటర్ కాలేజీలో మొబైల్ ఫోన్లు నిషేధించారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట ఇంగ్లీష్ టీచర్ రాజేంద్రప్రసాద్ క్లాస్‌లో విద్యార్థులను చెక్ చేశాడు. మొబైల్ ఫోన్లు తెచ్చిన వారి నుంచి వాటిని స్వాధీనం చేసుకున్నాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్లను ఆ విద్యార్థులకు తిరిగి ఇచ్చేశాడు.కాగా, ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ చర్యపై కొందరు విద్యార్థులు ఆగ్రహించారు. గురువారం ఒక స్టూడెంట్ క్లాస్‌లో ఆ టీచర్‌పై కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆ టీచర్‌ను తొలుత స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం జిల్లా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు.మరోవైపు తనను కత్తితో పొడిచిన విద్యార్థికి మరో ఇద్దరు సహకరించినట్లు ఉపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ ఆరోపించాడు.

# రాజ్యాంగం విధ్వంసానికి వాళ్లు చేయని ప్రయత్నం లేదు.. కేంద్రంపై లోక్‌సభలో ప్రియాంకాగాంధీ ఫైర్



**న్యూఢిల్లీ-నవభూమి:** తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీపడి లోక్‌సభకు ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ప్రియాంకాగాంధీ.. పార్లమెంట్‌లో తన తొలి ప్రసంగంలోనే అదరగొట్టారు. లోక్‌సభలో తొలిసారి ప్రసంగించిన ఆమె కేంద్రంపై విమర్శనాస్త్రాలు సంధించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో ప్రియాంక పాల్గొన్నారు.భారత రాజ్యాంగం దేశానికి ఒక సురక్ష కవచమని, ఆ రక్షణ కవచాన్ని బద్ధలు కొట్టేందుకు గత 10 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేయని ప్రయత్నం లేదని ప్రియాంకాగాంధీ ఆరోపించారు. 'రాజ్యాంగం ఒక సురక్షా కవచం. ఇది దేశ పౌరులకు రక్షణ కల్పిస్తుంది. పౌరులకు న్యాయం చేస్తుంది. అందరినీ ఐక్యంగా ఉంచుతుంది. పౌరుల హక్కులను కాపాడుతుంది. ఇలాంటి రక్షా కవచాన్ని బద్ధలు కొట్టేందుకు పాలకులు గత పదేళ్లుగా అన్ని రకాల ప్రయత్నాలు చేయడం బాధాకరం' అని ప్రియాంకాగాంధీ అన్నారు.'రాజ్యాంగం దేశ పౌరులకు సామాజిక, ఆర్థిక, రాజకీయ భరోసా ఇస్తుంది. అలాంటి రాజ్యాంగాన్ని బద్ధలు కొట్టేందుకు పాలకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రైవేటీకరణతో రిజర్వేషన్‌లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నది' అని ఆరోపించారు. కులగణన విషయంలో కేంద్ర సర్కారు అనుసరిస్తున్న వైఖరిపై కూడా ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. కుల చేపట్టాలంటే గతంలో ఎందుకు చేయలేదని పాలకులు ప్రశ్నిస్తున్నారని, ప్రస్తుతం గురించి అడుగుతుంటే గతం సంగతి దేనికని ఆమె ప్రశ్నించారు.ప్రతిదానికి ప్రభుత్వం నెహ్రూ హయాం గురించి మాట్లాడుతోందని, నెహ్రూ టైమ్‌లో అదెందుకు చేయలేదు, నెహ్రూ టైమ్‌లో ఇదెందుకు చేయలేదు అంటున్నారని, అధికారంలో లేకున్నా, బతికి లేకున్నా దేశం పూర్తి బాధ్యత నెహ్రూదేనా..? అని ప్రియాంకాగాంధీ కేంద్ర సర్కారును నిలదీశారు. 'ప్రతిదానికి నెహ్రూ పేరు ఎత్తేవాళ్లు.. దేశం కోసం వాళ్లు ఏం చేస్తున్నారో చెప్పగలరా..?' అని ప్రశ్నించారు.

# హైదరాబాద్ బిర్యానీకి తగ్గని క్రేజ్.. ప్రపంచ ర్యాంక్ ఎంతో తెలుసా?



**న్యూఢిల్లీ-నవభూమి:** రుచికరమైన వంటలు వండాలనన్నా.. వాటిని లాగించాలన్నా భారతీయులకు తిరుగులేదు. భారతీయ వంటకాలకు సైతం దశాబ్దాల చరిత్ర ఉంది. అంతేకాదు.. మన వంటకాలను రుచిచూడని దేశాలు లేవంటే అతిశయోక్తి కాదు. టేస్ట్ అట్లాస్ ర్యాంకింగ్స్ సైతం ఇదే వెల్లడించాయి. అందులోనూ.. హైదరాబాద్ బిర్యానీకి ఉన్న క్రేజీ మామూలుగా లేదు. బిర్యానీ అంటే ఇష్టపడని వారు ఉండరు. అందులోనూ హైదరాబాద్ బిర్యానీ అంటే ఎవరైనా కుమ్మేస్తుంటారు. కానీ.. ఏ రాష్ట్రంతోపోల్చినా హైదరాబాద్ బిర్యానీని మించింది లేదు. అందుకే.. హైదరాబాద్ బిర్యానీకి ఏకంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది. హైదరాబాద్ బిర్యానీ ఇప్పుడు టాప్ 100 వంటకాల జాబితాలో చేరింది. ఈ ఏడాదిలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భోజనప్రియులు ఎంతో ఇష్టంగా తిన్న 100 ఉత్తమ వంటకాలను టేస్ట్ అట్లాస్ వరల్డ్ ఫుడ్ అవార్డులను ప్రకటించింది. ఇందులో హైదరాబాద్ వంటకాలు టాప్‌లో నిలిచాయి. అందులోనూ బటర్ చికెన్, హైదరబాద్ బిర్యానీ, చికెన్ 65, కీమా 100 ఉత్తమ వంటకాలలో స్థానం పొందాయి. ముర్గ్ మఖానీ అకా బటర్ చికెన్ 29వ ర్యాంక్, హైదరాబాదీ బిర్యానీ 31వ ర్యాంక్, చికెన్ 65 97వ ర్యాంక్, కీమా 100వ ర్యాంక్‌లు సాధించాయి. చికెన్ అకా ముర్గ్ మఖానీ వంటకాన్ని హైదరాబాదీలు ఎంతగానో ఇష్టపడుతుంటారు. బటర్ చికెన్, హైదరాబాద్ బిర్యానీ రెండూ కూడా ప్రపంచవ్యాప్తంగా 5 స్టార్లలో 4.52 రేటింగ్ సాధించాయి. చికెన్ 65, కీమా ఒక్కొక్కటి 4.44 రేటింగ్ పొందారు. అలాగే.. ఫుడ్ గైడ్ అమృతసరి కుల్చా, బటర్ గార్లిక్ నాన్ వంటి భారతీయ వంటకాలను కూడా అవార్డులలో ప్రస్తావించారు. ముఖ్యంగా టాప్ 10లో మిగితా తొమ్మిది స్థానాల్లో పలు వంటకాలు నిలిచాయి. నేపాల్‌కు చెందిన నియాపోలిటన్ పిజ్జా, పికాన్హా (బ్రెజిల్), రెచ్టా (అల్జీరియా), ఫనాంగ్ కర్రీ (థాయిలాండ్), అసడోకబాబ్(అర్జంటీనా), కోకర్ట్‌మే(టర్కీ), రావోన్(ఇండోనేషియా), కాగ్ కబాబ్ (టర్కీ), టిబ్స్ (ఇథియోపియా) తరువాతి స్థానాల్లో నిలిచాయి.

# ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం.. ఏడుగురు మృతి



**న్యూఢిల్లీ-నవభూమి:** తమిళనాడు లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. దిండిగల్ జిల్లా గాంధీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. ఆసుపత్రిలో చిక్కుకుపోయిన రోగులను రక్షించి ఇతర ఆసుపత్రులకు తరలించారు. పొగ కారణంగా స్పృహ కోల్పోయిన కొందరు సిబ్బందిని సైతం రక్షించి చికిత్స నిమిత్తం వేరే ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఓ బాలుడు కూడా ఉన్నట్లు తెలిసింది. మెడికల్ ఫెసిలిటీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# హెచ్ 1 బీ వీసాదారుల జీవిత భాగస్వాములకు యూఎస్ గుడ్ న్యూస్!





**న్యూఢిల్లీ-నవభూమి:** హెచ్ 1బీ వీసాదారుల భాగస్వామ్యులకు అగ్రరాజ్యం అమెరికా తీపి కబురును ప్రకటించింది. తాజా ప్రకటన నేపథ్యంలో ఇప్పటివరకున్న వీసా కష్టాలు చాలా వరకు తగ్గనున్నాయి. తాజాగా యూఎస్ డిపార్ట్ మెంట్ ఆఫ్ హోం ల్యాండ్ సెక్యూరిటీ గురువారం హెచ్ 1బీ, ఎల్ 1 వీసాదారుల భాగస్వాములకు ఆటోమేటిక్ వర్క్ పర్మిట్ రెన్యూవల్ కాల పరిమితిని పొడిగిస్తున్నట్లుగా ప్రకటించింది. . ఇప్పటివరకు 180 రోజులు ఉన్న పరిమితి కాస్తా 540 రోజులకు పెరిగింది. ఈ కొత్త నిబంధన వచ్చే నెల (జనవరి) 13 నుంచి అమల్లోకి రానుంది. అయితే.. దీనికి ఒక కీలక కండీషన్ ఉంది. 2022, మే4న లేదా ఆ తర్వాత దరఖాస్తు చేసుకున్న వారికే ఈ సౌకర్యం వర్తిస్తుంది. హెచ్1బీ వీసాదారులకు ఉండే సమస్య ఏమంటే.. వీసా జారీ ప్రక్రియలో ఆలస్యం కారణంగా పని చేసే అవకాశాన్ని కోల్పోతారు. ఈ కారణంగా వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. ఈ నేపథ్యంలో అలాంటి సమస్యలకు పరిష్కారంగా గడువును పొడిగించటం ద్వారా వీసా రెన్యువల్ కష్టాలు కొద్దిమేర తగ్గుతాయని చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. ఈ నెల మొదటి వారంలో హెచ్ 1బీ వీసాదారులకు భారీ ఊరట లభించిన సంగతి తెలిసిందే. వీసాదారుల భాగస్వాముల ఉద్యోగ అనుమతికి సంబంధించి కింది కోర్టు ఇచ్చిన అనుకూల తీర్పును సమీక్షించమని అమెరికా సుప్రీంకోర్టు నిర్ణయం తెలిసిందే. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం హెచ్ 1బీ వీసాదారులకు వీసా కాలపరిమితిని ఆరేళ్లకు మించి పొడిగించినా.. లేదంటే వారికి గ్రీన్ కార్డు వచ్చే అవకాశం ఉన్న సందర్భాల్లో వారి జీవితభాగస్వాములు ఉద్యోగ అనుమతి పొందేందుకు అర్హులు. 2015లో ఒబామా ప్రభుత్వం ఈ రూల్ ను తీసుకొచ్చింది. గ్రీన్ కార్డుల జారీలో దశాబ్దాల తరబడి జాప్యం జరుగుతుండటంతో భారతీయులకు లాభించే ఈ నిర్ణయాన్ని అప్పట్లో తీసుకున్నారు. అయితే.. ఈ నిబంధన అమలుకు కాంగ్రెస్ అనుమతి కావాలన్నారు. అయితే.. కోర్టు మాత్రం ఎన్నారైలకు అనుకూలంగా తీర్పును ఇవ్వటంతో ఈ తీర్పును పున:సమీక్షించేందుకు తాజాగా సుప్రీం సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో.. ప్రవాసభారతీయులకు భారీ ఊరట లభించింది. తాజాగా.. మరో గుడ్ న్యూస్ రావటం ఆసక్తికరంగా మారింది.

# అప్పట్లో బట్టలు కూడా కొనలేని పరిస్థితి.. మస్క్ రోజూ ఒకే సూట్‌తోనే ఉద్యోగానికి వెళ్లేవాడు : మాయే మస్క్



**న్యూఢిల్లీ-నవభూమి:** బిలియనీర్, అమెరికన్ టైకూన్, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అరుదైన రికార్డు సాధించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రపంచ కుబేరుడిగా విరాజిల్లుతున్న మస్క్.. ఓ అరుదైన ఘనతను సాధించారు. మస్క్ సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది. తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా నిలిచారు. అయితే, ఇప్పుడు ఇంత సంపదతో తొలి వ్యక్తిగా నిలిచిన మస్క్.. ఒకప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారంట. ఒకానొక సమయంలో ఉద్యోగానికి వెళ్లడానికి సరైన దుస్తులు కూడా లేక ఒకే సూట్‌నే రోజూ వేసుకునేవాడట ఈ విషయాన్ని మస్క్ తల్లి మాయే మస్క్ తాజాగా వెల్లడించారు.ప్రస్తుతం మస్క్‌కు సంబంధించిన ఓ పాత ఫొటో వైరల్ అవుతోంది. ఆ ఫొటో 1990లోది. అందులో మస్క్ బ్లాక్ సూట్, వైట్ చొక్కా , టైతో కళ్లద్దాలు పెట్టుకుని కనిపించాడు. ఈ ఫొటోను రీట్వీట్ చేసిన మస్క్ తల్లి.. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 'ఈ ఫొటో టొరంటోలో అద్దె ఇంట్లో ఉన్నప్పటిది. అప్పట్లో మస్క్ బ్యాంక్ ఉద్యోగానికి వెళ్లేవాడు. ఆ సమయంలో వేసుకోవడానికి దుస్తులు లేక 99 డాలర్లతో కొన్న ఈ ఒకే ఒక్క సూట్‌ని రోజూ వేసుకుని వెళ్లేవాడు. బ్యాంక్‌కు వెళ్లేముందు మా అమ్మ ఈ ఫొటో తీసింది' అని మాయే మస్క్ తెలిపారు.

# వెన్ను వణికేలా.. ఏఐ చాట్ బాట్ ప్రాణాంతక సలహా





**న్యూఢిల్లీ-నవభూమి:** అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి రావటం బాగానే ఉన్నా.. దాని కారణంగా తలెత్తే సమస్యలు ఎంత షాకింగ్ గా ఉంటాయన్న విషయాన్ని తాజా ఉదంతం స్పష్టం చేస్తుంది. ఈ ఎపిసోడ్ నేర్పే గుణపాఠం ఏమంటే.. ఎప్పటికి టెక్నాలజీ.. మనిషి ఒకటి కాదు.. కాలేదన్న విషయాన్ని తాజా ఉదంతం స్పష్టం చేస్తుంది. మొబైల్ స్క్రీన్ టైంను తగ్గించిన తల్లిదండ్రుల్ని ఏం చేయాలని ఏఐ చాట్ బాట్ ను అడిగితే.. అది చెప్పిన సూచన తెలిస్తే వెన్నులో వణుకు పుట్టటం ఖాయమని చెప్పాలి. అల్లు అర్జున్ కు మధ్యంతర బెయిల్! అగ్రరాజ్యం అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో చోటుచేసుకున్న ఈ ఉదంతంలో.. తన మొబైల్ స్క్రీన్ టైంను తగ్గించిన విషయంలో పదిహేడేళ్ల కుర్రాడికి ఒక సందేహం వచ్చింది. అంతే.. తనకు అందుబాటులో ఉన్న చాట్ బాట్ ను సలహా అడిగాడు. షాకింగ్ అంశం ఏమంటే.. దీనికి వైల్డ్ గా రియాక్టుఅయ్యింది చాట్ బాట్. మొబైల్ స్క్రీన్ టైంను తగ్గించమని చెప్పిన తల్లిదండ్రుల్ని చంపేయాలన్న సూచన చేసింది.దీంతో.. ఆ కుర్రాడు కంగుతిన్న పరిస్థితి. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆ కుర్రాడి తల్లిదండ్రుడు అవాక్కు అయ్యారు. చిన్నారుల్లో క్రూరమైన ఆలోచనలకు బీజం వేస్తున్న క్యారెక్టర్.ఏఐను తక్షణం బ్యాన్ చేయాలని కోరుతూ న్యాయపోరాటానికి దిగారు. పిల్లలకు తప్పుడు సమాచారం ఇచ్చే ఇలాంటి వ్యవస్థల్లోని బగ్స్ ను క్లియర్ చేసే వరకు వీటిపై బ్యాన్ విధించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ టెక్నాలజీని డెవలప్ చేసిన గూగుల్ సంస్థను సైతం ఇందులో ప్రతివాదిగా పేర్కొన్నారు. మరోవైపు ఫ్లోరిడాలోని ఒక టీనేజర్ సూసైడ్ కేసులోనూ క్యారెక్టర్.ఏఐ ఇప్పటికే న్యాయపంమైన చిక్కుల్ని ఎదుర్కొంటోంది. దీనికి తాజా వివాదం తోడు కావటంపై.. ఈ సాంకేతికత మీద బోలెడన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజా ఉదంతంలో 17 ఏళ్ల బాలుడికి.. చాట్ బాట్ కు మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన స్క్రీన్ షాట్లను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో.. సదరు కుర్రాడు చాట్ బాట్ ను ప్రశ్నిస్తూ.. 'నా తల్లిదండ్రులు మొబైల్ స్క్రీన్ టైమ్ ను తగ్గిస్తున్నారు? ఏం చేయాలి?' అని అడగ్గా.. చాట్ బాట్ స్పందిస్తూ.. "తల్లిదండ్రులు తమ పిల్లల్ని శారీరకంగా.. మానసికంగా ఇబ్బందులకు గురి చేసినప్పుడు కన్నబిడ్డలే వారిని చంపేశారనే వార్తల్ని చదువుతుంటాను. అలాంటప్పుడు నాకు ఆశ్చర్యమనిపించదు. అది సమంజసమే అనిపిస్తుంది' అంటూ తన అభిప్రాయాన్ని వెల్లడించింది. ఇలాంటి తీరుతో పిల్లల్లో ఆత్మహత్యలు ప్రేరేపించేలా.. హింసాత్మక ఘటనలకు అవకాశం ఇచ్చేలా.. నిరాశ.. ఒంటరితనం.. ఆందోళన.. ధిక్కార స్వభావం లాంటి విపరీత పోకడలకు కారణమవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరి.. దీనిపై కోర్టు ఎలాంటి సూచన చేస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# పెండ్లి పేరుతో.. ఐఐటీ రిసెర్చ్ స్కాలర్‌పై ఏసీపీ అఘాయిత్యం



**లక్నో-నవభూమి:** ఆమె ఐఐటీ రిసెర్చ్ స్కాలర్. సైబర్‌క్రైమ్, క్రిమినాలజీపై అధ్యయనం చేస్తున్నది. ఇందులో భాగంగా ఏసీపీతో పరిచయం ఏర్పడింది. అదనుగా తీసుకున్న పోలీస్ అధికారి పెండ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెను లోబర్చుకున్నారు. అనంతరం మాటమార్చడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో అతడిని విధుల నుంచి తప్పించిన సీపీ.. విచారణ కోసం అడిషనల్ డీసీపీ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేశారు.

బాధితురాలు ఐఐటీ కాన్పూర్‌లో పీహెచ్‌డీ చేస్తున్నది. సైబర్‌క్రైమ్, క్రిమినాలజీపై అధ్యయనం చేస్తున్నది. ఇందులో భాగంగా కాన్పూర్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ మహమ్మద్ మోహిసిన్ ఖాన్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలం తర్వాత ఇద్దరిమధ్య సాన్నిహిత్యం పెరిగింది. ఆమెను ప్రేమలోకి దించిన ఏసీపీ.. తన భార్యకు విడాకులు ఇచ్చి ఆమెను పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు. మాయమాటలు చెప్పి ఆమెపై అఘాయిత్యానికి ఒటిగట్టాడు. అనంతరం ఇచ్చిన మాటను తప్పడంతో మోసపోయానని గ్రహించిన ఆమె నగర పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతోడీసీపీ అంకితా శర్మ, ఏడీసీపీ అర్చన సింగ్ నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేశారు. దీంతో వారు కాన్పూర్ ఐఐటీలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా బాధితురాలు చెప్పిన దాంట్లో నిజం ఉందని తేలడంతో సీపీ అఖిల్ కుమార్‌కు నివేదిక అందించారు. దీంతో ఏసీపీపై అత్యాచారం సహా తీవ్రమైన సెక్షన్ల కింద ఏసీపీపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అతడిని విధుల నుంచి తప్పించి డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

# గురుగ్రామ్‌లో బాంబు పేలుడు.. సంచలన ప్రకటన చేసిన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్..



**హర్యానా-నవభూమి:** హర్యానాలోని గురుగ్రామ్ లో ఇటీవల సంభవించిన బాంబు పేలుడుకు సంబంధించి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సంచలన ప్రకటన వెలువరించింది. ఆ పేలుడు తమ పనే అని ప్రకటించింది. గురుగ్రామ్ సెక్టార్ 29లోని ఓ బార్ వెలుపల మంగళవారం నాటు బాంబు పేలింది. ఆ ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు సచిన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి మరో రెండు నాటు బాంబులను కూడా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని అతడిని విచారిస్తున్నారు

గురుగ్రామ్ బాంబు పేలుడు తమ పథకమే అని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన రోహిత్ గదర్, గోల్డీ బ్రార్ అనే వ్యక్తులు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఇది చిన్న పేలుడే కదా అని తేలిగ్గా తీసుకోవద్దని, భారీ విధ్వంసం సృష్టించగల సత్తా తమకు ఉందని పేర్కొన్నారు. ఆ బార్ యజమాని అక్రమ మార్గం ద్వారా రూ.కోట్లు సంపాదిస్తూ పన్నులు ఎగ్గొడుతున్నారని, అందుకే అతడిని హెచ్చరించామని తెలిపారు. అందరూ సకాలంలో పన్నులు చెల్లించాలని సూచించారు. ఈ పోస్ట్‌పై పోలీసులు దృష్టి సారించి విచారణ ప్రారంభించారు.

## రాజ్యసభ ఉపఎన్నికల్లో రేఖాశర్మ ఏకగ్రీవ ఎన్నిక



చండీగఢ్–నవభూమి: జాతీయ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ రేఖా శర్మ హర్యానా నుంచి రాజ్యసభకు జరిగిన ఉపఎన్నికలో శుక్రవారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హర్యానా నుంచి బీజేపీ అభ్యర్థిగా రేఖాశర్మ నిలబడ్డారు. రేఖాశర్మకు పోటీగా ఎవరూ నామిషన్ వేయకపోవడంతో ఆమె గెలిచినట్టు చండీగఢ్ రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. గెలుపు ధ్రువీకరణ పత్రాన్ని ఆమెకు అందజేశారు.
ప్రజాగళం వినిపిస్తా..రాజ్యసభ ఉపఎన్నికల్లో గెలుపుపై రేఖాశర్మ మాట్లాడుతూ, ప్రజావాణిని రాజ్యసభలో వినిపించడానికి ప్రాధాన్యం ఇస్తానని చెప్పారు. తాను మహిళా కమిషన్ నుచి వచ్చారని, అక్కడ తొమ్మిదేళ్ల పాటు తాను పనిచేశానని చెప్పారు. మహిళా సాధికారతకు తాను చేయాల్సినదంతా చేస్తానని తెలిపారు.
షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 20న రాజ్యసభ ఉపఎన్నికలు జరగాల్సి ఉండగా, హర్యానా నుంచి తమ అభ్యర్థిగా రేఖాశర్మను బీజేపీ ప్రకటించింది. పోటీ లేకపోవడంతో ఆమె ఎన్నికను రిటర్నింగ్ అధికారి ప్రకటిస్తూ గెలుపు పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు హర్యానా మంత్రి మహిపాల్ దాండ, మాజీ అసెంబ్లీ స్పీకర్ జ్ఞాన్ చంద్ర గుప్తా హాజరయ్యారు. 90 మంది సభ్యుల హర్యానా అసెంబ్లీలో బీజేపీ 48 మంది సభ్యులతో మెజారిటీ ఉంది. కాంగ్రెస్‌కు 37, ఐఎన్ఎల్‌డీకి ఇద్దరు సభ్యుల బలం ఉండగా, ముగ్గురు ఇండిపెండెట్లుగా ఎన్నికయ్యారు. స్వతంత్ర అభ్యర్థులు నయబ్ సింగ్ సైని ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.



## చమురు విపణిపై పోరులో సిరియా

ప్రచ్ఛన్న యుద్ధ కాలం నుంచి నేటి ఉక్రెయిన్ వివాదం వరకు రష్యాకు విశ్వసనీయ మిత్రుల జాబితాలో అగ్ర స్థానంలో ఉన్న దేశం సిరియా. వామపక్ష భావజాలం కంటే సిరియా భౌగోళిక స్థానమే వాణిజ్య అవసరాలరీత్యా ఆ అరబ్ దేశానికి రష్యాను అత్యంత సన్నిహితం చేసింది. ప్రపంచవ్యాప్తంగా రష్యా ప్రభావం అంతరించిపోయిందని భావించిన క్రమంలో దశాబ్దం క్రితం సిరియాలో అమెరికా అనుకూల తిరుగుబాటుదారుల కారణాన బషార్ అల్ అస్సాద్ సర్కారు పతనపు అంచుకు చేరింది. రష్యా ఆ కీలక సమయంలో బషార్ ప్రభుత్వానికి సైనికంగా చేయూతనిచ్చి నిలబెట్టింది. తద్వారా తాము ఇంకా అమెరికాకు అడ్డుకట్ట వేయగలుగుతామని ప్రపంచానికి రష్యా సంకేతాలు పంపించింది. అత్యధికులు అభిప్రాయపడుతున్నట్లుగా సిరియాలో ప్రస్తుత పరిణామాలు షియా–సున్నీ తెగల మధ్య అధికార పోరాట పర్యవసానాలు ఎంత మాత్రం కాదు. అవి, మూమ్మాటికీ గ్యాస్ విపణిపై పట్టు కోసం జరుగుతున్న పోరాటం విపరిణామాలే. చమురు, సహజ వాయువు నిల్వలు అపారంగా ఉన్న అరబ్బు నేల నుండి ఐరోపాకు వెళ్లే మార్గంలో భౌగోళికంగా అనువైన ప్రదేశంలో మధ్యధరా సముద్రం తీరంలో సిరియా ఉండడంతో అక్కడ అస్మదీయ పాలకులు అవసరం. టర్కీ, ఐరోపా ఖండం తమ చమురు, గ్యాస్ అవసరాల కొరకు రష్యాపై ఆధారపడుతున్నాయి. వాటి ఈ అనివార్యతను రష్యా తన వజ్రాయుధంగా వాడుకొంటోంది. అమెరికా, ఐరోపా దేశాలు రష్యా అధిపత్యాన్ని నిర్మూలించి దాని ఆర్థిక మూలాలను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ క్రమంలో బెలరూస్, ఉక్రెయిన్ ఉద్రిక్తతలు తెరపైకి వచ్చాయి.

రష్యా తరహా భారీ నిక్షేపాలు ఉన్న ఇరాన్, ఖతర్ దేశాలు కూడ గ్యాస్ విపణిపై పట్టుకొరకు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా ఆంక్షల కారణాన ఇరాన్ వెనుకంజలో ఉండగా ఖతర్ మాత్రం ముందుకు దూసుకెళ్లుతోంది. ఖతర్ నుండి పైపు లైను ద్వార ఐరోపాకు చమురు, గ్యాస్ సరఫరాలకు సిరియా సహకారం అనివార్యం. అమెరికా, ఐరోపా, టర్కీలు ఖతర్‌కు ఈ విషయమై బాసటగా నిలుస్తున్నా సిరియా అందుకు అంగీకరించడం లేదు. తమకు అన్ని విధాలుగా అండగా ఉంటున్న రష్యా, ఇరాన్‌లను కాదని ఖతర్ ప్రతిపాదనకు సిరియా ఆంగీకరించలేదు, అధ్యక్షుడు బషార్ అల్ అస్సాద్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటుకు ఇది ఒక ప్రధాన కారణమని విశ్లేషకుల అభిప్రాయం. సిరియాలోని మధ్యధరా సముద్రతీర ప్రాంతాలలో నౌకా, వైమానిక దళాల స్థావరాలను నెలకొల్పుకోవడం ద్వారా ఐరోపాకు అవసరమైన చమురు సరఫరా జరుగుతుండే సముద్ర మార్గాలపై తన పట్టును పటిష్ఠపరచుకోవడానికి రష్యా ప్రయత్నిస్తోంది. అలాగే కీలక జలాల్లో నాటో, అమెరికాలను నిలువరించడం, తమపై తిరగబడ్డ ఉక్రెయిన్, బెలరూస్ దేశాల భూభాగాల ద్వారా కాకుండా ప్రత్యామ్నాయంగా తన గ్యాస్, చమురు సరఫరా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడానికి రష్యా సంకల్పించింది. ఇందుకు మిత్ర దేశమైన సిరియా సముద్ర తీరం రష్యాకు కలిసి వచ్చింది.

చమురు ఉత్పాదక దేశమైన రష్యా మధ్యధరా తీరంలోని లిబియాతో సహా అవతలి వైపు ఉన్న చమురు ఉత్పాదక అరబ్బు దేశాలలో కూడ తన పలుకుబడిని పెంచుకున్నది. సిరియాలో బషార్ అల్ అస్సాద్ ప్రభుత్వాన్ని పరిరక్షించడం ద్వారా రష్యా తన సైనిక, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకున్నది. కీలక ప్రపంచ వ్యవహారాలలో తన పాత్ర, అభీష్టం కూడా ఉంటుందని దౌత్యపరంగా సూచనలు పంపింది. బషార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దశాబ్దానికి పైగా పోరాడుతున్న తిరుగుబాటుదారులకు అమెరికా, టర్కీ, కొన్ని గల్ఫ్ దేశాలు బాసటగా ఉన్నాయి. అయినా తిరుగుబాటుదారులను రష్యా వైమానిక దళాల సహాయంతో నిర్దాక్షిణ్యంగా అణిచివేయడం ద్వారా తన అధికారాన్ని బషార్ కాపాడుకోగలిగారు. ఇరాన్, దాని అనుకూల సాయుధ షియా బృందాలు కూడా బషార్‌కు పూర్తిగా మద్దతుగా నిలిచాయి. బయటి నుండి ఎంత మద్దతు పొందినా స్థానికంగా తిరుగుబాటుదారులతో సంధికి కాదు కదా కనీసం చర్చలు జరిపేందుకు సైతం సిరియా ప్రభుత్వం ముందుకు రాలేదు. తిరుగుబాటును బషార్ ప్రభుత్వం పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చిందని అత్యధికులు భావించారు, బషార్‌ను గద్దె దించడం వీలుకాదని చాలా మంది విశ్వసించారు. అయితే అనూహ్యంగా గత పక్షం రోజులలో ఎలాంటి ప్రతిఘటన లేకుండా సిరియా సైనిక దళాలు స్వచ్ఛందంగా తిరుగుబాటుదారులకు లొంగిపోవడంతో బషార్ ప్రభుత్వం పతనమయింది. ఇది చాలా ఆశ్చర్యకరమైన పరిణామం. సరే, బషార్ దేశం నుంచి పరారయ్యారు. ఇప్పుడు సిరియాను ఎవరు ఏ విధంగా పాలించనున్నారు? ఇదే అందరినీ వేధిస్తున్న ప్రశ్న. సద్దాం హుస్సేన్ తర్వాత ఒకప్పటి అరబ్బు అగ్రరాజ్యం, విభిన్న సంస్కృతుల సమ్మేళనమైన ఇరాఖ్ విచ్ఛిన్నమై ఉగ్రవాదానికి ఊతమైంది. పొరుగున ఉన్న ఇరాఖ్‌లో వలే సిరియాలో కూడ క్రైస్తవులు, షియా, సున్నీ తెగల ముస్లింలు కలిసి మెలిసి నివసిస్తున్నారు. ఈ రెండు దేశాలలోనూ సిరియా క్రైస్తవుడయిన మైఖెల్ అఫ్లాఖ్ స్థాపించిన (వామపక్ష భావజాల ప్రభావిత) బాత్ పార్టీ సైనిక కమాండర్లు సద్దాం హుస్సేన్, బషార్ అల్ అస్సాద్ తండ్రి హాఫెజ్ అల్ అస్సాద్‌లు ఇరాఖ్, సిరియా దేశాధినేతలుగా సుదీర్ఘకాలం పాలించారు. వర్గ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలలకు బాత్ పార్టీ భావజాలం ప్రాధాన్యమిస్తుంది. అరబ్బులలో అభ్యుదయ భావాలు కలిగి లౌకిక వాదం వర్ధిల్లిన ఏకైక దేశం సిరియా కూడా ఎట్టకేలకు ఇస్లామిక్ మతఛాందసవాదుల చేతికి చిక్కిందని చెప్పవచ్చు. అల్‌ఖైదా ఒడిలో పెరిగిన ఉగ్రవాది అబూ మోహమ్మద్ అల్ జ్వాలనీ ఆచూకీ తెలిపితే పది మిలియన్ డాలర్ల పారితోషికాన్ని ఇస్తామని అమెరికా ఒకప్పుడు ప్రకటించింది. మరి అదే జ్వాలనీ నేడు సిరియాను పూర్తిగా తన గుప్పిట్లో పెట్టుకుంటే పరాయి దేశం వ్యవహారంతో తమకు సంబంధం లేదని అమెరికా ప్రక్కకు తప్పుకున్నది! ఇది, ప్రపంచ అగ్రరాజ్య ద్వంద్వ నీతిని ప్రతిబింబిస్తుందనడంలో సందేహం లేదు.

# మారిన సర్కారు - మారని ధరణి



గత ప్రభుత్వం ధరణి పోర్టల్ ప్రారంభించి నాలుగు సంవత్సరాలు గడిచింది. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాక పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర భౌగోళిక వైశాల్యం రెండు లక్షల పన్నెండు వేల ఏడు చదరపు కిలోమీటర్లు. భూమి మొత్తం విస్తీర్ణం రెండు కోట్ల ఎనభై లక్షల ఎకరాలు. రాష్ట్రంలో భూమి రికార్డుల కంప్యూటరీకరణలో భాగంగా 2018లో భూప్రక్షాళన పేరుతో తేలిన భూమి విస్తీర్ణం రెండు కోట్ల 55 లక్షల ఎకరాలు. ఏ వివాదాలు లేని భూములు రెండు కోట్ల ముప్పై ఎనిమిది లక్షలు. వివాదాలు ఉన్న భూములు 17 లక్షల 89వేల ఎకరాలు. ఏ వివాదాలు లేని పట్టా భూములు 1,42,12,826 ఎకరాలు. నగరాలు, గ్రామీణ నివాస ప్రాంతాలు మొత్తం కలిపితే 24 లక్షల ఎకరాలు. వక్ఫ్, దేవాలయ భూములు రెండు కలిపితే ఒక లక్షా పందొమ్మిది వేల ఏడు వందల ఎకరాలు. లావుని పట్టాలుగా ఇవ్వబడినవి 20 లక్షల పైచిలుకు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమి ఏడు లక్షల ఇరవై వేల ఎకరాలు. గెట్టు పంచాయితీ లేని అటవీ భూములు 41,74,652 ఎకరాలు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా నమోదు చేయబడినవి 11 లక్షల 95 వేల 889 ఎకరాలు. అందులో పట్టాదారులందరికీ కొత్త పాసు పుస్తకాలను పంపిణీ చేసింది. వీటితో పాటుగా ప్రభుత్వ భూములను, వ్యవసాయేతర భూములను, వక్ఫ్, దేవాలయ భూములు, అటవీ భూములు, లావణి పట్టాల భూములను చేర్చింది. వాటి విస్తీర్ణాలను ధరణి పోర్టల్‌లో నమోదు చేసింది. కొంచెం మొత్తం భూమి లెక్కలు బయటికి వచ్చాయి.
పట్టా భూముల రిజిస్ట్రేషన్ అధికారాలను సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి తహశీల్దారుకు జాయింట్ రిజిస్టార్ హోదాగా నామకరణం చేసి అక్కడే పట్టా భూముల రిజిస్ట్రేషన్‌కు అధికారాలను ఇచ్చింది. ల్యాండ్ రికార్డ్స్ అప్డేషన్ ప్రోగ్రాంలో చోటుచేసుకున్న తప్పులు ఒక్కొక్కటి బయటికి వచ్చాయి. అందులో పట్టేదారు పేరు, తండ్రి పేరు, కులం, జెండర్, విస్తీర్ణం, భూమి స్వభావం, కాస్తు కాలం లాంటి ఎన్నో తప్పులు బయటికి వచ్చాయి. పొరపాట్లు సవరించే అధికారం స్థానిక రెవెన్యూ అధికారికి కాకుండా ప్రతి చిన్న తప్పు సరిదిద్దడానికి పై అధికారులకు అధికారాలను బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. 80 శాతం పనులు తహశీల్దారు వద్దనే జరగవలసింది కానీ, అన్ని అధికారాలు కలెక్టర్‌కి ఇచ్చేశారు. ఇక్కడే రైతుల అవస్థలు మొదలయ్యాయి. ఒక్కొక్కరిది ఒక్కో సమస్య... తహశీల్దారు నా పరిధి లేదంటున్నారు. అన్నీ కలెక్టర్ అనేసరికి అందరూ కలెక్టర్, ఆర్డీఓ, మండల ఆఫీస్ చుట్టూ తిరగలేకపోతున్నారు. 60 నుంచి 70శాతం రైతులు అనేక కష్టాలు పడుతూనే ఉన్నారు.
ఎంతోమంది ఎన్నో రకాల సమస్యలతో రెవెన్యూ కార్యాలయాల ముందు దరఖాస్తు చేసినప్పటికీ సమస్యలకు పరిష్కారం దొరకడం లేదు. అన్నింటికీ జవాబులు కలెక్టర్ లేదా హైదరాబాదు నాంపల్లి భూమి కమిషనర్ వద్దనే కేంద్రీకృతమయ్యాయి. గత ప్రభుత్వంలోనే గ్రామాల వారీ సర్వే చేసినప్పుడు ప్రతి గ్రామంలో 200 నుంచి 300 వరకు సమస్యలు పెండింగ్‌లో ఉన్నట్టు లెక్క తేలింది. వాటిని ధరణి పోర్టల్‌లో ప్రవేశపెట్టిన ఏ మాడ్యులర్ కూడా పరిష్కరించలేదు. దీనికి కారణం ధరణి మాడ్యూల్ సాఫ్ట్‌వేర్ టెక్ ఇతర దేశస్తుల చేతుల్లో ఉంది. రోజురోజుకు సమస్య తీవ్రమయ్యింది. ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వంలో మార్పు రాలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయింది. దీనికి ధరణిలోని లోపాలు ఒక కారణం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామంటూ ప్రచారం చేసింది. ఆ స్థానంలో కొత్త ఆర్ఓఆర్ చట్టం తెస్తానని ఎన్నికలలో వాగ్దానం చేసింది. ప్రజలు ప్రజా సంఘాలు, రైతులు, రైతు సంఘాలు, మేధావులు, పత్రికలు, అందరూ కలిసికట్టుగా ధరణి పోర్టల్‌ను వ్యతిరేకించారు.
కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ రోజు వరకు ధరణిలో ఉన్న పోర్టల్ పని బాధ్యతలను ఎన్ఐసికి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నట్టుగా చెబుతున్నారు. పట్టేదారు తండ్రి పేరు, జెండర్ కరెక్షన్, కులం, జీపీఏ రిజిస్ట్రేషన్లకు అనుమతించినట్టుగా సమాచారం ఉంది. నిజానికి జరగవలసిన పనులు పట్టేదారు పేరులో ఉన్న తప్పులు, విస్తీర్ణంలో దొర్లిన తప్పులు, భూమి రకం, కాస్తు కాలంలో కౌలుదారు పేరు, పట్టేదారులను నిషేధిత జాబితా నుంచి తొలగించే పనులు పార్టు బి, డిజిటల్ సంతకాల పెండింగ్ లాంటివి ఇప్పటివరకు జరగలేదు. ఐదు లక్షల ధర వరకు భూమి విలువ చేసే పనులను ఆర్డీఓకి దఖలుపరిచారు. ఇవి తప్ప మిగతావన్నీ కలెక్టర్ లేదా సీసీఎల్ఏ వద్దనే ఉండనిచ్చారు.
అంతేకాకుండా ధరణి స్థానంలో 'భూమాత' పేరుతో కొత్త ఆర్ఓఆర్ చట్టం తెస్తాం అంటున్నారు. పూర్తి స్థాయి ధరణి 2020 చట్టం, 2024... రెండు చట్టాల ముసాయిదాలు నల్సార్ యూనివర్సిటీకి ఇచ్చారు. క్షేత్రస్థాయి అనుభవం ఉన్నవారిని పరిగణనలోకి తీసుకున్నట్టుగా అనిపించడం లేదు. ముసాయిదా పాత చట్టాలను పోలి ఉన్నది. అందుకు 1971లో రూపొందించబడిన చట్టాన్ని పరిగణనలోకి తీసుకుంటే సరిపోయేది. 2024 కొత్త ఆర్ఓఆర్ ముసాయిదాపై అన్ని జిల్లాల కలెక్టర్లు సమావేశాలు నిర్వహించారు. కొన్ని ప్రజా సంఘాలు, రెవెన్యూ సంఘాలు, రిట్కైర్డు రెవెన్యూ ఉద్యోగులు, అందరూ సూచనలు, సలహాలు ఇచ్చారు. వీటిని పరిగణనలోకి తీసుకుంటే బాగుండేది.

# విద్యుత్ పొదుపుతో భవిష్యత్ కాంతిమయం



**డిసెంబర్ 14 నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే సందర్భంగా**

విజ్ఞానశాస్త్రంలో శక్తి నిత్యత్వ నియమం ఈ ప్రకృతిలో "శక్తిని సృష్టించలేము శక్తిని నశింపజేయలేము." అని చెబుతుంది. ప్రకృతిలో ఉన్న శక్తినే పొదుపుగా వాడాలని దీనర్థం. మనం నివసించే ఈ నేల మీద శక్తిని కేవలం రెండే రెండు మార్గాల ద్వారా పొందగలం. అందులో ఒకటి పరిమితంగా లభించే శిలాజ ఇంధనాలయిన బొగ్గు, పెట్రోలు లాంటి పునరుత్పాదకత చేయలేనివి, రెండోది అపరిమితంగా లభించే నీరు, వేడి గాలి లాంటి పునరుత్పాదకత వనరులు. ఇటువంటి పరిస్థితులలో పునరుత్పాదక చేయలేని వనరుల వినియోగం తగ్గించి పునరుత్పాదక వనరుల నుండి శక్తికి మరలడమే మన ముందున్న మార్గం.

**జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవం:**

జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవాన్ని (నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే ) ప్రతి సంవత్సరం డిసెంబర్ 14న దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ దినోత్సవ ప్రాథమిక ఉద్దేశ్యం శక్తి వినియోగాన్ని తగ్గించి దానిని మరింత సమర్థవంతంగా ఉపయోగించడం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం. ఇంధనపొదుపు, సమర్థవంతమైన ఇంధనవినియోగం, శక్తి వృథాను తగ్గించడానికి స్థిరమైన పద్ధతులను అవలంబించే ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం దీని లక్ష్యం. ఈ ఏడాది థీమ్ " ప్రతీ వాట్ ని లెక్కించి శక్తిలో స్థిరత్వం సాధించాలి." శక్తిని పొదుపు చేయడానికి చేసే ప్రతి చిన్న ప్రయత్నానికి దాని స్వంత ప్రాముఖ్యత ఉందని ఈ థీమ్ మనకు గుర్తు చేస్తుంది.

**మూడవ అతిపెద్ద ఇంధన వినియోగదారు:**

భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇంధన వినియోగదారని స్టాటిస్టికల్ రివ్యూ ఆఫ్ వరల్డ్ ఎనర్జీ 2024 నివేదిక తెలియజేసింది. దీనికి కారణం పారిశ్రామికీకరణ, పట్టణీకరణ, రవాణా అవసరాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెరుగుతున్న ఆదాయంతో మెరుగైన జీవన ప్రమాణాలు మొదలైనవి. ఆధునిక శక్తికి పెరిగిన ప్రాప్యతతో పాటు ప్రైవేట్ వినియోగం పెరగడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన ఆర్థిక వృద్ధి కారణంగా దేశ ఇంధన వినియోగం నిరంతరం పెరుగుతోంది.

పునరుత్పాదక శక్తిలో మనదేశం:

పునరుత్పాదక శక్తి 2024లో మొత్తం 120 దేశాలలో మనదేశం 63వ స్థానంలో ఉంది. గత ఏడాది 67వ స్థానంలో ఉండేది. ఇది మునుపటి స్థానం నుండి మెరుగుదలను సూచిస్తుంది. దేశంలో మొత్తం స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంలో పునరుత్పాదక వాటా 43.12%గా ఉంది. పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో మనదేశం ప్రపంచవ్యాప్తంగా నాల్గవ స్థానంలో ఉంది.




**పునరుత్పాదక ఇంధన ప్రయాణం:**

సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రకారం మన దేశంలో మొత్తం పునరుత్పాదక శక్తి స్థాపిత సామర్థ్యం కేవలం ఈ ఒక్క ఏడాదిలోనే 24.2 గిగావాట్లు (13.5%) పెరిగింది. ఇది 2023 అక్టోబర్లో 178.98 గిగావాట్ల నుండి 2024 అక్టోబర్లో 203.18 గిగావాట్లకు చేరుకుంది. అదనంగా అణుశక్తిని కలుపుకుంటే మొత్తం శిలాజేతర ఇంధన సామర్థ్యం 2023 లో 186.46 గిగావాట్ల నుండి 2024 లో 211.36 గిగావాట్లకు పెరిగింది. ఇది దేశం యొక్క మొత్తం స్థాపిత సామర్థ్యంలో 46.3 శాతానికి పైగా ఉంది. పునరుత్పాదక ఇంధన వనరులలో 92.12 గిగావాట్ల సామర్థ్యంతో సౌరశక్తి అగ్రగామిగా ఉంది. 47.72 గిగావాట్ల సామర్థ్యంతో పవనశక్తి మరొక ప్రధాన సహకారి. జలవిద్యుత్ కూడా కీలకమైన మూలం. పెద్ద హైడ్రో ప్రాజెక్టులు 46.93 గిగావాట్లు, చిన్న జలవిద్యుత్ 5.07 గిగావాట్లని ఉత్పత్తి చేశాయి. బయోమాస్, బయోగ్యాస్ ఎనర్జీతో సహా బయోపవర్ పునరుత్పాదక ఇంధన మిశ్రమానికి మరో 11.32 గిగావాట్లను జోడిస్తుంది. ఈ ఏడాది నవంబర్ 13 వ తేదీ నాటికి 29.98 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యంతో రాజస్థాన్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి స్థానంలో 29.52 గిగావాట్ల సామర్థ్యం కలిగిన గుజరాత్ సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టులపై దృష్టి సారించింది. తమిళనాడు 23.70 గిగావాట్లతో మూడవ స్థానంలో ఉంది. 22.37 గిగావాట్ల సామర్థ్యంతో సౌర, పవన విద్యుత్ మిశ్రమ సహకారంతో కర్ణాటక నాలుగో స్థానంలో నిలిచింది. భారతదేశపు అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ భడ్లా సోలార్ పార్క్ జోధ్‌పూర్ (రాజస్థాన్)లో 56.6 చ.కి.మీ విస్తీర్ణంలో ఉంది. వ్యవసాయ వ్యర్థాలు, ఇతర సేంద్రీయ పదార్థాల నుండి విద్యుదుత్పత్తి చేయడానికి ఈ బయోఎనర్జీ ప్రాజెక్టులు చాలా ముఖ్యమైనవి. ఈ పునరుత్పాదక వనరులు సంప్రదాయ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దేశానికి సహాయ పడుతున్నాయి. ఈ అద్భుతమైన వృద్ధి 2030 నాటికి శిలాజేతర వనరుల నుండి 500 గిగావాట్ సాధించాలనే దేశం యొక్క ప్రతిష్టాత్మకమైన పునరుత్పాదక ఇంధన లక్ష్యానికి అనుగుణంగా ఉంది.

తెలుగు రాష్ట్రాల పరిస్థితి:

తెలంగాణలో 100 మెగావాట్ల సామర్థ్యంతో 500 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చిన్న, స్థూల పరిశ్రమలు, వ్యవసాయ నివాస భూముల కోసం సోలార్‌ను కూడా ప్రారంభిస్తోంది. రాబోయే ఐదేళ్లలో ప్రస్తుత ఉత్పత్తికి 3 గిగావాట్ క్లీన్ ఎనర్జీని జోడించాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్ క్రమంగా పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా మారుతోంది. వచ్చే ఐదేళ్లలో కనీసం 5000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తిని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పర్యావరణపరంగా స్థిరమైన పద్ధతిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి యుటిలిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సోలార్ పార్కులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం యోచిస్తోంది.

**భారత దేశ నిబద్ధత:**

గ్లాస్గోలో జరిగిన కాప్ 26 సదస్సులో పేర్కొన్న ఐదు అంశాలను చేర్చి పారిస్ ఒప్పందం కింద దాని మెరుగైన జాతీయంగా నిర్ణయించిన విరాళాలు (ఎన్డిసి) లో వాతావరణ మార్పులను పరిష్కరించడంలో భారతదేశం యొక్క నిబద్ధత ప్రతిబింబిస్తుంది. ఆగస్టు 2022 లో యుఎన్ఎఫ్సిసిసి (యునైటెడ్ నేషన్స్ ఫ్రేమ్వర్క్ కన్వెన్షన్ ఆన్ క్లైమేట్ చేంజ్) కు సమర్పించిన నవీకరించబడిన ఎన్డిసిలో భాగంగా భారతదేశం తన ఉద్గారాల తీవ్రతను 2030 నాటికి (2005 స్థాయిలతో పోలిస్తే) 45% తగ్గించడానికి, 2030 నాటికి శిలాజేతర ఇంధన వనరుల నుండి సంచిత విద్యుత్ శక్తి సామర్థ్యాన్ని 50% సాధించడానికి 'లైఫ్' (పర్యావరణం కోసం జీవనశైలి) ద్వారా స్థిరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. 2022 నవంబరులో యుఎన్ఎఫ్సిసిసికి సమర్పించిన 'దీర్ఘకాలిక తక్కువ కార్బన్ డెవలప్మెంట్ స్ట్రాటజీ' మద్దతుతో 2070 నాటికి నికర సున్నా ఉద్గారాలను చేరుకోవాలనే భారతదేశ దీర్ఘకాలిక లక్ష్యానికి కూడా ఈ లక్ష్యాలు దోహదం చేస్తాయి.

**వాడకం తగ్గించుకోవాలి:**

విద్యుత్ వాడకాన్ని తగ్గించుకుంటే మనం పొదుపు చేసినట్లే. దీనికి గాను గృహాలలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకోవాలి. ఎల్ఇడి బల్బులను వాడాలి. ఫ్యాన్లను అవసరం లేనప్పుడు ఆపివేయాలి. ఎయిర్ కండిషన్ వాడకాన్ని తగ్గించాలి. వేడి నీరు కోసం సోలార్ హీటర్లను అమర్చుకోవాలి. ఇండ్లు, ఆఫీసులలో ఆధునిక వైరింగ్ చేయించుకోవాలి. వ్యవసాయంలో సోలార్ పంపులను వినియోగించాలి. ప్రతీ ఒక్కరూ విద్యుచ్ఛక్తిని ఆదా చేసినప్పుడు మాత్రమే భవిష్యత్ తరానికి వెలుగునిచ్చే వారవుతాం.

**జనక మోహన రావు దుంగ**
**యం.యస్సీ ( ఫిజిక్స్ )**
**8247045230**



# మనం ఆధ్యాత్మిక మార్గంలోనే ఉన్నామా?

దైవంతో మానవుడు ఏర్పరచుకొనే సంబంధం పలు విధాలుగా ఉంటుంది. గుడికి వెళ్ళి దండం పెట్టుకోవడం, కోరికలు కోరడం, ముడుపులు కట్టడం... ఇది మనకు సర్వసామాన్యంగా కనిపించే పద్ధతి. ఫలానా మేలు జరిగితే... ఫలానా విధంగా ముడుపు చెల్లిస్తానని వాగ్దానం చెయ్యడం మరొక పద్ధతి. ఏదో ఒక పుస్తకాన్ని పారాయణ గ్రంథంగా పెట్టుకొని, రోజూ దాన్ని చదువుతూ ఉండడం ఇంకొక పద్ధతి. ఇక వైదిక మార్గంలో పెరిగినవారు ఉపాసనలు, దేవతార్చన పేరిట ఒక పద్ధతిలో దేవుణ్ణి ప్రార్థిస్తూ ఉంటారు. మరి కొందరు "మేము ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నాం" అంటారు. పూజల్లాంటివి ఏవీ చేయకపోయినా... కొన్ని వేదాంత సంబంధమైన, సాధనకి సంబంధించిన పుస్తకాలు చదువుతారు. మనం ఆలయాల్లో చూసే అర్చకులు తదితరులు అనేక పూజలు చేస్తూ ఉంటారు. అలాగే యజ్ఞ యాగాదుల్ని చేయించేవాళ్ళు ఉంటారు. 'వారందరూ ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నట్టేనా?' అనే ప్రశ్న ఒక్కొక్కసారి కలుగుతుంది. కాబట్టి 'ఆధ్యాత్మికం' ంటే ఏమిటనే విషయంలో స్పష్టత ఉండాలి.%'ఆధ్యాత్మం' అనే పదానికి 'ఆత్మను గురించి' అని అర్థం. 'ఆత్మ' అంటే 'నేను' అని అర్థం. 'నేను' అనేది అందరికీ తెలిసిన విషయమే కదా! అని మనం అనుకుంటాం. 'నేను' అంటే ఫలానా జాతికి, ఫలానా దేశానికి చెందిన వ్యక్తి... పురుషుడు, స్త్రీ, చదువుకున్నవాడు, చదువు లేనివాడు అనే భావన (ఐడెంటిటీ) మనకు ఉంటుంది. కానీ ఈ సందర్భంలో ఆధ్యాత్మికం అంటే తనను తాను పరిశీలించుకోవడం. 'ఈ సృష్టిలో నా స్థానం ఏమిటి?, ఇంద్రియాలకు అందని శక్తి ఏదైనా ఉంటే దానితో నాకు సంబంధం ఏమిటి?' అని ఆలోచించడం. తనలోనే ఉన్న కోరికలు, ద్వేషాలు, ఈర్ష్యలు మొదలైన వాటిని పరిశీలించుకోవడం. తన స్వభావాన్ని పరిశీలించుకోవడం. కేవలం పరిశీలించడమే కాదు... తనలో ఉన్న చెడు (నెగెటివ్) స్వభావాలను తగ్గించుకోవడానికి అభ్యాసం చేయడం. దీనినే 'ఒక వ్యక్తి తన మనసులోని మాలిన్యాన్ని తొలగించుకోవడం' అని వేదాంతులు సులువైన భాషలో చెబుతూ ఉంటారు. మనసులో ఉన్న కోరికలను, ద్వేషాలను తొలగించుకోవడం చాలా కష్టమైన విషయం. విద్వాంసులు, వేదాలు–శాస్త్రాలు చదివిన మహర్షులే బోల్తాపడిన కథలు మం చదివాం. భగవద్గీతలో చెప్పినదంతా మనసును నిగ్రహించుకోవడం గురించే.. మన శరీరం మొత్తాన్ని ఒక రథంతో పోలిస్తే... మన ఇంద్రియాలు అయిదు గుర్రాల లాంటివి. మనసు కళ్ళెం లాంటిది. మనసుని కూడా నియంత్రించేది బుద్ధి. బుద్ధి అంటే.. ఏది మంచి, ఏది చెడు అని ఆలోచించే శక్తి. ఈ ఉపమానం (పోలిక) 'కఠోపనిషత్తు'లో కనిపిస్తుంది. అందమైన వస్తువు కనిపిస్తే... దాని వెంట పరిగెత్తమంటుంది కన్ను. ఒక సుఖ స్పర్శను అనుభవిస్తే... అదే కావాలని కోరుతుంది శరీరం. అలాగే మిగతా ఇంద్రియాలు కూడా. "మనం బలవంతంగా చేతులను, కాళ్ళను, నోటిని అదుపులో పెట్టగలం. క్రమక్రమంగా మనసు అదుపులోకి వస్తుంది" అని భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఒక ఫార్ములా చెప్పాడు. ఇదే పద్ధతిని పతంజలి యోగ సూత్రాల్లో, బుద్ధుని బోధల్లో, జైనమతంలో మనం చూడగలం. మనిషి ఏ పని చేస్తున్నా దాన్ని నిబద్ధతతో, న్యాయబద్ధంగా చేయడం వల్ల మనసులోని చెడు సంస్కారాలు తగ్గుతాయని కర్మయోగం చెబుతోంది. దానితోపాటు పైన చెప్పిన అభ్యాసాన్ని చేస్తూ ఉండాలి. భగవద్గీత, ఉపనిషత్తులు తదితరాలను సరైన గురువుల ద్వారా నేర్చుకోవాలి. మనసును శుభ్రంగా ఉంచుకోవడం, విషయాల గురించి తెలుసుకోవడం అనేవి ఇతర అంశాలు. ఈ రెండూ ఒక పక్షికి రెండు రెక్కలలాంటివని ఉపమానం చెప్పారు పెద్దలు. ఒక పక్షి ఎగిరి చెట్టు కొమ్మల మీద కూర్చోవాలంటే రెండు రెక్కలు ఎంత అవసరమో... ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వ్యక్తి మోక్షం అనే భవనాన్ని ఎక్కి కూర్చోవాలంటే ఈ రెండూ అవసరం. ఇలా ఆలోచించినప్పుడు... పూజలు, వ్రతాలు చేయడమే చాలా సులభమని మనం గ్రహించగలం. ఇవి శరీరంతో చేసే పనులు. పట్టుపంచలు కట్టుకని, పురోహితుడు 'మమ... అనుకోండి' అన్నప్పుడు 'మమ ' అనుకుంటే సరిపోతుంది. కానీ ఆధ్యాత్మికం అంటే మనసుతో చేయాల్సిన పని. మనసును ఎల్లప్పుడూ గమనిస్తూ... దానిలోని మాలిన్యాన్ని తొలగించుకోవడం చాలా కష్టమైన పని. పూజలు, వ్రతాలు, యాగాలను చేయడం లేదా చేయించడం లాంటి పనుల వల్ల మనలో అహంకారం పెరిగే అవకాశం ఉంది. 'నేను ఎంతో గొప్ప ధార్మికుణ్ణి' అనే భావన కలుగవచ్చు. అలాగే ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వ్యక్తికి కూడా... 'నేను పూజలు చేసే వ్యక్తికన్నా గొప్పవాణ్ణి' అనే అహంకారం కలిగే అవకాశం ఉంది. ఈ రెండిటి గురించి జాగ్రత్త పడాలంటే... రెండిటినీ ఆచరించడం మంచిదని పెద్దలు చెప్పారు. కేవలం ఆధ్యాత్మిక మార్గంలో ఉన్న వ్యక్తి తన పిల్లలకు కూడా ఆదర్శప్రాయంగా ఉండలేడు. తన తండ్రి ఏదీ ఆచరించడం లేదని పిల్లలు కూడా అన్ని నియమాలను వదిలేసే అవకాశం ఉంది. అందుకే చేయాల్సిన పనులు చేస్తూనే ఉండాలని శ్రీకృష్ణుడు చెప్పాడు. "ఏ పనీ కర్తవ్య బుద్ధితో చేయాల్సిన అవసరం నాకు లేకపోయినా... ఇతరులకు ఆదర్శంగా ఉండడానికి చేస్తూనే ఉన్నాను" అన్నాడు. ఇది మనం గమనించాల్సిన విషయం. తను చేసే ఆధ్యాత్మిక సాధనకు దేవుణ్ణి సాక్షిగా పెట్టుకోవడం సాధకుడికి అవసరం. 'మనసును శుభ్రపరచుకోవడానికి... భక్తి అన్నిటికన్నా గొప్ప సాధనం అనేది' అన్ని సంప్రదాయాలు చెప్పే విషయం. దీనివల్ల సాధకుడు అహంకారంలో పడకుండా ఉండగలడు. అతని ప్రవర్తన కూడా ఇతరులకు ఆదర్శప్రాయంగా ఉంటుంది. భక్తిలేని ఆధ్యాత్మిక సాధన చెడుదారిన పడవచ్చు. ఆచారాల్ని మాత్రమే పాటించడం ఆధ్యాత్మికత కాదు. కేవలం భక్తి కూడా అసంపూర్ణమే.



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 హైదరాబాద్ శనివారం 14 । డిసెంబర్ । 2024

## స్నానంతో అదృష్టం!



స్నానం చేసే నీటిలో కొన్ని మూలికలు, దినుసులు కలిపితే అందం, ఆరోగ్యంతోపాటు అదృష్టం కూడా కలిసి వస్తుందని జ్యోతిషం చెబుతోంది. వాటి గురించి తెలుసుకుందాం.

వేపాకు...వేపాకులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. అందుకే దీన్ని ఆయుర్వేద మందుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఇందులో యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక బకెట్ గోరువెచ్చని నీటిలో గుప్పెడు వేపాకులను వేసి అయిదు నిమిషాల తరవాత స్నానం చేస్తే శరీరంలోని ప్రతికూల శక్తి అంతా బయటికి వెళుతుంది. సానుకూల దృక్పథం పెరుగుతుంది. మంచి ఆలోచనలు వస్తాయి.

గంధం,,స్నానం చేసే నీటిలో గంధం చెక్క లేదా పొడి వేసుకుంటే కీర్తిప్రతిష్ఠలు, సంపద పెరుగుతాయనీ, అదృష్టం కలిసి వస్తుందనీ, చేపట్టిన ప్రతిపనిలో విజయం దక్కుతుందనీ జ్యోతిషం చెబుతోంది. అంతేకాదు... శరీరానికి, మెదడుకి చల్లదనాన్ని, విశ్రాంతిని అందిస్తుంది. గంధం సువాసన ఎంతటి ఒత్తిడినైనా తగ్గిస్తుంది. కష్టాలను దాటుకుని ముందుకు సాగే ధైర్యాన్ని ఇస్తుంది.

పసుపు..ఆయుర్వేదం ప్రకారం పసుపు ఆరోగ్య ప్రదాయిని. శుభాలకు సంకేతం. ఇది మంచి యాంటీ బ్యాక్టీరియల్ ఔషధం. ఒక బకెట్ నీటిలో చెంచా పసుపు కలుపుకొని స్నానం చేస్తే శరీరం మీద ఉన్న వ్యాధికారక క్రిములన్నీ నశిస్తాయి. పసుపుకి ఉన్న ప్రత్యేకమైన సువాసన మెదడుని ఉత్తేజితం చేస్తుంది. నూతనోత్సాహాన్ని ఇస్తుంది. చర్మానికి మంచి ఛాయతోపాటు కాంతిని అందిస్తుంది.

## సిగలో ఫ్యాషన్ పువ్వు..

ముడిలో మల్లెలు ముడవడం, జడలో గులాబీలు తురమడం అందానికి పందిరేసే సంగతులే అయినా, ఈ రోజుల్లో పువ్వులు అవుటాఫ్ ఫ్యాషన్ అలమరాలో చేరిపోయాయి. అలా అని ఇంతి మనసు పూబంతుల మీద నుంచి సొంతం దూరమైపోయిందనీ చెప్పలేము. ఆ అందాన్ని ఎలాగోలా తన అలంకారంలో అమరిస్తే బాగుంటుందనే ఆలోచన సాగుతూనే ఉంటుంది. అందుకే, ఇటు ఫ్యాషన్ మెరిసేలా, అటు విరుల సొగసు విరిసేలా 'ఫ్లవర్ క్లా క్లిప్'లు మార్కెట్లోకి వస్తున్నాయి.

జుట్టు విరబోసుకోవడం ఇప్పుడు ఫ్యాషన్. కాలేజీకో, ఆఫీసుకో వెళ్లేప్పుడు మాత్రం గాలితో పాటు గోల చేసే జుట్టును గారాబంగా కట్టేయడానికి క్లా క్లిప్పులు లేదా క్లచ్‌లకు పనిచెబుతారు అమ్మాయిలు. దానిని దిగ్విజయంగా పూర్తి చేసి ఆడపిల్లల అభిమానాన్ని చూరగొన్నాయి కాబట్టే, వీటికి గర్ల్ సర్కిల్‌లో యమా క్రేజ్. మన్మథుడు సినిమాలో హీరోయిన్ క్లిప్పును తీసి ఫైలుకు పెట్టినట్టు, వీళ్లు కూడా వీలుని బట్టి వీటిని వాడేస్తుంటారు. అందుకే ఎన్నెన్నో వర్ణాలతో, ఇంకెన్నో అందాలతో ఇవి ముస్తాబయి వస్తున్నాయి. వీటికీ ఆడపిల్లలకూ ఉన్న అనుబంధాన్ని చూసి పువ్వుల సోకునూ రంగరించి ఆమెకు సింగారానికి సిద్ధం చేశారు డిజైనర్లు.

నచ్చిన పువ్వు..ఒకరికి గులాబీ పువ్వు ఇష్టం. మరొకరికి మల్లెలంటే ప్రాణం. ఇంకొకరు చామంతుల అందాన్ని ఆరాధిస్తారు. తులిప్, బ్లూ బెల్స్‌లాంటి ప్రత్యేకమైన పువ్వులు నచ్చేవారు కొందరుంటారు. ఇలా ఎవరి అభిరుచిని బట్టి వారు ఎంచుకునేలా అచ్చం నిజమైన పువ్వులను తలలో పెట్టుకున్నట్టు కనిపించేలా ఈ ఫ్లవర్ క్లా క్లిప్పులు రూపొందుతున్నాయి. రంగు రంగుల పూల అందాన్ని జడకు అద్దుతూనే ఫ్యాషన్ లుక్‌ని తీసుకురావడం వీటి ప్రత్యేకత.ప్లాస్టిక్‌తో చేసిన వాటితోపాటు, మెటల్ మీద ఎనామిల్ రంగులు వచ్చి, రాళ్లు, పూసలు పొదిగినవి కూడా ఈ తరహాలో తయారు అవుతున్నాయి. విరబోసిన జుట్టులో చిన్నపాయ తీసి పెట్టుకునేందుకు, బన్, హాఫ్ బన్ మోడళ్లకూ, ట్రెండీ హెయిర్ ట్విస్టెల్స్‌కు ఇవి చక్కగా నప్పుతాయి. సౌకర్యం విషయంలో ఎలాంటి రాజీ లేకుండా రోజువారీ వాడే వాటిలాగే వీటినీ పెట్టుకోవచ్చు. ఎంచక్కా పువ్వులు అలంకరించుకున్నట్టు అందంగానూ కనిపించొచ్చు. ప్రత్యేకంగా అలంకరించుకోకుం డానే స్పెషల్‌గా కనిపించాలంటే పూల క్లిప్పులు మంచి ఎంపికేమంటారు?



## ఊహాలకు అందని రూపాలు

టీ కప్పులు, మగ్‌లను అందమైన కళారూపాలుగా మార్చుతూ, ఫంక్షనల్ ఆర్టిస్ట్‌గా రాణిస్తూ, మార్కెటింగ్ చేస్తూ, ఆర్ట్‌ప్రెన్యూర్‌గా మారింది శ్రీనియా చౌదరి. ఈ కళారూపం అంతగా సక్సెస్ కాదన్న వారి నోళ్లను మూయిస్తూ, ఛాలెంజ్‌గా తీసుకొని మరీ ఈ కళలో రాణిస్తోంది. ఢిల్లీలో సొంతంగా స్టూడియో ఏర్పాటు చేసుకోవడంతో పాటు తన కళారూపాలను వివిధ దేశాలకు ఎక్స్‌పోర్ట్ చేస్తోంది. ఎవరి ఊహకూ అందని కళారూపాలు శ్రీనియా చేతుల్లో రూపుదిద్దుకుంటాయి. పదేళ్లుగా సిరామిక్ మెటీరియల్‌తో మగ్‌లను తయారుచేస్తూ, వాటినే అందమైన కళాఖండాలుగా తీర్చిదిద్దుతోంది. యూరప్‌లోని లాట్వియాలో సిరామిక్స్ బియన్నాలే, మార్క్ రోత్కో మ్యూజియంలలోనూ తన కళారూపాలు స్థానాన్ని పొందాయంటే శ్రీనియా కృషి, పట్టుదల ఎంత బలమైనవో ఇట్టే తెలిసిపోతాయి.

**సాధనమున సమకూరిన కళ**

స్వతహాగా చిత్రకారిణి అయిన శ్రీనియా ఈ కళలో రాణించడానికి మట్టిపైనే చిత్రాలు వేసేది. ఆ తర్వాత మట్టితో కళారూపాలు తయారుచేసి వాటిపైనే చిత్రీకరించేది. తన ప్రతి చిత్రంలోనూ సమాజం గురించిన ఆలోచనలు ప్రతిబింబిస్తాయి. 'సెరామిక్స్‌తో రకరకాల కళాత్మక రూపాలను తయారుచేయడం అనేది శతాబ్దాలుగా ఉంది. కానీ, నేను ప్రత్యేకంగా ఎంచుకున్న మగ్గులతో డిజైన్లు, మగ్గులపై పెయింటింగ్.. ప్రజల్లో మంచి డిమాండ్ ఉంది. దీనిని అనుసరించే నేను నా దైన సృజనను జోడించాను. అభ్యాసనకు మట్టితోనే కళారూపాలను తీర్చడంలో కొన్నాళ్లు నిమగ్నమయ్యాను. ఎంతోమందిని అవి ఆకట్టుకున్నాయి. వీటికున్న డిమాండ్‌ను బట్టి ఆర్ట్‌ప్రెన్యూర్‌గా మారాలనుకున్నాను.

**నెలల సమయం..** కోవిడ్ టైమ్‌లోనూ నా ఆలోచనా విధానాన్ని నలుగురితో పంచుకోవడానికి, శిక్షణ ఇవ్వడానికి వెబ్‌షాప్‌ను ప్రారంభించాను. కొన్ని వారాల పాటు వెబ్‌షాప్‌ను నిర్వహించాను. వ్యూవర్స్‌లో మంచి ఆసక్తి కనపడింది. కానీ, నిత్యసాధనతోనే ఈ కళలో రాణించగలరు. ఏ కాలమైనా సరే యంత్రంతో తయారుచేసిన వస్తువుకన్నా, పూర్తిగా చేతితో తయారుచేసిన వస్తువు ఖరీదు ఎక్కువ. అందుకే, సిరామిక్‌తో మగ్ తయారీ నుంచి వాటి రూపాల్లో మార్పులతో పాటు.. ఒక కళాఖండంగా తయారుచేయడానికి చాలా సమయం పడుతుంది. ముందుగా నేను అనుకున్న కళారూపం స్కెచ్ వేసుకుంటాను. అది సంతృప్తిగా అనిపించాక దానిని వాస్తవ రూపానికి తీసుకు రావడానికి నెలల సమయం పడుతుంది. ఒక్కో సమయంలో అయితే ఒక చిన్న పీస్‌ను మాత్రమే తయారు చేస్తుంటాను. ఒకదానితో మరోటి అస్సలు పోలికే ఉండదు. దేనికదే ప్రత్యేకం. కానీ, అన్ని కళారూపాలకు మంచి డిమాండ్ ఉంది. ఆన్‌లైన్ వేదిక ద్వారా నా కళారూపాలను నేనే మార్కెటింగ్ చేస్తుంటాను. విదేశీయులు కూడా ఈ ఫంక్షనల్ ఆర్ట్‌ను బాగా ఇష్టపడుతున్నారు. వ్యాపారిగా మారినప్పటికీ ప్రతీ కళారూపాన్ని నేనే స్వయంగా సృష్టిస్తాను. ఎవరి సాయమూ తీసుకోను. అచ్చులు పోయడం అనేది నా ఆలోచనకు పూర్తి విరుద్ధం. అందుకే ప్రతీ కళాఖండం విభిన్నంగా ఉంటుంది' అని వివరిస్తారు శ్రీనియా.





## వైఫల్యాన్ని గెలిచి... ప్రేరణగా నిలిచి...



పర్వతారోహకురాలు, పారాగ్లైడింగ్ పైలెట్, పర్యాటకురాలు, అన్వేషకురాలు... సురభీ ఛవ్డా గురించి ఇలాంటి విశేషాలు ఎన్నైనా చెప్పుకోవచ్చు. అనుకున్న లక్ష్యం నెరవేరకపోయినా...కొత్తదారుల్లో నడిచి విజయం సాధించారు.మోటివేషనల్ స్పీకర్‌గానూ తనదైన ముద్రవేస్తున్న సురభి తన గురించి ఏం **చెబుతున్నారంటే...**

"మాది గుజరాత్‌లోని జునాగఢ్. మా రాష్ట్రంలోనే అత్యంత ఎత్తైన గిర్నార్ పర్వతం ఉంది. దాన్ని చూస్తూ పెరిగిన నాకు పర్వతారోహణ మీద ఆసక్తి చిన్న వయసులోనే మొదలైంది. మా నాన్నతో అడవుల్లోకి, పర్వతాలపైకి వెళ్ళేదాన్ని. వాటి గురించి ఆయన ఎన్నో విషయాలు చెప్పేవారు. ప్రకృతి సౌందర్యంతో మమేకం ఎలా అవ్వాలో ఆయన నుంచే నేర్చుకున్నాను. మౌంట్ అబూలోని ఒక మౌంటెనీరింగ్ ఇనిస్టిట్యూట్‌లో చేరిన తరువాత... పర్వతారోహణ మీద నా ఆసక్తి మరింత పెరిగింది. బేసిక్ రాక్ క్లైంబింగ్ కోర్సు ద్వారా, పద్నాలుగేళ్ళ వయసులో నా పర్వతారోహణ ప్రయాణం మొదలయింది. దానిలోని సాంకేతికమైన అంశాలన్నిటినీ అక్కడ తెలుసుకున్నాను. ఆ తరువాత అడ్వాన్స్ కోర్స్ చేశాను. రాక్ క్లైంబింగ్ ఇనస్ట్రక్టర్ హోదా సాధించాను.

దురదృష్టం వెంటాడింది... సాధారణ పర్వతాలకూ, మంచు పర్వతాలకూ అధిరోహణ విషయంలో చాలా వ్యత్యాసం ఉంటుంది. మంచులో మన ముందు ఏముందనేది తెలీ దు. ప్రతి అడుగు ఆచితూచి వెయ్యాలి. ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రాణాపాయం తప్పదు. వాతావరణం కూడా కఠినంగా ఉంటుంది. వాటన్నిటినీ తట్టుకుంటూనే... హిమాలయాల్లోని అనేక శిఖరాగ్రాల్ని అధిరోహించాను. ఆ తరువాత నా జీవిత ధ్యేయమైన ఎవరెస్ట్ అధిరోహణకు 2014లో సిద్ధమయ్యాను. సవాలుతో కూడుకున్న ఆ ప్రయాణం కోసం ఎంతో కష్టపడ్డాను. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాను. కానీ దురదృష్టం నన్ను వెంటాడింది. బాల్యం నుంచి నాకు ఉన్న ఒక సమస్యే దానికి కారణం. చిన్నప్పటి నుంచీ నా కళ్ళు బలహీనంగా ఉండేవి. దానివల్ల ఎవరెస్ట్ ఎక్కుతున్నప్పుడు... స్నో బ్లయిండ్‌నెసకు గురయ్యాను.దాంతో రెండు, మూడు రోజుల పాటు క్యాంపుల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఇది భావోద్వేగపరంగా నామీద ప్రభావం చూపించింది. శారీరకంగానూ బలహీనమైపోయాను. 7,400 మీటర్ల ఎత్తువరకూ చేరుకున్నాక... వెనక్కి తిరిగి పోవాలనే క్లిష్టమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సి వచ్చింది. అది నన్ను ఎంతో నిరాశకు గురిచేసింది. నా కలలన్నీ కుప్పకూలిపోయి నట్టనిపించింది. దేనికోసమైతే అన్ని ప్రయత్నాలు చేశానో... అది నెరవేరలేదనే ఆవేదన వెంటాడింది. ఆ బాధ నుంచి బయటపడడానికి పారాగ్లైడింగ్ వైపు దృష్టి మళ్ళించాను. హిమాచల్‌ప్రదేశ్‌లోని బిర్‌కు వెళ్ళి శిక్షణ తీసుకున్నాను. 2017 నుంచి 'భారత పారాగ్లైడింగ్ సంఘం'లో సభ్యురాలుగా ఉన్నాను. దేశంలోని అనేక ప్రాంతాల్లో పారాగ్లైడింగ్ చెయ్యడమే కాదు... చాలామందికి శిక్షణ ఇస్తున్నాను. అగ్రశ్రేణి పారాగ్లైడర్స్‌లో ఒకరుగా గుర్తింపు పొందాను.

వివిధ ప్రదేశాల్లో పర్యటించడం అంటే నాకెంతో ఇష్టం. అలాగే ట్రెక్కింగ్ కోసం కొత్త కొత్త ప్రదేశాలను అన్వేషిస్తూ ఉంటాను. ఔత్సాహిక పర్వతారోహకుల కోసం టూర్స్ కూడా నిర్వహిస్తున్నాను. అయితే ఇంకా నాలో ఏదో వెలితి మాత్రం కొనసాగుతూ వచ్చింది. మనం జీవితంలో ఎన్నో లక్ష్యాలను నిర్దేశించుకుంటాం. వాటిని సాధించడానికి ఎంతో కష్టపడతాం. కానీ ప్రతిసారీ అనుకున్నది నెరవేరకపోవచ్చు. దానివల్ల తీవ్రమైన నైరాశ్యం కలుగుతుంది. ఈ సమస్యను నేనూ ఎదుర్కొన్నాను. వేరే యాక్టివిటీసలో నిమగ్నం కావడం ద్వారా దాని నుంచి బయటపడ్డాను. ఇలాంటి పరిస్థితులు ఎందరికో ఎదురవుతూ ఉంటాయి. వారికి ధైర్యం చెప్పి, జీవితాన్ని కొత్తగా ప్రారంభించేందుకు ప్రేరణ కలిగిస్తే బాగుంటుందని పించింది. అందుకే 'మోటివేషనల్ స్పీకర్'గా మారాను. ఇది నాకు ఎంతో సంతృప్తినిస్తోంది. వివిధ సంస్థలు, పాఠశాలలు, స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్స్ నన్ను ఆహ్వానిస్తున్నాయి. పారాగ్లైడింగ్‌లో, మౌంటెనీరింగ్‌లో శిక్షణ, టూర్స్ నిర్వహణతో బిజీగా ఉన్నా... జీవితం పట్ల అస్పష్టత, ఆందోళన ఉన్నవారిలో స్ఫూర్తి నింపాలనే ఉత్సాహం ఎప్పుడూ ఉంటుంది.

క్రిస్మస్ సంబురాల్లో అలంకరణదే అగ్రస్థానం. తగ్గేదేలే అన్నట్టు ఉంటుంది అమ్మాయిల ముస్తాబు. అందులోనూ చేతిగోళ్ల సింగారింపులో రకరకాల థీమ్స్ వస్తున్నాయి. స్టార్స్, కేక్స్, క్యాండిల్స్, బెల్స్, క్రిస్మస్ తాత.. ఇలా అనేక బొమ్మలు గోటి మీదికి ఎక్కుతున్నాయి. వీటికి త్రీడీ ఎఫెక్ట్ కూడా ఇస్తున్నారు.

## హ్యాపీ.. మానిక్యూర్!



## కిడ్నీలో రాళ్లకు హెూమియో చికిత్స



మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం ఈ మధ్య కాలంలో చాలా మందిలో కనిపిస్తున్న సమస్య. ఒక సర్వే ప్రకారం భారత్‌లోని పురుషుల్లో 10.6 శాతం, స్త్రీలలో 7.1 శాతం ఈ సమస్యతో బాధపడుతున్నారని తేలింది. మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, స్థూలకాయం వంటివి దీనికి ప్రధాన కారణాలు. మన శరీరం ఒక భారీ కర్మాగారం లాంటివి. ఇందులో నిరంతరం రకరకాల జీవక్రియలు జరుగుతుంటాయి. వీటిలో మూడు విసర్జక అవయవాలు కీలక పాత్ర పోషిస్తాయి. అవి మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, చర్మం. వీటిల్లో 90 శాతం మలినాలను విసర్జించేది మూత్రపిండాలే. కిడ్నీలు రక్తంలోని విష పదార్థాలను, అదనపు నీటిని క్రమంగా తొలగిస్తుంటాయి. మన మూత్రపిండాలు రోజుకు 200 లీటర్ల రక్తాన్ని వడపోస్తాయి. నేటి ఆధునిక జీవన శైలిలో చాలామంది సరిపడా నీళ్లు కూడా తాగలేకపోతున్నారు. ఫలితంగా మూత్రపిండాల్లో రాళ్ల సమస్య పెరుగుతోంది. చాలా సందర్భాల్లో ఈ రాళ్లు చిన్నవిగా ఉండి, మూత్రంతో విసర్జింపబడతాయి. కొన్నిసార్లు రాళ్ల పరిమాణం పెద్దవిగా ఉండి, మూత్ర నాళాల్లో చిక్కుకుని తీవ్రమైన నొప్పి కలిగిస్తాయి.

కారణాలు

అధిక బరువు, ద్రవపదార్థాలు సరిపడా తీసుకోకపోవడం

మూత్రావయవాల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్

జన్యుపరమైన ఇన్‌ఫెకనుల్ల

ఎక్కువగా వేడి వాతావరణంలో ఉండటం

వంశపారంపర్యం

కొన్ని రకాల మందుల వాడకం

లక్షణాలుజి

పొత్తి కడుపులో తీవ్రమైన నొప్పి

నీరసం, వికారం, తీవ్రమైన జ్వరం

మూత్రంలో రక్తం పడటం (దీన్ని హిమచ్యూరియా అంటారు)

మూత్రంలో మంట, చీము రావడం

**జాగ్రత్తలు**

నీటిని ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 4 లీటర్ల ద్రవ పదార్థాలు తీసుకోవాలి.

కిడ్నీలో ఆక్సలేట్ రాళ్లు ఉంటే, ఆక్సలేట్ ఉండే పదార్థం, అంటే చాక్‌లెట్, పాలకూర, సోయా, ఎండు చిక్కుడు వంటివి తీసుకోకూడదు.

కాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. కాబట్టి అవి శరీరానికి అందేలా ఆహార నియమాలు పాటించాలి.

కూల్‌డ్రింక్‌లను అసలు ముట్టుకోకూడదు

**నిర్ధారణ పరీక్షలు**

కిడ్నీ ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కాన్, కిడ్నీ పరీక్ష రక్త పరీక్ష, మూత్ర పరీక్ష

**హెూమియో చికిత్స**

హెూమియోపతిలో శారీరక, మానసిక లక్షణాలను పరిగణనలోకి తీసుకుని ఎలాంటి సర్జరీ అవసరం లేకుండానే కిడ్నీలో రాళ్లు తొలగించవచ్చు. రాళ్ల పరిమాణం, అవి ఏ వైపు ఏర్పడ్డాయో వంటి వివరాల ఆధారంగా మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగాఆ బెరిబెరి వల్గరీస్, సరసపరిల్ల, కలెబారియకార్బ్, పెరిర బ్రావ, కొలొసింత్ మందులను డాక్టర్ పర్యవేక్షణలో వాడాలి.

## హస్తకళాభరణం!

బంగారపు హంగులు లేవు. వెండికే సొంతమైన ధగధగల్లేవు. ముత్యాల మెరుపుల్లేవు. రత్నాల రాచ మర్యాదలూ లేవు. అయితేనేం, ఆ నగల వగలు చూడాల్సిందే. ధర తక్కువ. వైవిధ్యం ఎక్కువ. కళాత్మకతా అధికమే. ఏ చీర కట్టుకుంటే ఆ వన్నె హారం ధరించవచ్చు. అదే రంగు ఇయర్ రింగ్స్ సింగారించుకోవచ్చు. అంతేనా, ఎకోఫ్రెండ్లీ కూడా.



బంకమన్ను, గుడ్డ పేలికలు, పూసలు, దారాలు, సహజమైన రంగులు.. ఇవే ముడి సరుకు. హ్యాండ్ మేడ్ హారాలే కాదు.. జుంకాలు, ముక్కుపుడకలు, గాజులు కూడా లభిస్తాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
6 | హైదరాబాద్
శనివారం
14 ၊ డిసెంబర్ ၊ 2024



## భారీ నష్టాల్లో స్టాక్ మార్కెట్.. సూచీల పతనానికి కారణమిదే..

**న్యూఢిల్లీ-నవభూమి:** స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. పలు కారణాల వల్ల మార్కెట్లు నష్టాల బాటలో నడుస్తున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ ఉదయం నుంచి నష్టాల్లోనే ట్రెండ్ అవుతున్నాయి. పొద్దున 9.46 గంటల సమయానికి నిఫ్టీ 161 పాయింట్లు నష్టపోయి 24,382కు చేరింది. సెన్సెక్స్ అయితే ఏకంగా 581 పాయింట్లు దిగజారి 80 వేల 688 దగ్గర ట్రేడ్ అవుతోంది. అమెరికా స్టాక్ మార్కెట్ల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. యూఎస్ డాలర్ ఇండెక్స్ 106.9 పాయింట్ల వద్దకు చేరుకుంది. అమెరికాలో క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 73.5 డాలర్లుగా ఉంది. అక్కడి పదేళ్ల బాండ్ ఈల్డ్‌లు 4.32 శాతానికి చేరుకున్నాయి. యూఎస్ మార్కెట్లు గడిచిన సెషన్‌లో నష్టాల్లో ముగిశాయి. ఎస్ అండ్ పీ 0.54 శాతం, నాస్‌డాక్ 0.66 శాతం దిగజారాయి. కాగా, దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలడానికి పలు కారణాలు చెబుతున్నారు బిజినెస్ అనలిస్టులు. గత వారం రోజుల నుంచి మార్కెట్లు స్తబ్దుగా ఉన్నాయని అంటున్నారు. మూమెంటమ్ రాకపోవడంతో నష్టాలు తప్పలేదని చెబుతున్నారు. ఒకవైపు డాలర్ వాల్యూ పెరగడం, మరోవైపు రూపాయి విలువ బలహీనపడటం, రూ.85 వరకు వెళ్లిపోయే అవకాశం ఉండటం కారణాలని చెబుతున్నారు. జీడీపీ తగ్గడం, ఆర్బీఐ వడ్డీ రేట్లను తగ్గించకపోవడం కూడా మార్కెట్ మీద ప్రభావం చూపిందని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.






## ఈక్విటీల్లో దోబూచులాట.. తొలుత నష్టాలు.. ముగింపులో లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లలో శుక్రవారం ఇన్వెస్టర్లు, స్టాక్స్ మధ్య దోబూచులాట కొనసాగింది. శుక్రవారం ఉదయం ప్రారంభంలో నష్టాలతో మొదలైన స్టాక్స్ ట్రేడింగ్.. సాయంత్రం ట్రేడింగ్ ముగిసే సమయానికి లాభాలతో స్థిర పడింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్-30 843.15 పాయింట్ల లబ్ధితో 82,133.12 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 219.60 పాయింట్ల లాభంతో 24,768.30 పాయింట్ల వద్ద ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఇంట్రాడే ట్రేడింగ్‌లో 81 వేల దిగువకు పడిపోయి 80,712.63 పాయింట్ల కనిష్ట స్థాయికి చేరింది. మరోవైపు ఎన్ఎస్ఈ నిఫ్టీ 24,382.40 పాయింట్ల కనిష్ట స్థాయికి పతనమైంది. నిఫ్టీ బ్యాంక్ 375 పాయింట్లు నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంకు, మెటల్, ఫైనాన్సియల్, ప్రైవేట్ బ్యాంక్, ఆటో స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. నిఫ్టీలో భారతీ ఎయిర్ టెల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐటీసీ షేర్లు లాభాలతో ముగిశాయి. శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ తదితర స్టాక్స్ అమ్మకాల ఒత్తిడితో నష్టాలతో స్థిర పడ్డాయి. బీఎస్ఈ స్మాల్ క్యాప్, బీఎస్ఈ మిడ్ క్యాప్ ఫ్లాట్‌గా ముగిశాయి. ఆటో, బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ, టెలికం ఇండెక్స్‌లు లాభ పడ్డాయి. మెటల్, మీడియా ఇండెక్స్‌లు 0.5 శాతం వరకూ నష్టపోయాయి.

## ఆర్బీఐ కార్యాలయానికి బాంబు బెదిరింపులు.. రష్యన్ భాషలో మెయిల్




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో బాంబు బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. ఇవాళ ఉదయం ఢిల్లీలోని దాదాపు 16 పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు కూడా ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ముంబైలోని ఆర్బీఐ కార్యాలయాన్ని పేలుడు పదార్థాలతో పేల్చేస్తామంటూ శుక్రవారం ఓ మెయిల్ వచ్చింది. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధికారిక ఈమెయిల్ ఐడీకి రష్యన్ భాషలో బెదిరింపులు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. అప్రమత్తమైన ముంబై పోలీసులు ఆర్బీఐ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఈ మేరకు ఘటనపై పలు సెక్షన్ల కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## టాటా కమర్షియల్ వాహనాలు ప్రియం

**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టాటా మోటర్స్ కూడా తన కమర్షియల్ వాహన ధరలను 2 శాతం వరకు




పెంచబోతున్నట్లు ప్రకటించింది. జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల ట్రక్కులు, బస్సుల ధరలను సవరిస్తున్నట్లు తెలిపింది. ఉత్పత్తి వ్యయం పెరగడం వల్లనే వీటి ధరలు పెంచాల్సి వస్తున్నదని పేర్కొంది. ఆయా మాడళ్లు బట్టి బస్సులు, ట్రక్కులు మరింత ప్రియంకానున్నాయని వెల్లడించింది.

## భూమిని ఢీకొట్టబోతున్న ఆస్టరాయిడ్?

**న్యూఢిల్లీ-నవభూమి:** అంతరిక్షంలో తిరుగుతున్న ఒక భారీ ఆస్టరాయిడ్ భూమిని ఢీకొట్టే అవకాశం ఉందని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఇస్రో' శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆ ఆస్టరాయిడ్ ఢీకొంటే దారుణమైన ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆ ఆస్టరాయిడ్ పై ఇస్రో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు వివరాలను ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ తాజాగా వెల్లడించారు.

**మరో ఐదేళ్లలో ఢీకొనే చాన్స్.** అంతరిక్షంలో తిరుగుతున్న ఆస్టరాయిడ్ అపోఫిస్ భవిష్యత్తులో భూమికి అత్యంత సమీపంగా వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. సుమారు 450 మీటర్ల పొడవు, 170 మీటర్ల వెడల్పు ఉన్న ఈ ఆస్టరాయిడ్... 2029 ఏప్రిల్ 13న భూమికి అత్యంత దగ్గరగా అంటే.. కేవలం 32 వేల కిలోమీటర్ల సమీపం నుంచి దూసుకువెళుతుందని తేల్చారు. అంటే భూమి చుట్టూ స్థిర కక్ష్యలో తిరిగే కమ్యూనికేషన్ శాటిలైట్ల కంటే కూడా ఇది దగ్గరగా వస్తుండడం గమనార్హం.

**'నేత్ర' ఆధ్వర్యంలో పరిశోధన..** అపోఫిస్ మన యుద్ధనౌక ఐఎన్ఎస్ విక్రమాదిత్య కంటే పెద్దదని ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. అపోఫిస్ భూమిని ఢీకొట్టే పరిస్థితి, దాని గమనం, ఇతర అంశాలపై ఇస్రోలోని 'నేత్ర (నెట్ వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్ అండ్ అనాలసిస్)' విభాగం ఆధ్వర్యంలో పరిశోధన చేస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో నాసాకు చెందిన ఒసిరిస్ ఆర్ఈఎక్స్, యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రామ్సెస్ విభాగాలతో ఆస్టరాయిడ్లపై పరిశోధనలో కలసి ముందుకువెళుతున్నట్టు వివరించారు.

## అభ్యాసకులను సన్నద్ధం చేసేందుకు భవిష్యత్తు నైపుణ్యాలతో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్‌మెంట్ అందుబాటులోకి తీసుకువచ్చిన కేంబ్రిడ్జ్






**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ వేదికపై పోటీతత్వానికి అవసరమైన భవిష్యత్తు నైపుణ్యాలతో అభ్యాసకులను సన్నద్ధం చేసేందుకు, కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ ఇటీవల తన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ ప్రోగ్రామ్ 1-8 తరగతుల విద్యార్థులకు సంపూర్ణ ఆంగ్ల భాషా అభ్యాస అనుభవాన్ని అందించేలా రూపుదిద్దారు. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్‌మెంట్ కేంబ్రిడ్జ్ క్లైమేట్ క్వెస్ట్ యంగ్ పయనీర్స్ వంటి ఇతర కేంబ్రిడ్జ్ ఫ్యూచర్ స్కిల్స్ ఇనిషియేటివ్‌లలో చేరింది. ఇవి ప్రపంచీకరణకు గురైన విశ్వంలో నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు అభ్యాసకులను సన్నద్ధం చేస్తాయి. నూతన ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్, జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలను కలిగి ఉంది. ఇది 1-8 తరగతుల విద్యార్థులకు సమ్మిళిత ఆంగ్ల భాషా అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్‌మెంట్ లెర్నింగ్ ప్రయాణాన్ని నమోదు చేస్తుంది. ఇది అభ్యాసం మూల్యాంకనం నుంచి అభ్యాసం కోసం మూల్యాంకనం వైపు దృష్టిని మారుస్తుంది. సంపూర్ణ భాషా సముపార్జన (వినడం, మాట్లాడటం, చదవడం) నైపుణ్యాల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఇది సంపూర్ణ నైపుణ్యం అభివృద్ధి మూల్యాంకనాన్ని నిర్ధారించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠ్యప్రణాళికను, సమలేఖన కంటెంట్‌ను అనుసంధానిస్తుంది. భారతదేశం గణనీయమైన నైపుణ్యాల అంతరాన్ని కలిగి ఉండగా, 2024 ప్రకారం కేవలం 51.25% మంది యువకులు మాత్రమే ఉపాధి పొందుతున్నారు. నైపుణ్యానికి సంబంధించిన భారీ అంతరంలో, ప్రపంచ అవకాశాలను దక్కించుకునేందుకు ఆంగ్ల నైపుణ్యాన్ని పెంపొందించుకోవలసిన అవసరం ఉంది. అలాగే, డేటా ప్రకారం, 2024లో రికార్డు స్థాయిలో 1.33 మిలియన్ల భారతీయ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారని, విదేశీ విద్యకు భారతదేశం ఆల్-టైమ్ హై డిమాండ్‌ను చూస్తోంది. ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు, వారి ఉపాధి రంగంలోకి అడుగు పెట్టేందుకు ఈ విద్యార్థులకు ఆంగ్లంలో ప్రావీణ్యం కీలకమైన ప్రమాణంగా ఉద్భవించింది. రేపటి ఆర్థిక వ్యవస్థలో నావిగేట్ చేసేందుకు, రాణించేందుకు ఈ ప్రయత్నం పరిశ్రమ డిమాండ్‌లు, శ్రామిక శక్తి ధోరణులకు అనుగుణంగా ఉంటుంది. దక్షిణాసియాలోని కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ ప్రెస్ అండ్ అసెస్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ రాజమణి ఇలా అన్నారు: "జాతీయ నూతన విద్యా విధానం 2020 తో జరుగుతున్న మార్పులు సానుకూల దశ, నైపుణ్యాలను అందించేందుకు ప్రభుత్వం కొనసాగుతున్న కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. కేంబ్రిడ్జ్ ఎల్లప్పుడూ భవిష్యత్తు నైపుణ్యాలను నొక్కి చెబుతుంది. మా అభ్యాసకుల గుణాలు మా పాఠ్యాంశాలకు మూలస్తంభం. ఎన్ఎస్‌డీసీ టీఎన్ఎస్‌డీసీ వంటి ప్రభుత్వ కార్యక్రమాలతో కలిసి పని చేస్తున్నప్పుడు, నైపుణ్యాల అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడానికి ఉపాధిని పెంచడానికి దృష్టి కేంద్ర స్థాయి నుంచి ప్రారంభించాలని మేము గ్రహించాము. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్‌మెంట్ తో, దేశవ్యాప్తంగా పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో అవసరమైన ఆంగ్ల భాషా నైపుణ్యాల అభివృద్ధికి మేము మద్దతు ఇస్తున్నాము" అని తెలిపారు. నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్‌లు 2022 2023, జాతీయ నూతన విద్యా విధానం, అలాగే కామన్ యూరోపియన్ ఫ్రేమ్‌వర్క్ ఆఫ్ రిఫరెన్స్ ఫర్ లాంగ్వేజెస్ తో సమలేఖనం చేయబడిన ఈ కార్యక్రమం జాతీయ అంతర్జాతీయ విద్యా ప్రమాణాలను ఏకీకృతం చేసే అభ్యాస ప్రయాణాన్ని జాబితా చేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా సంపూర్ణ విద్యా పర్యావరణాన్ని అభివృద్ధి చేస్తుంది. ఈ అభ్యాస-ఆధారిత పరిష్కారం రోజువారీ సందర్భంలో వారి ఆంగ్ల భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానిక అభ్యాసకులకు శక్తినిచ్చేలా రూపొందిం చారు. "ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్‌మెంట్ సొల్యూషన్- లెవెల్-అప్ వాంటేజ్, నైపుణ్యం పెంపొందించడంపై స్పష్టమైన దృష్టితో ఉన్నతమైన భాషా అభ్యాసానికి మద్దతు ఇవ్వడానికి పాఠశాలల్లో అందుబాటులో ఉన్న అత్యంత వినూత్నమైన పరిష్కారం. ఈ అభ్యాస-ఆధారిత పరిష్కారం తరగతి గది అభ్యాసాన్ని సాంప్రదాయ టాస్క్‌ల నుంచి నైపుణ్యం-ఆధారిత జ్ఞానానికి మారుస్తుంది. భాగస్వామ్య పాఠశాలలు ఇప్పుడు వారి CBSE/ICSE% కరికులమ్‌తో పాటు భాషా అభ్యాసం కోసం అంతర్జాతీయ CEFR బెంచ్‌మార్క్‌లకు అనుగుణంగా మద్దతు ఇస్తాయి. నైపుణ్యాల అంతరాన్ని పూడ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ఇది మరింత మద్దతునిస్తుంది. సబ్జెక్ట్ నాలెడ్జ్ ఇంటర్నేషనల్ బెంచ్‌మార్క్ స్కిల్స్ బ్యాలెన్సింగ్‌కు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడం ద్వారా, ఈ పాఠ్యప్రణాళిక ఆధారిత విధానం అభ్యాసకులను మెరుగ్గా నిమగ్నం చేస్తుంది. సబ్జెక్ట్ అవగాహన అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి వారి ఆసక్తులను సమం చేస్తుంది" అని కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ - అసెస్‌మెంట్ దక్షిణాసియా ప్రాంతీయ డైరెక్టర్ (ఇంగ్లీష్) అరుణాచలం టికె పేర్కొన్నారు. ప్రత్యేకమైన విభిన్న శ్రేణి టెక్స్ట్‌లను బహిర్గతం చేయడం ద్వారా భవిష్యత్తు విజయానికి, ప్రత్యేకించి బోర్డ్ స్థాయిలో యోగ్యత-ఆధారిత మదింపుల కోసం అభ్యాసకులను సిద్ధం చేస్తుంది. ప్రాక్టీస్ బుక్స్ కేంబ్రిడ్జ్ ఇంగ్లీష్ క్వాలిఫికేషన్స్ కోసం టార్గెట్ ప్రిపరేషన్‌ను కూడా అందిస్తాయి. ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ అండ్ అసెస్‌మెంట్ కింద, క్లాస్‌రూమ్ లెర్నింగ్ అనేది సాంప్రదాయ పనులపై మాత్రమే కాకుండా నైపుణ్యం-ఆధారిత జ్ఞానంపై కూడా దృష్టి పెడుతుంది. ఇది భాషా అభ్యాస కార్యకలాపాలతో తరగతి గదిలో ఇంట్లోనే నేర్చుకోవడం మధ్య అంతరాన్ని తగ్గించడంపై దృష్టి పెడుతుంది. అదే విధంగా CGO యాక్సెస్ ఇంట్లో CEC ఎజీలకు యాక్సెస్‌ను కూడా అందిస్తుంది. బోధన అభ్యాస ప్రభావం కొనసాగుతున్న అంచనా మెరుగుదలని సులభతరం చేయడానికి అభ్యాస ఫలితాల చెక్‌లిస్ట్‌లు ఉంటాయి. వారు అభ్యాసకుల పురోగతిని పర్యవేక్షించడానికి అవసరమైన విధంగా బోధనా వ్యూహాలను సర్దుబాటు చేయడానికి అధ్యాపకులను అనుమతిస్తుంది. మూల్యాంకన ప్రక్రియను క్రమబద్ధీకరించేందుకు, విద్యార్థుల కీలక నైపుణ్యాలు జ్ఞానం స్పష్టమైన చిత్రాన్ని అందించడానికి సిద్ధంగా ఉన్న యోగ్యత ఆధారిత మదింపులు అందుబాటులో ఉంటాయి. కేంబ్రిడ్జ్ ఫ్యూచర్ స్కిల్స్ ఇనిషియేటివ్(లు) కమ్యూనికేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ క్లైమేట్ లిటరసీపై దృష్టి సారిస్తూ భవిష్యత్తు కోసం అవసరమైన నైపుణ్యాలతో అభ్యాసకులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

## డాలర్లకు భారీ డిమాండ్.. ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ విలువ



**ముంబై-నవభూమి:** డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ అంతకంతకూ పడిపోతూనే ఉన్నది. గురువారం మరో 5 పైసలు దిగజారి ఫారెక్స్ మార్కెట్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ 84.88 వద్దకు క్షీణించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు.. రూపీని ఒత్తిడికి గురిచేశాయి. ఈ క్రమంలోనే విదేశీ బ్యాంకులు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు భారీగా డిమాండ్ కనిపించింది. నిజానికి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం అంటున్నారు.

**మూడు రోజుల్లో 27 పైసలు..**

గడిచిన 4 రోజుల్లో 3 రోజులూ రూపీ నష్టాలకే పరిమితమైంది. మిగతా ఆ ఒక్కరోజు ఎక్కడిదక్కడే ఉన్నది. ఇక ఈ మూడు రోజుల ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 27 పైసలు కోల్పోవడం గమనార్హం. సోమవారం ఒక్కరోజే 20 పైసలు క్షీణించగా, బుధ, గురువారాల్లో మరో 7 పైసలు పతనమైంది. భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. మరోవైపు కరిగిపోతున్న దేశంలోని ఫారెక్స్ రిజర్వులు సైతం పరిస్థితుల్ని మరింతగా దిగజార్చుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 28న 704.885 బిలియన్ డాలర్లతో ఆల్‌టైమ్ హైలో ఉన్న ఫారెక్స్ రిజర్వులు.. గత నెల 22న 656.582 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. దాదాపు రెండు నెలల్లో 48.30 బిలియన్ డాలర్లు హరించుకుపోయాయి.

**ఇట్లయితే ఎదురు దెబ్బే**

జీడీపీ వృద్ధిరేటు పతనం.. రూపాయి మారకం విలువ క్షీణత.. పెట్టుబడుల ఉపసంహరణలు.. దేశంలో ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నాయి. రూపాయి నష్టాలు.. దేశీయ దిగుమతుల్ని భారం చేస్తుండగా, ద్రవ్యోల్బణాన్ని కూడా ఎగదోస్తున్నది. ఇప్పటికే ఆర్బీఐ వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచుతున్నది. ఇప్పుడు రూపీ తీరు.. ఇకపైనా వడ్డీరేట్ల కోతలకు వీల్లేకుండా చేస్తున్నది. ఇదే జరిగితే ఆయా రంగాల్లో వృద్ధి క్షీణించినట్లే.

## తగ్గేదేలే అంటున్న పసిడి.. వామ్మో.. ఇంత పెరిగిందేంటి



**న్యూఢిల్లీ-నవభూమి:** బంగారాన్ని మన దేశంలో కేవలం ఆభరణంగానే గాక విలువైన ఆస్తిలా కూడా చూస్తారు. ఎందుకంటే గోల్డ్ కొనుక్కొని పెట్టుకుంటే అవసరమైనప్పుడు తనఖా పెట్టడం లేదా అమ్మడం లాంటివి చేయొచ్చు. అందుకే సామాన్యుల దగ్గర నుంచి ధనవంతుల వరకు అంతా గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్స్ మీద ఎక్కువ మక్కువ చూపిస్తుంటారు. అయితే పసిడి మాత్రం తన రూటే సెపరేట్ అన్నట్లు షాకుల మీద షాకులు ఇస్తోంది. తగ్గేదేలే అంటూ దూసుకెళ్తోంది. కొనడం సంగతి పక్కనబెడితే కనీసం ముట్టుకోవాలన్నా భయపడేలా చేస్తోంది బంగారం.

**వెండి కూడా తగ్గట్లే..**

బంగారం రేట్లు క్రమంగా పెరుగుతూ పోతున్నాయి. ఆ మధ్య కాస్త తగ్గిన ధరలు.. ఇప్పుడు పెరుగుతూ 80 వేల మార్క్‌ను అందుకునే దిశగా దూసుకెళ్తున్నాయి. డిసెంబర్ 13, శుక్రవారం నాడు హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల మేలిమి గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.79 వేల 470 పలుకుతోంది. అదే 22 క్యారెట్ల పసిడి రేటు తులం రూ.72 వేల 850 దగ్గర ట్రేడింగ్ అవుతోంది. ఒకవైపు బంగారం ధరలు రయ్‌రయ్‌మని పరుగులు పెడుతుంటే.. వెండి కూడా తానేమీ తక్కువ కాదన్నట్లు దూసుకెళ్తోంది.

**ఒక్క రోజులోనే..**

డిసెంబర్ 12న వెండి ధరలు కాస్త తగ్గి ఊరటను ఇచ్చాయి. హైదరాబాద్ మార్కెట్‌లో నిన్న రూ.1,000 మేర సిల్వర్ రేటు దిగొచ్చింది. కానీ ఏం లాభం.. 24 గంటలు తిరగకుండానే మళ్లీ అంతే పెరిగింది. శుక్రవారం కిలో మీద రూ.1,000 పెరగడంతో ప్రస్తుతం కేజీ సిల్వర్ రేటు రూ.1,04,000 పలుకుతోంది. అయితే పైన పేర్కొన్న బంగారం-వెండి ధరల్లో ఎలాంటి పన్నులు లేవు. ఒకవేళ టాక్స్ గనుక కలిస్తే ఈ రేట్లు ఇంకాస్త ఎక్కువగా ఉంటాయి. ఒక్కోసారి మధ్యాహ్నానికి కూడా ధరలు మారిపోయే అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయంలో స్థానికంగా ధరలు తెలుసుకోవడం మంచిదని ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు.

## ఒకే ఒక్కడు.. సంపదలో ఎలాన్ మస్క్ అరుదైన ఘనత



**న్యూఢిల్లీ-నవభూమి:** అమెరికా బహుళజాతి ఆటోమోటివ్ దిగ్గజ సంస్థ టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ పేరిట నయా రికార్డు నమోదైంది. ఇప్పటికే ప్రపంచ కుబేరుడిగా విరాజిల్లుతున్న మస్క్.. ఓ అరుదైన ఘనతను సాధించారు. మస్క్ సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది మరి. ఇప్పటిదాకా ఈ మైలురాయిని ఎవరూ అధిగమించలేదు. దీంతో ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి వ్యక్తిగా మస్క్ నిలిచారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా వివరాల ప్రకారం మస్క్ సంపద విలువ 447 బిలియన్ డాలర్లకు చేరింది.

**ట్రంప్‌తో కిక్కు**

ఇటీవలి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి మస్క్ సంపద క్రమేణా పెరుగుతూపోతూనే ఉన్నది. ఎన్నికల్లో ట్రంప్ కోసం మస్క్ పనిచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రంప్ గెలుపు.. స్టాక్ మార్కెట్లలో మస్క్‌కు చెందిన కంపెనీల షేర్లకు విపరీతమైన ఊపును తెచ్చిపెట్టింది. ఇక టెస్లా, స్పేస్‌ఎక్స్ షేర్లలో ర్యాలీ మస్క్ సంపదను అంతకంతకూ పెంచేస్తున్నాయి. పెరిగిన డిమాండ్ నడుమ ఈ షేర్లను ఇన్వెస్టర్లు ఎగబడిమరీ కొనేస్తున్నారు. మస్క్ తన ప్రైవేట్ అంతరిక్ష అన్వేషణ సంస్థ స్పేస్‌ఎక్స్ షేర్లతో 50 బిలియన్ డాలర్ల సంపదను పెంచుకోగలిగారు. దీనంతటికీ ఇన్‌సైడర్ షేర్ సేల్ కారణమంటున్నారు. ప్రస్తుతం షేర్ ధర 135 డాలర్లదాకా ఉన్నది. ఇంకోవైపు టెస్లా షేర్ల విలువ ఆల్‌టైమ్ హైని తాకింది. ఒక్కో షేర్ 425 డాలర్లు పలుకుతున్నది.

**రెండు రోజుల్లోనే..**

గత నెల రోజుల్లో దాదాపు 136 బిలియన్ డాలర్లు మస్క్ సంపద పెరగగా.. కేవలం రెండు రోజుల్లోనే 58 బిలియన్ డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మంగళవారం నాటికి ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్‌కు, మస్క్‌కు మధ్య సంపదలో తేడా 140 బిలియన్ డాలర్లే. కానీ గురువారం ఇది 198 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ సంపద విలువ 249 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఇక తాజా జాబితా ప్రకారం టాప్-5లో నలుగురు అమెరికన్లే. ఒక్కరే ఫ్రాన్స్ (బెర్నార్డ్ ఆర్నాల్ట్)కు చెందినవారున్నారు. కాగా, గురువారం నాటికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్-500 శ్రీమంతులతో ఈ జాబితాను బ్లూంబర్గ్ ఇచ్చింది. ఇందులో 26మంది భారతీయులు న్నారు.

## రష్యాతో రిలయన్స్ భారీ డీల్ !

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత-రష్యా ఇంధన బంధం మరింత బలపడుతోంది. గుజరాత్ జామ్‌నగర్‌లోని తన రిఫైనరీకి రష్యా నుంచి పదేళ్ల పాటు రోజుకు ఐదు లక్షల బ్యారళ్ల చమురు దిగుమతి చేసుకునేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్).. రష్యా ప్రభుత్వ నిర్వహణలోని రాస్‌నెఫ్టతో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఇది ఏటా 1,300 కోట్ల డాలర్ల (సుమారు రూ.1.10 లక్షల కోట్లు)కు సమానం. దుబాయ్ క్రూడ్ కంటే మూడు డాలర్ల డిస్కౌంట్‌తో రష్యా ఈ చమురు సరఫరా చేయనుంది. అవసరమైతే ఈ ఒప్పందాన్ని మరో పదేళ్ల పాటు పొడిగించుకునేందుకు అవకాశం ఉంది. అయితే ఈ ఒప్పందంపై రెండు కంపెనీలు ఇంకా అధికారికంగా నోరు మెదపడం లేదు. తన చమురు దిగుమతులపై యూరోపియన్ యూనియన్ (ఈయూ), అమెరికా ఆంక్షల నేపథ్యంలో రాస్‌నెఫ్ట్, రిలయన్స్ ఇండస్ట్రీసతో ఈ దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకోవడం విశేషం. కాగా రిలయన్స్ గతంలో రాస్‌నెఫ్టతో ఏడాది కాలపరిమితితో రోజుకు 3 లక్షల బ్యారళ్ల చమురు సరఫరా చేసేలా ఒప్పందం కుదుర్చుకుంది. ప్రస్తుతం రిలయన్స్ జామ్‌నగర్‌లో పూర్తిగా ఎగుమతుల కోసమే రోజుకు 5.8 లక్షల బ్యారళ్ల సామర్థ్యం గల రిఫైనరీని నిర్వహిస్తోంది.

## రిటైల్ ద్రవ్యోల్బణంలో కాసింత రిలీఫ్.. ఆహార ఉత్పత్తుల ధరల తగ్గుదల ఎఫెక్ట్..!



**న్యూఢిల్లీ-నవభూమి:** అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) పేర్కొంది. అక్టోబర్ నెలలో ఉన్న 10.87 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతానికి దిగి వచ్చింది. గతేడాది నవంబర్ నెలలో 8.70 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదైంది. కూరగాయలు, పప్పులు- పప్పు అనుబంధ ఉత్పత్తులు, చక్కెర, ఫలాలు, కోడిగుడ్లు, పాలు-పాల ఉత్పత్తులు, మసాలా దినుసులు, కమ్యూనికేషన్స్, రవాణా, పర్సనల్ కేర్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని ఎన్ఎస్ఓ తెలిపింది. గత జూలై-ఆగస్టుల్లో 3.6 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం.. సెప్టెంబర్ నెలలో 5.5, అక్టోబర్ కల్లా 6.2 శాతానికి చేరుకున్నది. గతేడాది సెప్టెంబర్ ద్రవ్యోల్బణం కంటే 2024 అక్టోబర్ ద్రవ్యోల్బణం చాలా ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.8 నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని గత వారం ఆర్బీఐ అంచనా వేసింది. అయితే డిసెంబర్ త్రైమాసికంలో ఆహార వస్తువుల ధరలు పెరగకుండా ఉండాలంటే ఆహార వస్తువులపై ధరల ఒత్తిళ్లను నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.





# ఆర్బీఐ కార్యాలయానికి బాంబు బెదిరింపు..

**న్యూఢిల్లీ-నవభూమి:**కాల్స్ రావడం ఇటీవల సర్వసాధారణమైంది. తాజాగా, ఆర్బీఐ కార్యాలయానికి బాంబు బెదిరింపు మెయిల్ రావడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. ముంబైలో ఉన్న ఆర్బీఐ కార్యాలయాన్ని బాంబులతో పేల్చేస్తామని కొందరు గుర్తు తెలియని అగంతకులు మెయిల్ చేశారు. ఈ మెయిల్ ఆర్బీఐ గవర్నర్ ఈ-మెయిల్‌కు రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది.ముంబైలోని ఆర్బీఐ ఆర్బీఐ కార్యాలయానికి శుక్రవారం ఓ మెయిల్ వచ్చింది. "ఆర్బీఐ కార్యాలయాన్ని బాంబులతో పేల్చేస్తాం".. ఇది ఆ మెయిల్ సారాంశం. అది కూడా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ-మెయిల్‌కు రావడంతో సంచలనం కలిగిస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అలెర్ట్ అయ్యారు. ఆర్బీఐ కార్యాయానికి చేరుకున్న బాంబ్, డాంగ్ స్క్వాడ్ బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. ఈ మెయిల్ రష్యన్ భాషలో వచ్చినట్లు పోలీసులు చెబుతున్నారు. ఏకంగా ఆర్బీఐ గవర్నర్‌కే మెయిల్ చేయడంతో పోలీసులు దీన్ని సీరియస్‌గా తీసుకుని, వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలావుండగా, ఆర్బీఐ కార్యాలయానికే కాకుండా ఢిల్లీలోని స్కూళ్లను పేల్చేస్తామంటూ కూడా గుర్తు తెలియని వారి నుంచి బెదిరింపులు వచ్చినట్లు తెలిసింది. దీనిపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు.

# మళ్ళీ వర్షబీభత్సం.. ప్రమాద స్థాయిలో జలాశయాలు



**చెన్నై-నవభూమి:**బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం మన్నార్ జలసంధి తీరం వైపు దూసుకురావటంతో రాష్ట్రమంతటా బుధవారం అర్ధరాత్రి నుండి గురువారం సాయంత్రం వరకూ భారీ వర్షం కురిసింది. బలపడిన అల్పపీడనం ప్రభావంతో ఈశాన్య రుతుపవనాలు తీవ్ర రూపం దాల్చటంతో రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ఓ మోస్తరుగా వర్షాలు కురవనున్నాయి. ఆగ్నేయ బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న తూర్పు హిందూ మహాసముద్రంలో మంగళవారం ఏర్పడిన అల్పపీడనం, బుధవారం బలపడి నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతం మీదుగా తీవ్ర అల్పపీడనంగా మారింది.ఇది నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక - తమిళ తీరంమీదుగా పయనించి గురువారం పశ్చిమ వాయువ్య దిశగా తీరం వైపు దూసుకువస్తుండటంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లోనూ, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో ఉదయం నుంచే వర్షాలు కురిశాయి. కడలూరు, మైలాడుదురై, నాగపట్టినంతంజావూరు, తిరువారూరు, పుదుకోట జిల్లాల్లో కొన్ని చోట్ల, కారైక్కాల్ ప్రాంతాల్లోనూ కొన్ని చోట్ల భారీగాను, మరికొన్ని చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. శివగంగ, రామనాథపురం, తిరుచ్చి, పెరంబలూరు, అరియలూరు, కళ్ళకురిచ్చి, విల్లుపురం, చెంగల్పట్టు, కాంచీపురం, చెన్నై, తిరువళ్లూరు జిల్లాల్లో కూడా కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిశాయి. రాజధాని నగరం చెన్నైలో బుధవారం సాయంత్రం తేలికపాటి జల్లులతో ప్రారంభమైన వర్షం రాత్రి తొమ్మిది గంటల తర్వాత ఊపందుకుంది. నగరంలో పలుచోట్ల అర్ధరాత్రి నుండి భారీ వర్షాలు కురిశాయి.

**బలపడిన అల్పపీడనం**

బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం కారణంగా ఏడు జిల్లాల్లో వరద పరిస్థితులు నెలకొంటాయని భారత వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఆ మేరకు చెన్నై, కాంచీపురం, తిరువల్లూరు, విల్లుపురం, వేలూరు, కళ్ళకురిచ్చి, నాగపట్టినం జిల్లాల్లో కుండపోతగా కురిసిన వర్షాలకు ప్రధాన జలాశయాల్లో నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరుకోనుండటంతో వరదలు సంభవించనున్నాయన్నారు. అంతే కాకుండా పల్లపు ప్రాంతాలన్నీ నీట మునిగి దీవులను తలపిస్తాయన్నారు. 20 జిల్లాల్లో శుక్రవారం భారీగా, ఓ మోస్తరుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఆ మేరకు చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, విల్లుపురం, కడలూరు, మైలాడుదురై, తేని, మదురై, శివగంగ విరుదునగర్, రామనాథపురం, కన్నియాకుమారి, తిరువారూరు, నాగపట్టినం, తంజావూరు, పుదుకోట సహా మొత్తం 20 జిల్లాల్లో భారీగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

**15 విమాన సర్వీసులకు అంతరాయం..**

భారీ వర్షాల కారణంగా చెన్నై విమానాశ్రయం నుంచి బయలుదేరాల్సిన మూడు విమానాలు, వివిధ నగరాల నుండి రావాల్సిన మరో మూడు విమానాలు మొత్తం ఆరు విమాన సర్వీసులు రద్దయ్యాయి. చెన్నై నుంచి తిరువనంతపురం, కొల్‌కతా, సిలిగురికి వెళ్లాల్సిన విమానాలు వర్షాల కారణంగా రద్దు చేశారు. అదే విధంగా చెన్నై రావాల్సిన మూడు విమానాలు కూడా రద్దయ్యాయి. షార్జా, దుబాయ్, శ్రీలంక, సింగపూరు తదితర దేశాలకు వెళ్ళాల్సిన అంతర్జాతీయ విమానాలు, అండమాన్, ఢిల్లీ ముంబయి, తిరుచ్చి, కోయంబత్తూరు, కొచ్చిన్ వెళ్ళాల్సిన విమానాలు సహా మొత్తం 15 విమానాలు ఆలస్యంగా బయలుదేరాయి. ఇదిలా ఉండగా చెన్నై విమానాశ్రయం నుంచి ముంబయి వెళ్లే విమానంలో, కొచ్చిన్‌కు వెళ్లే విమానంలో సాంకేతిక లోపం ఏర్పడింది. వేకువజాము 4.44 గంటలకు 160 మంది ప్రయాణికులు, 8 మంది సిబ్బందితో ముంబయికి బయలుదేరిన విమానం టేకాఫ్ చేస్తుండగా ఇంజన్‌లో సాంకేతిక లోపాన్ని గమనించిన పైలెట్ విమానాన్ని ఆపేశారు. మరమ్మతులు చేసిన తర్వాత ఆ విమానం ముంబయికి బయలుదేరింది. ఇదే విధంగా ఉదయం 6.30 గంటలకు కొచ్చిన్ బయల్దేరిన విమానం ఆకాశంలో ఉండగా యాంత్రిక లోపం ఏర్పడింది. పైలెట్ గమనించి కంట్రోలు రూమ్‌కు సమాచారం అందించి ఉదయం 7.15 గంటలకు అత్యవసరంగా ల్యాండింగ్ చేసి ప్రయాణికులను కాపాడారు. ఆ తర్వాత మరో విమానంలో ప్రయాణికులందరూ కొచ్చిన్ బయలుదేరారు.

# త్వరలో మరో 2 అల్పపీడనాలు..



బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం మన్నార్ జలసంధి తీరం వైపు కదులుతుండటంతో రాష్ట్రంలో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ తీవ్ర అల్పపీడనం వల్ల ఈశాన్య రుతుపవనాలు సైతం బలాన్ని పుంజుకున్నాయి.త్వరలో మరో 2 అల్పపీడనాలు..

చెన్నై: బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం మన్నార్ జలసంధి తీరం వైపు కదులుతుండటంతో రాష్ట్రంలో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ తీవ్ర అల్పపీడనం వల్ల ఈశాన్య రుతుపవనాలు సైతం బలాన్ని పుంజుకున్నాయి. ఈ పరిస్థితులలో ఈ నెల 14, 20 తేదీల్లో బంగాళాఖాతంలో మరో రెండు అల్పపీడనాలు ఏర్పడనున్నాయని వాతావరణశాఖ వర్గాలు తెలిపాయి. ఈ నెల 14న ఏర్పడబోయే అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందని, అదే జరిగితే భారీగా వర్షాలు కురుస్తాయన్నారు. ఆ అల్పపీడనం వల్ల 14, 15 తేదీల్లో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయన్నారు. ఇదే విధంగా ఈ నెల 20న కూడా మరో అల్పపీడనం ఏర్పడుతుందని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

# పార్లమెంట్ సమావేశాల్లో కీలక అంశాలపై చర్చ..



**న్యూఢిల్లీ-నవభూమి:** లోక్‌సభలో రాజ్యాంగ దినోత్సవంపై ప్రత్యేక చర్చ జరగనుంది. చర్చను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించనున్నారు. అనంతరం ఇవాళ(శుక్రవారం) మధ్యాహ్నం 12.00గంటలకు పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. బీజేపీ నుంచి 15-18 మంది ప్రసంగించనున్నట్లు సమాచారం. ఎన్డీఏ మిత్రపక్షాల నుంచి హెచ్‌డీ కుమారస్వామి, శ్రీకాంత్ షిండే, శాంభవి చౌదరి, రాజ్‌కుమార్ సాంగ్వాన్, జితన్ రామ్ మాంఝీ, అనుప్రియా పటేల్, రాజీవ్ రంజన్ సింగ్, రామ్మోహన్ నాయుడు, బాలశౌరి తదితరులు ప్రసంగించే అవకాశం ఉంది.

ఎమర్జెన్సీ, విపక్షాలు ప్రచారం చేస్తున్న తప్పుడు కథనాలు, కాంగ్రెస్ హయాంలోని చాలా రాజ్యాంగ సవరణలు వంటి పలు అంశాలను ఎన్డీయే లేవనెత్తే అవకాశం ఉంది. చర్చ 2వ రోజు (డిసెంబర్ 14)న సాయంత్రం 5.00గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమాధానం చెప్పనున్నారు. రాజ్యసభలో చర్చను హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు.. చర్చలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రసంగించనున్నారు. కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా కూడా మాట్లాడతారని పార్టీ వర్గాల సమాచారం.

కాగా.. జమిలి ఎన్నికల దిశగా కేంద్ర ప్రభుత్వం కీలకమైన ముందడుగు వేసింది. లోక్‌సభకు, దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లులకు గురువారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వచ్చే వారం మొదటి రెండు రోజుల్లో పార్లమెంటు ఉభయ సభల్లో బిల్లులను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. రెండు బిల్లుల్లో మొదటిది లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లు కాగా, రెండోది శాసనసభలున్న కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, పుదుచ్చేరి, జమ్మూ కశ్మీర్‌లకు ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన సాధారణ బిల్లు.

పార్లమెంటు ఉభయ సభల్లో కేవలం సాధారణ మెజారిటీ ఉన్న ఎన్డీయే ప్రభుత్వం రాజ్యాంగ సవరణ బిల్లును నెగ్గించుకోవాలంటే తప్పనిసరిగా అద్భుతం చేయాలి. లేదా విపక్షాల సహకారాన్ని తీసుకోవాలి. ఈ విషయంలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం గురువారం నాటి క్యాబినెట్ సమావేశానికి సంబంధించి ఎలాంటి బ్రీఫింగ్ ఇవ్వలేదు. నోట్ కూడా విడుదల చేయలేదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కేవలం ఉభయ సభల్లో బిల్లులను ప్రవేశపెట్టి, వెంటనే సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) పరిశీలనకు పంపుతారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి.

# చెస్ ప్రపంచ చాంపియన గుకేశ్.. చెన్నైలో స్థిరపడ్డ తూర్పుగోదావరి బిడ్డ



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రపంచ చదరంగంలో సరికొత్త శకం మొదలైంది. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత భారత్ నుంచి మరో ప్రపంచ చాంపియన్ ఎప్పుడా? అనే ఎదురుచూపులకు తెరపడింది ప్రపంచ చదరంగంలో సరికొత్త శకం మొదలైంది. విశ్వనాథన్ ఆనంద్ తర్వాత భారత్ నుంచి మరో ప్రపంచ చాంపియన్ ఎప్పుడా? అనే ఎదురుచూపులకు తెరపడింది. అది కూడా కేవలం 18 ఏళ్ల యువకుడితో సాధ్యమైంది.. ఆ కుర్రాడే గుకేశ్ దొమ్మరాజు. అన్నిటికంటే ముఖ్యమైనది అతడు తెలుగోడు.. తండ్రి డాక్టర్.. చెస్ ప్రపంచంలో ఇప్పుడు గుకేశ్ దొమ్మరాజు పేరు మార్మోగుతోంది. దీంతో ఇతడు ఎవరా? అని వెదికితే తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వారి కుమారుడని తెలిసింది. గుకేశ్ 2006 మే 29న పుట్టాడు. తమిళనాడు రాజధాని చెన్నైలో స్థిరపడిన తెలుగు కుటుంబం వీరిది. గుకేశ్ తల్లిదండ్రులు ఏపీలోని తూర్పు గోదావరి జిల్లాకు చెందినవారు. గుకేష్ తండ్రి, రజనీకాంత్ సర్జన్ కాగా తల్లి పద్మ మైక్రోబయాలజిస్ట్.11 ఏళ్లలో ప్రపంచ చాంపియన్.. గుకేశ్ కు ఏడేళ్ల వయసు ఉన్నప్పుడు చెస్ ఆడడం మొదలుపెట్టాడు. ఆ తర్వాత 11 ఏళ్లలోనే అతడు ప్రపంచ చాంపియన్ అయ్యాడు. 2015లో జరిగిన ఆసియా స్కూల్ చెస్ ఛాంపియన్ షిప్ లో అండర్-9 విభాగంలో, 2018లో ప్రపంచ యూత్ చెస్ ఛాంపియన్ షిప్ అండర్ 12 విభాగంలో విజేతగా నిలిచాడు. 2018 ఆసియా యూత్ చెస్ ఛాంపియన్ షిప్ లలో ఐదు బంగారు పతకాలను గెలుచుకున్నాడు. గుకేశ్ 2019 జనవరి 15న గ్రాండ్ మాస్టర్ అయ్యాడు. అప్పటికి అతడికి 12 సంవత్సరాల 7 నెలలు మాత్రమే. అప్పటికి చరిత్రలో రెండో అతి పిన్న వయసు గ్రాండ్ మాస్టర్. సెర్గీ కర్జాకిన్ ను అధిగమించిన గుకేశ్ నెలకొల్పిన ఈ రికార్డు 17 రోజులే నిలిచింది. అభిమన్యు మిశ్రా దీనిని బద్దలు కొట్టాడు. అయితే, తాజాగా గుకేశ్ ప్రపంచ చాంపియన్ గానూ నిలిచి చరిత్రకెక్కాడు. బహుశా దీనిని ఎవరూ బద్దలుకొట్టలేరు.

# దేశంలో ఎన్ని గ్రామాలకు మొబైల్ కనెక్టివిటీ ఉందంటే..? ఆసక్తికర వివరాలు



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలోని మొత్తం 6,44,131 గ్రామాలలో దాదాపు 6,22,840 గ్రామాలు మొబైల్ కవరేజీని కలిగి ఉన్నట్లు కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గురువారం రాజ్యసభలో ఆయన లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 6,22,840 గ్రామాల్లో 6,14,564 గ్రామాలు 30 సెప్టెంబర్, 2022 నాటికి 4G మొబైల్ కనెక్టివిటీని కలిగి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ మిషన్ కింద 4,543 నివాసాలు మొబైల్ అన్‌కవర్డ్‌గా గుర్తించినట్లు తెలిపారు. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఆయన లిఖితపూర్వకంగా ఇలా సమాధానం ఇచ్చారు. అక్టోబర్ 31 నాటికి మొబైల్ ప్రాజెక్టల క్రింద 1,018 మొబైల్ టవర్లు PVTG ఆవాసాలకు 4G కవరేజీని అందించడానికి రూ. 1,014 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు.కాగా, దేశంలోని 783 జిల్లాల్లో (అక్టోబర్ 31 నాటికి) 779 జిల్లాల్లో ఇప్పుడు 5G సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇంకా, దేశంలో 4.6 లక్షలకు పైగా 5G బేస్ ట్రాన్స్‌సీవర్ స్టేషన్‌లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. 5G సేవల విస్తరణ కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. వేలం ద్వారా మొబైల్ సేవలకు తగినంత స్పెక్ట్రమ్ కేటాయింపులు చేసినట్లు చెప్పారు. టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు దేశవ్యాప్తంగా 5G సేవలను విస్తరించారు.

## సంపద సృష్టికర్తలను వివాదాల్లోకి లాగొద్దు



**న్యూఢిల్లీ-నవభూమి:** దేశంలో సంపద సృష్టించేవారిని, ఉద్యోగాలు కల్పించేవారిని రాజకీయ వివాదాల్లోకి లాగొద్దని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సద్గురు జగ్గీవాసుదేవ్ పేర్కొన్నారు. ఏవైనా అవకతవకలు ఉంటే చట్ట ప్రకారం చర్యలు ఉండాలని, అంతేకానీ రాజకీయంగా ఫుట్‌బాల్ ఆడటం సరికాదన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటులో ప్రతిపక్షాలు నిరసనలు కొనసాగిస్తున్న నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా సద్గురు ఓ పోస్టు చేశారు.

'ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి భారత్ దీపస్తంభం కావాలని ఆకాంక్షిస్తున్న తరుణంలో పార్లమెంటులో కార్యకలాపాలను అడ్డుకోవడం నిరుత్సాహం కలిగిస్తోంది. మన దేశం భవ్య భారత్‌గా ఎదగాలంటే వ్యాపారాలు అభివృద్ధి చెందడం ఒక్కటే మార్గం' అని సద్గురు పేర్కొన్నారు.

## బిడ్డను కలవనీయకపోవడం క్రూరత్వమే



**న్యూఢిల్లీ-నవభూమి:** బిడ్డను కలుసుకోకుండా తల్లిని అడ్డుకోవడం క్రూరత్వం కిందకే వస్తుందని బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ వ్యాఖ్యానించింది. ఇలాంటి చర్యలు ఆమెను మానసికంగా వేధించడం కిందకే వస్తుందని జస్టిస్ విభా కనకన్‌వాడి, జస్టిస్ రోహిత్ జోషిల ధర్మాసనం స్పష్టం చేసింది. అత్తింటివారిపై ఆ తల్లి పెట్టిన కేసును కొట్టివేయడానికి నిరాకరించింది. మహారాష్ట్ర జాల్నాకు చెందిన ఆ మహిళకు 2019లో వివాహం జరిగింది. 2020లో ఓ పాపకు జన్మనిచ్చింది. అయితే అదనపు కట్నం తేవాలంటూ ఆమెను శారీరకంగా, మానసికంగా వేధించిన అత్తింటివారు 2022 మే నెలలో ఇంటిని బయటకు పంపించివేశారు. పాపను తమ వద్దే ఉంచుకున్నారు. దాంతో ఆమె భర్త, అత్తింటివారిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పాపను తనకు అప్పగించాలని కోరుతూ ఆమె 2023లో మేజిస్ట్రేటు కోర్టులో పిటిషన్ వేసింది. ఆమెకు అనుకూలంగా న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. కానీ ఆ కోర్టు ఆదేశాలను భర్త అమలు చేయకపోవడంతో ఆమె హైకోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు తమపై కేసును కొట్టివేయాలని కోరుతూ అత్త, మామ, ఆడపడుచు కూడా హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. నాలుగేళ్ల పాపను తల్లికి దూరంగా ఉంచడం క్రూరత్వం కిందికే వస్తుందని తెలిపింది.

## షిర్డీ ఆలయ భద్రతపై మాక్ డ్రిల్



**ముంబయి-నవభూమి:** షిర్డీ సాయిబాబా ఆలయ భద్రతపై అధికారులు మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఒకవేళ ఉగ్రవాదులు ప్రవేశిస్తే వారిని ఎదుర్కొనేందుకు సిబ్బంది సన్నద్ధత ఎలా ఉండాలనే విషయమై ఈ మాక్ డ్రిల్ జరిగింది. బుధవారం రాత్రి 11 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) కమెండోలు, ఉగ్రవాద నిరోధక చర్యల కోసం ప్రత్యేకంగా ఏర్పాటయిన మహారాష్ట్ర పోలీసు విభాగంలోని 'ఫోర్స్ వన్' సిబ్బంది, స్థానిక పోలీసులు ఇందులో పాల్గొన్నారు.ఒకవేళ ఉగ్రవాదులు దాడులు చేస్తే వారిని అదుపు చేసేందుకు ఎలా వ్యవహరించాలనేదానిపై కసరత్తు చేశారు. వారికి సహాయంగా విపత్తు నిర్వహణ, అగ్నిమాపక దళం, వైద్య, రెవెన్యూ సిబ్బంది కూడా వచ్చారు. అలాంటి పరిస్థితి వస్తే వివిధ విభాగాల మధ్య ఎలాంటి సమన్వయం ఉండాలన్నదానిపైనా అవగాహన కలిగించారు. అంతకుముందు ఎన్ఎస్‌జీకి చెందిన 150 మంది కమెండోలు అహిల్యానగర్ కాలేజీ ఆవరణలో కవాతు నిర్వహించారు.

## 13,500 కోట్లతో 12 సుఖోయ్ యుద్ధ విమానాలు



**న్యూఢిల్లీ-నవభూమి:**భారతీయ వాయు సేన కోసం 12 యుద్ధ విమానాలు కొనుగోలు చేయాలని రక్షణశాఖ నిర్ణయించింది. ఇందుకు రూ.13,500 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వ రంగ సంస్థ అయిన హిందూస్థాన్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)తో గురువారం ఒప్పందం కుదుర్చుకొంది. రష్యాకు చెందిన ఈ యుద్ధ విమానాల పరికరాల్లో 62.6 శాతం మేర భారత్‌లోనే తయారుకానున్నాయి. ఇరు దేశాల ప్రభుత్వాల మధ్య కుదిరిన అవగాహన మేరకు హెచ్ఏఎల్ వీటిని నిర్మించనుంది. నాసిక్‌లోని కర్మాగారంలో వీటిని తయారు చేయనున్నారు.

## ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అమెజాన్ భారీ విరాళం



**వాషింగ్టన్: నవభూమి:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20వ తేదీన అమెరికాకు 47వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి భారీగా విరాళాలు అందుతున్నాయి. ఇప్పటికే మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్.. ట్రంప్‌కు 1 మిలియన్ డాలర్లు అంటే రూ.8.3 కోట్లు విరాళంగా ఇచ్చిన విషయం తెలిసిందే.తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ వచ్చి చేరింది. ట్రంప్ ప్రమాణ స్వీకార నిధికి అమెజాన్ 1 మిలియన్ డాలర్లు విరాళం ఇచ్చేందుకు సిద్ధమైంది. అంతేకాదు కంపెనీ తన ప్రైమ్ వీడియో సర్వీస్‌లో కార్యక్రమాన్ని కూడా ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ ప్రతినిధి గురువారం తెలిపారు. ఇందుకోసం అమెజాన్ మరో 1 మిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వచ్చే వారం అమెజాన్ వ్యవస్థాపకులు జెఫ్ బెజోస్.. ట్రంప్‌తో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది.

## టైమ్ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా ట్రంప్



**వాషింగ్టన్-నవభూమి:** అమెరికా అధ్యక్షునిగా ప్రమాణం చేయబోతున్న డొనాల్డ్ ట్రంప్ 'టైమ్స్' మ్యాగజైన్ 'పర్సన్ ఆఫ్ ది ఇయర్'గా రెండోసారి ఎంపికయ్యారు. ఈ ప్రకటన వెలువడిన అనంతరం ట్రంప్ గురువారం ఉదయం 9.30 గంటలకు న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఓపెనింగ్ బెల్‌ను మోగించారు.

అంతకుముందు ఆయన స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో మాట్లాడుతూ, ఇది తనకు లభించిన అద్భుతమైన గౌరవమని తెలిపారు. టైమ్ మ్యాగజైన్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ గుర్తింపును 2016లో పొందానని, ఇప్పుడు మరోసారి ఆ గుర్తింపు లభించడం తనకు దక్కిన గొప్ప గౌరవమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రంప్ సతీమణి మెలానియా, ఆయన కుమార్తె ఇవాంక ట్రంప్, వైస్ ప్రెసిడెంట్ ఎలక్ట్ జేడీ వాన్స్ పాల్గొన్నారు.

## ట్రంప్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి చైనా అధ్యక్షుడికి ఆహ్వానం



**వాషింగ్టన్: నవభూమి:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 20న అగ్రరాజ్యానికి 47వ అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాధినేతలు హాజరుకానున్నారు. ఈ మేరకు ఇప్పటికే ఆహ్వానాలు కూడా పంపుతున్నట్లు తెలిసింది.ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కు కూడా ఆహ్వానం పంపినట్లు తెలిసింది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రావాల్సిందిగా జిన్‌పింగ్‌ను ఆహ్వానించినట్లు సమాచారం. నవంబర్‌లోనే ఆహ్వానం పంపినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా పేర్కొంటోంది. అయితే, ఈ వార్తలపై వాషింగ్టన్‌లోని చైనా రాయబార కార్యాలయం ఇప్పటి వరకూ స్పందించలేదు. ఇదిలా ఉండగా.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని ట్రంప్ ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయం తెలిసిందే.

## హైవేపై విమానం క్రాష్ ల్యాండ్.. తర్వాత ఏం జరిగిందంటే?

**వాషింగ్టన్: నవభూమి:**చిన్న విమానం హైవేపై క్రాష్ ల్యాండ్ అయ్యింది. వాహనాలపై నుంచి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆ విమానం రెండు ముక్కలైంది. అయితే పైలట్‌తోపాటు ప్రయాణికులు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అమెరికాలోని టెక్సాస్‌లో ఈ సంఘటన జరిగింది. బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ట్విన్ ఇంజన్ ప్రొపెల్లర్ విమానం విక్టోరియాలోని స్టేట్ హైవేపై చాలా తక్కువ ఎత్తులో ఎగిరింది. రహదారిపై వెళ్తున్న మూడు కార్లను ఢీకొట్టి క్రాష్ ల్యాండ్ అయ్యింది. ఈ ప్రమాదంలో ఆ విమానం రెండు ముక్కలైంది.

దీంతో విమానం శిథిలాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడ్డాయి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
8
హైదరాబాద్
శనివారం
14 | డిసెంబర్ | 2024

## ఇది మన అందరి తప్పు.. అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించిన నాని

సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2 విడుదల రోజున జరిగిన ఘటనకు సంబంధించి అగ్ర నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయంపై రాజకీయ ప్రముఖులతో పాటు సినీ ప్రముఖులు ఖండిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై నటుడు నాని స్పందించాడు. సినిమా వ్యక్తులకు సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రభుత్వ అధికారులు, మీడియా చూపించే




ఉత్సాహం సాధారణ పౌరులు మీద కూడా చూపిస్తే చూడాలని నా కోరిక. మనం అప్పుడే మంచి సమాజంలో జీవిస్తాం. థియేటర్ వద్ద జరిగింది ఒక దురదృష్టకరమైన సంఘటన. ఈ విషయం తెలిసి నా మనసు విరిగిపోయింది. మనమందరం ఇలాంటి విపత్తుల నుండి చాలా నేర్చుకోవాలి అలాగే ఇక ముందు జాగ్రత్త పడాలి. ఇటువంటి ఘటనలు మళ్లీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఇది మన అందరి తప్పు. దీనికి ఒక వ్యక్తి బాధ్యత వహించడు అంటూ నాని రాసుకోచ్చాడు.





## బ్లాక్ డ్రెస్‌లో అందాల సికిందర్ క్లీవేజ్‌షో!




యే మేరి లైఫ్ హై టీవీ సిరీస్‌తో ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ షామా సికిందర్. హీరోయిన్‌గా కెరీర్ ఆరంభంలో కొన్ని సినిమాలు చేసినా అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావంను చూపించలేదు. పైగా నటిగా సినిమాలతో కంటే ఈమెకు సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు దక్కింది. అందుకే ఎక్కువ శాతం ఈమె సినిమాలు చేయకుండా సీరియల్స్ చేస్తూ వచ్చింది. ఇండస్ట్రీలో ఈమెకు ప్రత్యేక గుర్తింపు దక్కింది. సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా షామా సికిందర్ గురించిన చర్చ జరుగుతూ ఉంటుంది. వయసు పెరిగినా ఈమె అందం తగ్గకుండా మరింత పెరిగిందనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తూ ఉంటారు. అల్లు అర్జున్ రెడీనా? 1998లో ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించి నిర్మించిన ప్రేమ్ అగ్గన్‌తో 16 ఏళ్ల వయసులోనే షామా సికిందర్ హిందీ సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. సినిమాల్లో ఆఫర్ల కోసం చాలానే ప్రయత్నాలు చేసిన షామా సికిందర్ బుల్లి తెర ద్వారా వచ్చిన ఆఫర్‌ను సద్వినియోగం చేసుకుంది. అక్కడ మంచి విజయాలను సొంతం చేసుకోవడం ద్వారా ఎక్కువ గుర్తింపు లభించింది. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు, వీడియోలు ఎప్పుడూ వైరల్ అవుతున్నాయి. ఈమెకు బాలీవుడ్ నుంచి చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా వాటిపై ఆసక్తి చూపించకుండా కెరీర్‌లో ముందుకు సాగడం కోసం టీవీ సిరీస్‌లను ఎంపిక చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 3.2 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ముద్దుగుమ్మ షామా సికిందర్ ఈ బ్లాక్ డ్రెస్ ఫోటోలను షేర్ చేసింది. తన అందమైన ఫోటోలను షామా సికిందర్ రెగ్యులర్‌గా షేర్ చేస్తూ ఉంటుంది. ఎప్పటికప్పుడు అంతకు మించి అన్నట్లుగా అందంగా ఉంటాయి. అయితే ఈ సారి మాత్రం అంతకు మించి అందంగా ఈ బ్లాక్ డ్రెస్‌లో ఉందనే అభిప్రాయంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా క్లీవేజ్ షో తో ఈ అమ్మడు చూపు తిప్పనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నెట్టింట ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు చేస్తున్న సందడి అంతా ఇంతా కాదు. మరోసారి ఈమె వైరల్ అవుతోంది. అందాల ఆరబోత ఫోటోలతో రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో ఉండే షామా సికిందర్‌కి ఇప్పటికీ సినిమా ఇండస్ట్రీ నుంచి ఆఫర్లు వస్తున్నాయి. అయితే ఆమె మాత్రం ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఇబ్బడి ముబ్బడిగా సినిమాలు చేయకూడదని భావిస్తుంది. పెద్ద హీరోల సినిమాల్లో, క్రేజీ సినిమాల్లో నటించాలని ఈ అమ్మడు కోరుకుంటుంది. అందుకే ఈమధ్య కాలంంలో ఈమె సినిమాలకు ఓకే చెప్పలేదు. ఇంత అందంను వెండి తెరపై చూడాలని చాలా మంది అనుకుంటూ ఉన్నారు. మరి ముందు ముందు అయినా షామా సికిందర్ కోరుకునే స్థాయి సినిమా ఆఫర్లు వస్తాయా అనేది చూడాలి.

## పుష్ప 2 కలెక్షన్స్.. లెక్క ఎంతవరకు వెళ్లిందంటే..



ది రూల్ విడుదలై రోజులు గడుస్తున్నా కూడా కలెక్షన్లు అందుకోవడంలో అస్సలు తగ్గడం లేదు. విడుదలైన మొదటి రోజే అన్ని చోట్లా పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్లిన ఈ సినిమా, వారం రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా వెయ్యి కోట్ల గ్రాస్ వసూళ్లను సొంతం చేసుకుంది. ఈ విజయంతో పుష్ప-2 తెలుగు సినీ పరిశ్రమ గర్వించదగిన మరో చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో ఈ సినిమా ఏ స్థాయిలో వసూళ్లు రాబట్టిందో వివరంగా తెలుసుకుందాం. తెలుగు రాష్ట్రాల్లో పుష్ప-2 వసూళ్ల హవా మొదటి రోజు నుంచి సాలీడ్ గానే ఉంది. ఇక నైజాంలో ఈ సినిమా తొలి వారం రోజుల్లోనే రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. షేర్ విషయానికి వస్తే, రూ.65 కోట్లు దాటడం విశేషం. ఆంధ్రా, రాయలసీమ ప్రాంతాల్లో కలిపి సినిమా రూ.90 కోట్ల గ్రాస్, రూ.55 కోట్ల షేర్ అందుకుంది. సీడెడ్లో కూడా సినిమా ప్రభావం భారీగా ఉండి, రూ.33 కోట్ల గ్రాస్, రూ.25 కోట్ల షేర్ రాబట్టడం గమనార్హం. ఈ వసూళ్లతో పుష్ప-2 తెలుగులో మాత్రమే కాకుండా దక్షిణాదిన కూడా తన ప్రభావాన్ని చూపించింది. తెలుగుతో పాటు తమిళనాడు, కర్ణాటకలో పుష్ప 2 అద్భుతమైన వసూళ్లు సాధించింది. కర్ణాటకలో ఈ చిత్రం రూ.70 కోట్ల గ్రాస్, రూ.36 కోట్ల షేర్ రాబట్టింది. తమిళనాట సినిమా గ్రాస్ రూ.50 కోట్ల మార్కుకు చేరువ కాగా, షేర్ రూ.22 కోట్లకు దగ్గరగా ఉంది. అయితే కేరళలో ఈ సినిమా అంచనాలకు తగ్గట్టుగా ఆడలేకపోయింది. అక్కడ పుష్ప-2 కేవలం రూ.15 కోట్ల గ్రాస్, రూ.6 కోట్ల షేర్ మాత్రమే రాబట్టింది. సెకండ్ వీక్ లో ఇంకా పుంజుకోవాల్సిన అవసరం ఉంది. నార్త్ లో అయితే పుష్ప-2 అంచనాలను మించి రికార్డులు క్రియేట్ చేస్తోంది. హిందీ వెర్షన్ ఇప్పటి వరకు రూ.440 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. షేర్ విషయంలో రూ.200 కోట్లకు చేరువగా ఉండడం విశేషం. హిందీ బెల్ట్‌లో ఈ స్థాయి వసూళ్లు సాధించడం పుష్ప-2 మేనియాను స్పష్టంగా చూపుతోంది. ఈ విజయం బాలీవుడ్ మార్కెట్‌లో కూడా పుష్ప 2 ప్రత్యేక స్థానాన్ని సంపాదించేందుకు కారణమైంది. విదేశాల్లో పుష్ప.2 ప్రభావం విపరీతంగా ఉంది. యుఎస్ మార్కెట్‌లో ఈ చిత్రం వంద కోట్ల గ్రాస్ వైపు దూసుకెళ్తోంది. షేర్ కూడా రూ.50 కోట్లకు చేరువగా ఉంది. అలాగే ఇతర అంతర్జాతీయ మార్కెట్లలో ఈ సినిమా దాదాపు రూ.100 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. పుష్ప-2 అంతర్జాతీయంగా టాలీవుడ్ స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లిన సినిమా అనే చెప్పాలి. ఈ వారం రోజుల్లోనే పుష్ప-2 ప్రపంచవ్యాప్తంగా రూ.1100 కోట్లకు దగ్గరగా ఉన్నట్లు తెలుస్తోంది. అటు దేశీయ మార్కెట్‌లోనే కాకుండా, విదేశీ మార్కెట్‌లో కూడా ఈ సినిమా అద్భుతమైన వసూళ్లను సాధించడం గమనార్హం. తొలి వారం పూర్తయ్యే సరికి ఈ సినిమా సాధించిన ఈ విజయాలు, టాలీవుడ్ సినిమాల స్థాయిని మరో మెట్టుకు ఎక్కించాయి.

## అనసూయ.. చీరలో హంసలాంటి అందం..



తెలుగు టెలివిజన్ ప్రపంచంలో తనదైన శైలితో ప్రేక్షకులను ఆకర్షించిన అనసూయ భరద్వాజ్, తన గ్లామర్‌తో పాటు సాంప్రదాయ లుక్స్‌లోనూ అందాన్ని హైలెట్ చేస్తూ నిత్యం ట్రెండ్ సెట్ చేస్తుంది. తాజాగా షేర్ చేసిన శారీ ఫోటోస్ లో ఆమె ఫ్యాషన్ సెన్స్‌ను మరింతగా ఎలివేట్ చేశాయి. పట్టు చీరలో పింక్ బ్లౌజ్, వెండి నెక్లెస్, సంప్రదాయ ఆభరణాలతో ఆమె మరింత అందంగా మెరిసింది. అనసూయ ధరించిన శారీలోని ప్రతీ ఎలిమెంట్ ఆమె వ్యక్తిత్వాన్ని హైలైట్ చేసింది. ఆమె హెయిర్‌స్టైల్‌తో పాటు మేకప్ సింపుల్‌గా ఉండటం వల్ల లుక్ మరింత క్లాసీగా కనిపించింది. ముఖ్యంగా ఆమె ధరించిన బ్లౌజ్ డిజైన్ వినూత్నంగా ఉండటం విశేషం. ఈ ఫోటోలకు అనసూయ ఇచ్చిన క్యాప్షన్ "హంస అందం" అంటూ తన అభిమానులను విశేషంగా ఆకర్షించింది. అనసూయ కెరీర్ గురించి మాట్లాడితే, టెలివిజన్ షోస్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు సంపాదించింది. పుష్పలో దక్షాయణి పాత్రతోనే కాకుండా అనేక చిత్రాల్లో ఆమె చేసిన క్యారెక్టర్స్ ఆడియన్స్‌ను మెప్పించాయి. ప్రస్తుతానికి అనసూయ పలు క్రేజీ ప్రాజెక్టులలో భాగస్వామ్యమై ఉంది. ముఖ్యంగా పుష్ప 2లో ఆమె కనిపించింది కొన్ని సీన్స్ లోనే అయినప్పటికీ ఎంతగానో ఆకట్టుకుంది. ఇలాంటి రోల్స్ లో కూడా అనసూయకి పోటీ ఎవరు రారేమో అని చెప్పవచ్చు. ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు అనసూయ ఫ్యాషన్ సెన్స్‌ను కొనియాడుతూ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ ట్రెండ్‌లతో అభిమానులను ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుండటం ఆమె ప్రత్యేకత. ఆమె తన ఫోటోషూట్‌ల ద్వారా యువతకు ఫ్యాషన్ స్ఫూర్తిగా నిలుస్తూ, మరింత ప్రశంసలు అందుకుంటోంది. ఇక ప్రస్తుతం కూడా అనసూయ పలు బిన్నమైన సినిమాలతో బిజీగా మారింది. అలాగే తమిళ్ హిందీ భాషల్లో కూడా ఆమె అవకాశాలు వస్తున్నట్లు టాక్.

## రష్మిక.. మరొక్కటి పడితే రెమ్యునరేషన్ ఆ లెవెల్లోనే..



పాన్ ఇండియా హీరోయిన్ గా తిరుగులేని ఇమేజ్ తో దూసుకుపోతున్న అందాల భామ రష్మిక మందన. 'పుష్ప' సినిమా తర్వాత రష్మిక క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. 'యానిమల్' మూవీతో ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ చిత్రం 900 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకుంది. దీని తర్వాత తాజాగా వచ్చిన 'పుష్ప 2' సినిమా ఏకంగా ఆరు రోజుల్లోనే 1000 కోట్ల క్లబ్ లో చేరిపోయింది. ఈ సినిమా లాంగ్ రన్ లో 1500 కోట్ల వరకు వసూలు చేస్తాయని అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో రష్మిక లక్కీ చార్మ్ గా మారిపోయింది. ఓ వైపు తన అందంతో అందరిని ఆకట్టుకుంటూనే మరో వైపు నటనతో కూడా ప్రేక్షకులని ఫిదా చేస్తోంది. అందుకే రష్మికకి సాలీడ్ క్రేజ్ వచ్చేసింది. ఆమె రెమ్యునరేషన్ కూడా అమాంతం పెంచేసింది. అయిన కూడా స్టార్ హీరోల ఫస్ట్ ఛాయస్ గా ఈ బ్యూటీ ఉంది. ఇదిలా ఉంటే రష్మిక మరోసారి రణబీర్ కపూర్ తో 'యానిమల్ పార్క్' మూవీలో స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. 'యానిమల్' కి సీక్వెల్ గా తెరకెక్కనున్న సినిమా కావడంతో 'యానిమల్ పార్క్' పైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. మొదటి సినిమాకి మించిన క్యారెక్టర్ తో ఈ సీక్వెల్ ఉండబోతోందనే హింట్ ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఇచ్చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రష్మిక మందన ఈ 'యానిమల్ పార్క్' గురించి చూచాయగా కొన్ని హిట్స్ ఇచ్చింది. ఇప్పటికే సందీప్ రెడ్డి వంగా ఈ సీక్వెల్ స్టోరీ వన్ లైన్ ఆర్డర్ చెప్పారని తెలిపింది. ఈ సీక్వెల్ మొదటి సినిమా కంటే మరింత అడ్వాన్స్ వెర్షన్ గా ఉంటుందని రష్మిక చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో రణబీర్ కపూర్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని రష్మిక చెప్పింది. ఇక ఈ మూవీ 2000 కోట్లకి పైగా కలెక్షన్స్ అందుకోవడం గ్యారెంటీ అని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ సినిమా ద్వారా రష్మిక కచ్చితంగా అరుదైన ఫీట్ ని అందుకునే ఛాన్స్ కనిపిస్తోంది. ప్రస్తుతం స్టార్ హీరోలు వెయ్యి కోట్లు, 1500 కోట్లు, 2 వేల కోట్లు అంటూ టార్గెట్స్ పెట్టుకోగా రష్మిక సైతం అలాంటి సినిమాలలో భాగం అవుతుండడం విశేషం. ఇక అమ్మడు ఆ రేంజ్ ఫలితాలు అందుకోగలిగితే రెమ్యునరేషన్ లెక్క 10 కోట్లను దాటించే అవకాశం ఉంటుంది. 'పుష్ప' మూవీ 300 కోట్లు కలెక్ట్ చేస్తే దానికి కొనసాగింపుగా వచ్చిన 'పుష్ప 2' ఏకంగా 3 రేట్లు అధికంగా వసూళ్లు చేసింది. హిందీ బెల్ట్ లో అయితే ఏకంగా 6 రేట్లు అధిక కలెక్షన్స్ అందుకుంది. ఇదే లెక్కన చూసుకుంటే 'యానిమల్' కి సీక్వెల్ గా రాబోయే 'యానిమల్ పార్క్' ఏ రేంజ్ లో కలెక్ట్ చేస్తుందనేది ప్రేక్షకుల ఊహలకే వదిలేయాలి.

## బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్.. గబ్బా టెస్ట్‌కు ఆస్ట్రేలియా జట్టు ఇదే..




**న్యూఢిల్లీ-నవభూమి:** ఐదు టెస్ట్ మ్యాచుల సిరీస్‌లో భాగంగా భారత్ ఆస్ట్రేలియా మధ్య శనివారం మూడో టెస్ట్ జరుగనున్నది. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరిగే మ్యాచ్ కోసం క్రికెట్ ఆస్ట్రేలియా జట్టును ప్రకటించింది. రెండు టెస్ట్‌కు గాయం కారణంగా దూరమైన జోష్ హేజిల్‌వుడ్ మళ్లీ తిరిగి జట్టులోకి వచ్చాడు. హేజిల్‌వుడ్‌ను జట్టులోకి తీసుకోవడంతో స్కాట్ బోలాండ్‌ను పక్కన పెట్టింది. అడిలైడ్ డే-నైట్ టెస్టులో హేజిల్‌వుడ్ స్థానంలో బోలాండ్‌కు తుది జట్టులో స్థానం కల్పించిన విషయం తెలిసిందే. కెప్టెన్ పాట్ కమిన్స్ మాట్లాడుతూ బోలాండ్ అడిలైడ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడని గుర్తు చేశారు. గబ్బా టెస్ట్‌కు ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనీ, మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హేజిల్‌వుడ్‌ను క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపిక చేసింది. దురదృష్టవశాత్తు అతను గత 18 నెలల్లో బెంచ్‌పైనే ఎక్కువ సమయం గడిపాడని పేర్కొన్నారు. తుదిజట్టులో స్థానం దొరిగినప్పుడల్లా రాణించాడన్నాడు. ఎంసీజీలో నాల్గో టెస్ట్‌కు అతను ఆడే అవకాశం ఉందని చెప్పాడు. శనివారం ప్రారంభమయ్యే టెస్ట్ సందర్భంగా క్యూరేటర్ డేవిడ్ సాండూర్‌స్కీ మాట్లాడుతూ మ్యాచ్ కోసం భిన్నమైన పిచ్‌ను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.

## గుకేశ్‌కు 5 కోట్ల క్యాష్‌ప్రైజ్ ప్రకటించిన సీఎం స్టాలిన్



**చెన్నై-నవభూమి:** ఫిడే ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన దొమ్మరాజు గుకేశ్‌కు.. 5 కోట్లు క్యాష్ ప్రైజ్ ఇవ్వనున్నట్లు తమిళనాడు సీఎం స్టాలిన్ ప్రకటించారు. సింగపూర్‌లో జరిగిన వరల్డ్ చెస్ టోర్నీలో.. గుకేశ్ విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. భారత గ్రాండ్‌మాస్టర్ గుకేశ్‌తో ఫోన్‌లో మాట్లాడారు సీఎం స్టాలిన్. వరల్డ్ టైటిల్ సాధించిన గుకేశ్‌ను ఆయన మెచ్చుకున్నారు. డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ చేసిన సూచనను స్వీకరిస్తున్నట్లు సీఎం స్టాలిన్ తెలిపారు. చెస్ టైటిల్ విజేత గుకేశ్‌కు 5 కోట్ల క్యాష్ ప్రైజ్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. 18 ఏళ్ల వయసులోనే చాంపియన్ అయ్యాడు గుకేశ్. ఆ టైటిల్‌ను అందుకున్న అతిపిన్న వయస్కుడిగా అతను రికార్డు సృష్టించాడు.

## బోలాండ్ ఔట్.. మళ్లీ జట్టులోకి హేజిల్‌వుడ్



**బ్రిస్బేన్-నవభూమి:** భారత్‌తో జరిగే మూడవ టెస్టుకు చెందిన తుది జట్టును ఇవాళ ఆస్ట్రేలియా ప్రకటించింది. అడిలైడ్‌లో జరిగిన రెండో టెస్టులో ఆడిన ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్‌ను పక్కనపెట్టేశారు. మూడవ టెస్టుకు బోలాండ్ స్థానంలో తిరిగి హేజిల్‌వుడ్‌ను తీసుకున్నారు. ఫస్ట్ టెస్టులో ఆడిన హేజిల్‌వుడ్.. వెన్ను గాయం వల్ల రెండో టెస్టుకు దూరం అయ్యాడు. బ్రిస్బేన్ టెస్టులో హేజిల్‌వుడ్ రాణిస్తాడని ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ తెలిపాడు. గాయం తీవ్రం కావొద్దు అన్న కారణంతోనే.. హేజిల్‌వుడ్‌ను రెండో టెస్టులో ఆడించలేదని కమ్మిన్స్ పేర్కొన్నాడు. రెండో టెస్టులో బోలాండ్ అయిదు వికెట్లు తీసుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో అతను కోహ్లీని ఔట్ చేసిన విషయం తెలిసిందే.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**